RNI TELTEL/2024/89620

# నేటి శుభోదయం

ప్రతి క్షణం – ప్రజల కోసం

తెలుగు దినపత్రిక







ప్రచురణ : తెలంగాణ,ఆంధ్రప్రదేశ్, సంపుటి 02, సంచిక 292, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -12, సోమవారం - 26 - జనవరి - 2026 , వెల రూ.5/-

# కొలిక్కివచ్చిన ఎన్నికల సన్నాహాలు

- ★116 మున్సిపాలిటీలు, 7 మున్సిపల్ కార్పొరేషన్ల ఎన్నికల నిర్వహణకు అనువైన తేదీలపై ఎన్నికల సంఘం కసరత్తు
- ★ ఈ నెల 27న మున్సిపల్ ఎన్నికల నిర్వహణ షెడ్యూలు వెలువడే అవకాశం
- ★సాధారణ, ఎన్నికల వ్యయ పరిశీలకులతో ఎన్నికల కమిషనర్ భేటీ
- ★జిల్లాల్లో రిటర్నింగ్, ఎన్నికల రిటర్నింగ్ అధికారులకు ముగిసిన శిక్షణ...
- ★ఈ నెల 27లోగా షెడ్యూలు విడుదలయ్యే అవకాశం



హైదరాబాద్: రాష్ట్రంలోని పురపాలక సంఘాల ఎన్నికల సన్నాహాలు కొలిక్కి రావడంతో ఎన్నికల షెడ్యూలు విడుదల చేసేందుకు రాష్ట్ర ఎన్నికల సంఘం సన్నద్ధమవుతోంది. 116 మున్సిపాలిటీలు, 7 మున్సిపల్ కార్పొరేషన్ల ఎన్నికల నిర్వహణకు అనువైన తేదీలపై ఎన్నికల సంఘం కసరత్తు చేస్తోంది. ఈ నెల 27న మున్సిపల్ ఎన్నికల నిర్వహణ షెడ్యూలు వెలువడే అవకాశమున్నట్లు సమాచారం. ఫిబ్రవరి రెండో వారంలో బ్యాలెట్ విధానంలో ఒకే విడతలో ఎన్నికలు జరగనున్నాయి. మిగతా.. 2లో

### జమిలి ఎన్నికలు, నియోజవకర్గాల పునర్విభజన

# – ముహూర్తం ఫిక్స్..!!

- ఈ ఏడాది ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు
- పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో ఈ సారి కీలక నిర్ణయాలు
- బడ్జెట్ సమావేశాలు బుధవారం ప్రారంభం
- జమిలి ఎన్నికల బిల్లు పార్లమెంట్ లో ప్రవేశ పెట్టి.. ఆమోదం లభిస్తే ఇక దేశ వ్యాప్తంగా ఒకే సారి ఎన్నికల నిర్వహణ పైన కసరత్తు ప్రారంభం



ఢిల్లీ: రాజకీయంగా సంచలన నిర్ణయాలు జరగనున్నాయి. కొంత కాలంగా చర్చలో ఉన్న జమిలి ఎన్నికలతో పాటుగా నియోజకవర్గాల పునర్విభజన దిశగా వేగంగా అడుగులు పడుతున్నాయి. ఈ మేరకు కేంద్రం కీలక కసరత్తు చేస్తోంది. మిగతా.. 2లో

### సైట్ విజిట్ రూల్ పెట్టిన టెండర్లన్నీ

## రద్దు చేయాలి: హరీశ్ రావు

ఆ నిబంధన తొలి లబ్ధిదారు సృజన్ రెడ్డి అని ఆరోపణ



- బొగ్గు స్కాం బయటపెట్టినందుకు తమపై బురద జల్లుతున్నారని ఫైర్
- తెలంగాణ ప్రభుత్వంపై మండిపడ్డ బీఆర్ఎస్ నేత

హైదరాబాద్: బొగ్గు గనుల టెండర్లలో అక్రమాలను తాము బయటపెట్టడంతో ప్రభుత్వం నైనీ టెండర్లను రద్దు చేసిందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్ రావు ఆరోపించారు. అయితే, ఈ బొగ్గు కుంభకోణం బయటపెట్టినందుకు తమపై కక్షగట్టి కాంగ్రెస్ ప్రభుత్వం బురద జల్లుతోందని ఆయన ఆరోపించారు. మిగతా.. 2లో




### కెనడాపై 100 శాతం టారిఫ్ లు... ట్రంప్ వార్నింగ్

- చైనాతో వాణిజ్య ఒప్పందం దిశగా ముందుకు వెళ్తే కెనడాపై కఠిన చర్యలు తప్పవన్న ట్రంప్
- కెనడా నుంచి అమెరికా దిగుమతి చేసుకునే అన్ని వస్తువులపై 100 శాతం సుంకాలు విధిస్తామని వెల్లడి
- చైనా ఎలక్ట్రిక్ కార్లపై కెనడా విధించిన 100 శాతం సుంకాలను తగ్గించేందుకు అంగీకరించామన్న కార్నీ

# మన్ కీ బాత్... ప్రధాని మోదీకి థాంక్స్ చెప్పిన సీఎం చంద్రబాబు

'మన్ కీ బాత్' కార్యక్రమంలో అనంతపురం ప్రజలను ప్రశంసించిన ప్రధాని మోదీ

- జల వనరుల పునరుద్ధరణలో వారి కృషి అభినందనీయమన్న ప్రధాని
- ప్రధాని ప్రశంసలపై హర్షం వ్యక్తం చేసిన సీఎం చంద్రబాబు
- జల భద్రత తమ స్వర్ణాంధ్ర విజన్‌లో భాగమని స్పష్టం చేసిన సీఎం
- ఈ ప్రశంసలు తమకు మరింత ప్రేరణ ఇస్తాయని చంద్రబాబు వెల్లడి




అమరావతి: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తన 'మన్ కీ బాత్' కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్‌లోని అనంతపురం జిల్లా ప్రజల కృషిని ప్రత్యేకంగా ప్రస్తావించి, వారిని కొనియాడారు. జల సంరక్షణ కోసం వారు చేస్తున్న స్ఫూర్తిదాయక ప్రయత్నాలను అభినందించారు. మిగతా.. 2లో




### 'పద్మ శ్రీ' పురస్కారాలు ప్రకటించిన కేంద్రం... తెలుగు రాష్ట్రాల నుంచి ఇద్దరికి అరుదైన గౌరవం

గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని పద్మశ్రీ 2026 అవార్డుల ప్రకటన

దేశవ్యాప్తంగా మొత్తం 45 మందికి పురస్కారాలు

తెలంగాణ నుంచి మామిడి రామారెడ్డి, శాస్త్రవేత్త తంగరాజ్‌కు పద్మశ్రీ

## నిర్మలమ్మ చేతుల మీదుగా 'హల్వా' వేడుక.. దీని హిస్టరీ తెలుసా?

ఏమిటీ హల్వా వేడుక?

75 ఏళ్లుగా మారని ఆనవాయితీ

బడ్జెట్ 2026 ప్రత్యేకతలు



ఢిల్లీ: దేశ ఆర్థిక గమనాన్ని నిర్దేశించే కేంద్ర బడ్జెట్ 2026ను ఫిబ్రవరి 1వ తేదీన(ఆదివారం) ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టనున్నారు. అయితే బడ్జెట్ పార్లమెంటుకు చేరడానికి కొన్ని రోజుల ముందే నార్త్ బ్లాక్‌లో ఓ సందడి కనిపిస్తుంది. అదే 'హల్వా వేడుక'. అసలు ఈ వేడుక ఎందుకు చేస్తారు? దీని ప్రాముఖ్యత ఏంటి అనేది ఇప్పుడు తెలుసుకుందాం.

ఏమిటీ హల్వా వేడుక?

భారతీయ సంప్రదాయం ప్రకారం ఏదైనా శుభకార్యం ప్రారంభించే ముందు నోరు తీపి చేసుకోవడం ఆనవాయితీ. బడ్జెట్ తయారీ అనేది మిగతా.. 2లో




'మన్ కీ బాత్' లో అనంతపురం గురించి

## ప్రస్తావించిన ప్రధాని మోదీ

మన్ కీ బాత్ లో అనంతపురం ప్రజల జల సంరక్షణ కృషిని ప్రశంసించిన మోదీ

10కి పైగా జలాశయాల పునరుద్ధరణ, 7 వేల మొక్కలు నాటారని అభినందన

దేశ ప్రజలకు ఆదర్శంగా నిలిచారని కితాబు

ఢిల్లీ: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తన నెలవారీ రేడియో కార్యక్రమం 'మన్ కీ బాత్'లో ఆంధ్రప్రదేశ్‌లోని అనంతపురం జిల్లా ప్రజల కృషిని ప్రత్యేకంగా అభినందించారు. తీవ్ర నీటి ఎద్దడిని ఎదుర్కొంటున్నప్పటికీ, అక్కడి ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి జల సంరక్షణలో చూపిస్తున్న చొరవ స్ఫూర్తిదాయకమని కొనియాడారు. కరవుకు చిరునామాగా మారిన ప్రాంతంలో సామూహిక కృషితో మార్పు తీసుకువస్తూ దేశ ప్రజలకు ఆదర్శంగా నిలిచారని ప్రశంసించారు. 2026 సంవత్సరంలో మిగతా.. 2లో

### తమిళనాడులో హిందీకి అప్పుడూ, ఇప్పుడూ, ఎప్పటికీ చోటు లేదు: సీఎం స్టాలిన్

భాషా అమరవీరుల దినోత్సవం సందర్భంగా సీఎం స్టాలిన్ నివాళి




తమిళనాడులో హిందీకి ఎప్పటికీ స్థానం లేదని స్పష్టీకరణ

హిందీ రుద్దడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తామని మరోసారి ఉద్ఘాటన

# యువతకు ఉద్యోగాల కల్పనే ప్రధాని ధ్యేయం

- ఫోన్ ట్యాపింగ్ కేసులో అరెస్టులేవీ?: సంజయ్
- దేశంలోని యువతకు అత్యధిక సంఖ్యలో ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించడమే ప్రధాని నరేంద్ర మోదీ ధ్యేయం
- దేశవ్యాప్తంగా 45 కేంద్రాల్లో రోజ్‌గార్ మేళాలను నిర్వహించి 61,000 మందికి ఉద్యోగ నియామక పత్రాలు అందజేయడం విశేషం
- 2030 నాటికి రక్షణ పరికరాల దిగుమతులు తగ్గించి దేశంలోనే తయారుచేసేందుకు చర్యలు




హైదరాబాద్: దేశంలోని యువతకు అత్యధిక సంఖ్యలో ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించడమే ప్రధాని నరేంద్ర మోదీ ధ్యేయమని కేంద్ర బొగ్గు, గనులశాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి అన్నారు. హైదరాబాద్ పాతబస్తీలోని చాంద్రాయణగుట్ట సీఆర్‌పీఎఫ్ గ్రూప్ సెంటర్ హైదరాబాద్ మెన్స్‌క్లబ్‌లో జరిగిన రోజ్‌గార్ మేళాలో ఆయన ముఖ్యఅతిథిగా మిగతా.. 2లో

### టీవీకే పార్టీ ఎన్నికల గుర్తు 'విజిల్'ను ఆవిష్కరించిన విజయ్

టీవీకే పార్టీకి విజిల్ గుర్తు కేటాయించిన ఎన్నికల సంఘం




మహాబలిపురంలో కార్యకర్తల సమావేశం

సమర శంఖం పూరించిన 'దళపతి' విజయ్

## టీవీకే పార్టీ ఎన్నికల గుర్తు 'విజిల్'ను ఆవిష్కరించిన విజయ్

తమిళనాడు: తమిళనాడు రాజకీయాల్లో తనదైన ముద్ర వేసేందుకు సిద్ధమైన నటుడు విజయ్, తన పార్టీ 'తమిళగ వెట్రి కళగం' (టీవీకే) ఎన్నికల గుర్తు 'విజిల్'ను ఆవిష్కరించారు. 2026 అసెంబ్లీ ఎన్నికలే లక్ష్యంగా, అధికార డీఎంకే, ప్రతిపక్ష ఏఐఏడీఎంకేలపై ఆయన తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. చెన్నై సమీపంలోని మహాబలీపురంలో ఆదివారం జరిగిన పార్టీ కార్యకర్తల భారీ సమావేశంలో విజయ్ ఈ గుర్తును ప్రకటించారు. వేదికపై స్వయంగా విజిల్ వేసి, రాబోయే ఎన్నికల సమరానికి సిద్ధం కావాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రస్తుత డీఎంకే పాలనను 'దుష్ట శక్తి' అని, గత ఏఐఏడీఎంకే ప్రభుత్వాన్ని 'అవినీతి శక్తి' అని అభివర్ణించారు. "ఈ దుష్ట శక్తి గానీ, ఆ అవినీతి శక్తి గానీ తమిళనాడును పాలించడానికి వీల్లేదు. దానిని ఎదుర్కొనే ధైర్యం టీవీకేకు మాత్రమే ఉంది" అని స్పష్టం చేశారు. రెండు ద్రావిడ పార్టీలు బీజేపీకి లొంగిపోయాయని విజయ్ ఆరోపించారు. ఏఐఏడీఎంకే బహిరంగంగా లొంగిపోతే, డీఎంకే పరోక్షంగా లొంగిపోయిందని విమర్శించారు. "మేము ఎవరి ఒత్తిడికీ తలొగ్గం. ఈ ముఖం చూస్తే ఒత్తిడికి లొంగేలా ఉందా?" అని ప్రశ్నించి కార్యకర్తల్లో ఉత్సాహం నింపారు. "2026 ఎన్నికలు కేవలం ఎన్నికలు కావు, అదొక ప్రజాస్వామ్య యుద్ధం. ఈ యుద్ధానికి మీరే నాయకులు, మీరే కమాండర్లు" అని కార్యకర్తలను ఉద్దేశించి అన్నారు. సినిమా కెరీర్ పరంగా ఉన్నత స్థాయిలో ఉన్నప్పుడు ప్రజల కోసం రాజకీయాల్లోకి వచ్చానని, ప్రజలను, ఈ నేలను కాపాడటమే తన లక్ష్యమని విజయ్ ఉద్ఘాటించారు. ఎన్నికల సంఘం ఇటీవల టీవీకేకు 'విసిల్' గుర్తును కేటాయించిన విషయం తెలిసిందే.

## కెనడాపై 100 శాతం టారిఫ్ లు... ట్రంప్ వార్నింగ్

అమెరికా: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కెనడా ప్రధాని మార్క్ కార్నీపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. చైనాతో వాణిజ్య ఒప్పందం దిశగా ముందుకు వెళ్తే కెనడాపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రధానంగా కెనడా నుంచి అమెరికా దిగుమతి చేసుకునే అన్ని వస్తువులపై 100 శాతం సుంకాలు విధిస్తామని స్పష్టం చేశారు. అదే సమయంలో కెనడాను చైనా సజీవంగా మింగేస్తుందని, ఆ దేశ జీవన విధానాన్ని పూర్తిగా నాశనం చేస్తుందని ట్రంప్ మరోసారి వ్యాఖ్యానించారు. కెనడాను ప్రధాని మార్క్ కార్నీ ఒక 'డ్రాప్ ఆఫ్ పోర్ట్'గా (అదనపు సుంకాలను తప్పించుకునే కేంద్రం) భావిస్తే అది తప్పిదమే అవుతుందన్నారు. ఒకవేళ చైనాతో కెనడా వాణిజ్య ఒప్పందం కుదుర్చుకుంటే, కెనడా నుంచి అమెరికాకు వచ్చే దిగుమతులపై 100 శాతం టారిఫ్‌లు విధిస్తానని హెచ్చరించారు. చైనా కెనడాను మింగేయడమే కాకుండా, వ్యాపారాలను, సామాజిక నిర్మాణాన్ని, జీవన విధానాన్ని పూర్తిగా నాశనం చేస్తుందని ట్రంప్ హెచ్చరించారు. ఇదిలా ఉండగా, చైనాతో కొత్త వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని ఏర్పాటు చేసుకున్నట్లు కెనడా ప్రధాని కార్నీ ఇటీవల ప్రకటించారు. ఈ ఒప్పందం ద్వారా కెనడియన్ కార్మికులు, వ్యాపారులకు లాభం చేకూరుతుందని తెలిపారు. కెనడా ఆహార ఉత్పత్తులపై చైనా విధిస్తున్న తక్కువ సుంకాలకు ప్రతిగా, చైనా ఎలక్ట్రిక్ కార్లపై కెనడా విధించిన 100 శాతం సుంకాలను తగ్గించేందుకు అంగీకరించామని కార్నీ వెల్లడించారు. అదేవిధంగా అమెరికా ప్రతిపాదించిన గోల్డెన్ డోమ్ రక్షణ వ్యవస్థ ప్రాజెక్టును కెనడా తిరస్కరించడంపై కూడా ట్రంప్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ పరిణామాల నేపథ్యంలో కెనడా ప్రధాని కార్నీపై ట్రంప్ తీవ్ర విమర్శలు గుప్పిస్తున్నట్లు తెలుస్తోంది.

## తమిళనాడులో హిందీకి అప్పుడూ, ఇప్పుడూ, ఎప్పటికీ చోటు లేదు: సీఎం స్టాలిన్

తమిళనాడు: తమిళనాడులో హిందీకి అప్పుడూ, ఇప్పుడూ, ఎప్పటికీ చోటు లేదని డీఎంకే అధినేత, సీఎం ఎం.కె. స్టాలిన్ స్పష్టం చేశారు. ఆదివారం రాష్ట్రవ్యాప్తంగా 'భాషా అమరవీరుల దినోత్సవం' సందర్భంగా గతంలో హిందీ వ్యతిరేక ఉద్యమంలో ప్రాణత్యాగం చేసిన వారిని ఆయన స్మరించుకున్నారు. హిందీని బలవంతంగా రుద్దడాన్ని తమ రాష్ట్రం ఎప్పటికీ వ్యతిరేకిస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా స్టాలిన్ చెన్నైలోని భాషా అమరవీరులు తలముత్తు, నటరాజన్ స్మారకం వద్ద నివాళులర్పించారు. అనంతరం సీఎండీఏ భవనంలో వారి విగ్రహాలను ఆవిష్కరించారు. "తమిళ భాషను ప్రాణంలా ప్రేమించే రాష్ట్రం, హిందీ రుద్దడాన్ని ఐక్యంగా ఎదుర్కొంది. ప్రతిసారీ అదే తీవ్రతతో నిరసన తెలిపింది" అని స్టాలిన్ సోషల్ మీడియాలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా హిందీ వ్యతిరేక ఉద్యమ చరిత్ర, డీఎంకే నేతలు సీఎన్ అన్నాదురై, ఎం. కరుణానిధి పాత్రను వివరిస్తూ ఒక వీడియోను కూడా పంచుకున్నారు. 1964-65 మధ్యకాలంలో హిందీకి వ్యతిరేకంగా జరిగిన ఆందోళనల్లో ఆత్మార్పణం చేసుకున్న వారిని తమిళనాడు 'భాషా అమరవీరులు'గా గౌరవిస్తోంది. కేంద్రం తీసుకొచ్చిన జాతీయ విద్యా విధానం-2020 ద్వారా హిందీని రుద్దే ప్రయత్నం జరుగుతోందని డీఎంకే ఆరోపిస్తున్న నేపథ్యంలో తమిళనాడులో తమిళం, ఇంగ్లీష్ అనే ద్విభాషా సూత్రమే అమలవుతోంది. మరోవైపు అన్నాడీఎంకే అధినేత పళనిస్వామి, తమిళగ వెట్రి కళగం (టీవీకే) అధ్యక్షుడు విజయ్ కూడా భాషా అమరవీరులకు నివాళులు అర్పించారు. "తల్లి తమిళం మా ప్రాణంతో సమానం" అని పళనిస్వామి పేర్కొన్నారు.

## 'పద్మ శ్రీ' పురస్కారాలు ప్రకటించిన కేంద్రం... తెలుగు రాష్ట్రాల నుంచి ఇద్దరికి అరుదైన గౌరవం

ఢిల్లీ: కేంద్ర ప్రభుత్వం 2026 సంవత్సరానికి గాను ప్రతిష్ఠాత్మక పద్మ పురస్కారాలను ప్రకటించింది. గణతంత్ర దినోత్సవం సందర్భంగా విడుదల చేసిన ఈ జాబితాలో దేశవ్యాప్తంగా మొత్తం 45 మందిని పద్మశ్రీ అవార్డులకు ఎంపిక చేశారు. వీరిలో ఇద్దరు తెలుగు ప్రముఖులు ఉండటం తెలుగు ప్రజలకు గర్వకారణంగా నిలిచింది. తెలంగాణకు చెందిన మామిడి రామారెడ్డి, హైదరాబాద్‌లోని సీసీఎంబీ శాస్త్రవేత్త డాక్టర్ కుమారస్వామి తంగరాజ్ ఈ అరుదైన గౌరవాన్ని అందుకున్నారు. జంతు పోషణ, గ్రామీణ జీవనోపాధి మెరుగుపరచడంలో రామారెడ్డి చేసిన విశేష కృషికి ఈ పురస్కారం దక్కింది. అదేవిధంగా, జన్యు పరిశోధన రంగంలో డాక్టర్ తంగరాజ్ అందించిన సేవలకు గాను కేంద్రం ఆయన్ను పద్మశ్రీతో సత్కరించింది. ఈ ఏడాది వివిధ రంగాల్లో నిశ్శబ్దంగా సేవలు అందిస్తున్న పలువురిని పద్మశ్రీలకు ఎంపిక చేయడం గమనార్హం. ఈ జాబితాలో కర్ణాటక నుంచి అంకె గౌడ (సాహిత్యం), తమిళనాడుకు చెందిన పుణ్యమూర్తి నటేశన్ (కళలు) వంటి వారు ఉన్నారు. సాహిత్యం, కళలు, సామాజిక సేవ, విజ్ఞానం వంటి విభిన్న రంగాల్లో అసాధారణ ప్రతిభ కనబరిచిన వారికి ఈ అవార్డులు ప్రకటించారు. క్షేత్రస్థాయిలో పనిచేసే వారికి దక్కిన ఈ గుర్తింపు భవిష్యత్ తరాలకు స్ఫూర్తినిస్తుందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

### పూర్తి జాబితా

1. అంకె గౌడ, 2. అర్మిడ ఫెర్నాండెజ్, 3. భగవాన్‌దాస్ రాయికర్, ,4. భిక్ల్యా లదక్య దిండా, 5. బ్రిజ్ లాల్ భట్, 6. బుధ్రి తాటి, 7. చరణ్ హెంబ్రామ్, 8. చిరంజి లాల్ యాదవ్, 9. ధార్మిక్‌లాల్ చునిలాల్ పాండ్య, 10. గఫ్రుద్దీన్ మెవాటి జోగి, 11. హాలీ వార్, 12. ఇందర్‌జిత్ సింగ్ సింధు, 13. కె. పజనీవెల్, 14. కైలాశ్ చంద్ర పంత్, 15. ఖెమ్ రాజ్ సుంద్రియాల్, 16. కొల్లక్కయిల్ దేవకి అమ్మ జి, 17. కుమారస్వామి తంగరాజ్, 18. మహేంద్ర కుమార్ మిశ్రా, 19. మిర్ హజీభాయ్ కసమ్‌భాయ్, 20. మోహన్ నగర్, 21. నరేష్ చంద్ర దేవ్ వర్మ, 22. నీలేష్ వినోద్‌చంద్ర మండేవాలా, 23. నూరుద్దీన్ అహ్మద్, 24. ఒత్తువర్ తిరుత్తణి స్వామినాథన్, 25. పద్మ గుర్మీత్, 26. పోఖిలా లెక్తేపి, 27. పుణ్యమూర్తి నటేశన్, 28. ఆర్. కృష్ణన్, 29. రఘుపత్ సింగ్, 30. రఘువీర్ తుకారామ్ ఖేద్కర్, 31. రాజస్తాపతి కలియప్ప గౌండర్, 32. మామిడి రామారెడ్డి, 33. రామచంద్ర గాడ్‌బోలే మరియు సునీత గాడ్‌బోలే, 34. ఎస్. జి. సుశీలమ్మ, 35. సంగ్యుసాంగ్ ఎస్ పోంగెనర్, 36. షఫీ షౌక్, 37. శ్రీరంగ్ దేవాబా లాడ్, 38. శ్యామ్ సుందర్, 39. సిమాంచల్ పాత్రో, 40. సురేశ్ హనగవాడి, 41. టగా రామ్ భీల్, 42. తేచి గుబిన్, 43. తిరువారూర్ భక్తవత్సలం, 44. విశ్వ బంధు, 45. యుమ్నమ్ జాత్రా సింగ్.

## 'మన్ కీ బాత్' లో అనంతపురం గురించి ప్రస్తావించిన ప్రధాని మోదీ

మొదటి పేజి తరువాయి

తీవ్ర నీటి ఎద్దడిని ఎదుర్కొంటున్నప్పటికీ, అక్కడి ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి జల సంరక్షణలో చూపిస్తున్న చొరవ స్ఫూర్తిదాయకమని కొనియాడారు. కరవుకు చిరునామాగా మారిన ప్రాంతంలో సామూహిక కృషితో మార్పు తీసుకువస్తూ దేశ ప్రజలకు ఆదర్శంగా నిలిచారని ప్రశంసించారు. 2026 సంవత్సరంలో తొలిసారిగా జరిగిన 130వ 'మన్ కీ బాత్' ఎపిసోడ్‌లో ప్రధాని మాట్లాడుతూ.. అనంతపురం జిల్లా చాలా కాలంగా వర్షాభావ పరిస్థితులతో, నీటి కొరతతో అల్లాడుతోందని గుర్తుచేశారు. ఈ క్లిష్ట పరిస్థితులను అధిగమించడానికి స్థానిక ప్రజలు ప్రభుత్వ సాయం కోసం ఎదురుచూడకుండా, స్వయంగా 'చేతను' అనే కార్యక్రమం ద్వారా జలాశయాల పునరుద్ధరణకు నడుం బిగించారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో ఇప్పటివరకు 10కి పైగా చెరువులు, కుంటలను పునరుద్ధరించడమే కాకుండా, పర్యావరణ పరిరక్షణలో భాగంగా 7 వేలకు పైగా మొక్కలను నాటారని మోదీ వివరించారు. కరవు సీమలో పచ్చదనం నింపేందుకు, భూగర్భ జలాలను పెంచేందుకు వారు చేస్తున్న ఈ సామూహిక కృషి దేశానికే ఆదర్శమని ప్రశంసించారు.

## సైట్ విజిట్ రూల్ పెట్టిన టెండర్లన్నీ రద్దు చేయాలి: హరీశ్ రావు

మొదటి పేజి తరువాయి

అయితే, ఈ బొగ్గు కుంభకోణం బయటపెట్టినందుకు తమపై కక్షగట్టి కాంగ్రెస్ ప్రభుత్వం బురద జల్లుతోందని ఆయన ఆరోపించారు. 2018 నుంచే టెండర్ల ఖరారుకు సైట్ విజిట్ నిబంధన ఉందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క గత బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని నిందించే ప్రయత్నం చేశారని మండిపడ్డారు. భట్టి విక్రమార్క తన నలభై ఏళ్ల రాజకీయ అనుభవాన్ని ఉపయోగించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కాపాడే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. బొగ్గు స్కామ్ నుంచి రేవంత్ రెడ్డిని బయటపడేసేందుకు ప్రయత్నించారని విమర్శించారు. నిజానికి 2025 మేలో సైట్ విజిట్ సర్టిఫికెట్ నిబంధన వచ్చిందని హరీశ్ రావు చెప్పారు. ఈ నిబంధన వల్ల లబ్ధి పొందిన మొదటి వ్యక్తి సృజన్ రెడ్డి అని చెప్పారు. సృజన్ రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ బంధువు కావడంతో టెండర్లలో ఎలాంటి స్కామ్ జరగలేదంటూ భట్టి విక్రమార్క ప్రజలను నమ్మించాలని చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అసలు ఎలాంటి స్కాం జరగనప్పుడు నైనీ టెండర్లు ఎందుకు రద్దు చేశారని హరీశ్ రావు ప్రభుత్వాన్ని నిలదీశారు. నైనీ టెండర్లు మాత్రమే కాదు.. సైట్ విజిట్ విధానం అమలు చేసిన టెండర్లన్నీ రద్దు చేయాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.

## జమిలి ఎన్నికలు, నియోజవకర్గాల పునర్విభజన - ముహూర్తం ఫిక్స్..!!

మొదటి పేజి తరువాయి

ఇప్పటికే జమిలి ఎన్నికల పైన నియమించిన జేపీసీ తమ అభిప్రాయాలను స్పష్టం చేసింది. ఈ ఏడాది అయిదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు జరగాల్సి ఉండటంతో... అవి పూర్తయిన వెంటనే నియోజకవర్గాల పునర్విభజన పైన నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని సమాచారం. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో ఈ సారి కీలక నిర్ణయాలు జరగనున్నాయి. ఈ సమావేశాల్లోనే దేశ వ్యాప్తంగా లోక్ సభ.. అన్ని రాష్ట్రాల అసెంబ్లీలకు ఒకే సారి ఎన్నికలు నిర్వహించే యోచనతో తీసుకొచ్చిన జమిలి ఎన్నికలపై బిల్లును అధికారపక్షం ప్రవేశపెట్టనున్నట్లు సమాచారం. ఈ బిల్లుపై ఏర్పాటైన పార్లమెంటు సంయుక్త కమిటీ నివేదికను కూడా ఈ సమావేశాల్లోనే సమర్పించ నున్నట్లు తెలుస్తోంది. బడ్జెట్ సమావేశాలు బుధవారం ప్రారంభం కానున్నాయి. జమిలి ఎన్నికల తోపాటు కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా భావిస్తున్న నియోజకవర్గాల పునర్విభజన. దీనికి సంబంధించి బిల్లును కూడా ఈ సమావేశాల్లో ప్రవేశపెట్టే అవకాశాలున్నాయని విశ్వసనీయ సమాచారం. జమిలి ఎన్నికల బిల్లు పార్లమెంట్ లో ప్రవేశ పెట్టి.. ఆమోదం లభిస్తే ఇక దేశ వ్యాప్తంగా ఒకే సారి ఎన్నికల నిర్వహణ పైన కసరత్తు ప్రారంభం కానుంది. ఇప్పటికే లా కమిషన్ సైతం తమ అభిప్రాయం వ్యక్తం చేసింది.

నియోజకవర్గాల పునర్విభజన

దీంతో, జమిలి పైన మరోసారి చర్చ మొదలైంది. 2029 ఎన్నికల నాటిమి జమిలి సాధ్యం కాదనే అభిప్రాయం ఉంది. అయితే, కేంద్రంలో జరుగుతున్న పరిణామాలు మాత్రం కొత్త చర్చకు అవకాశంగా మారుతున్నాయి. ఇక.. అయిదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు పూర్తయిన వెంటనే నియోజకవర్గాల పునర్విభజన కసరత్తు ప్రారంభం కానుంది. మరోవైపు, అమరావతిని ఆంధ్రప్రదేశ్ రాజధానిగా చట్టబద్ధంగా నిర్ణయించే బిల్లు రూపకల్పన జరుగుతోందని, బడ్జెట్ సమావేశాల్లోనే దీనిని ప్రవేశపెడతారని ఆ వర్గాలు తెలిపాయి. సమావేశాల మొదటి రోజే జరగనున్న కేంద్ర క్యాబినెట్ భేటీలో ఈ మేరకు నిర్ణయం తీసుకోనున్నట్లు సమాచారం. పూర్వోదయ పథకం కింద ఏపీకి భారీగా నిధులు కేటాయించే అవకాశం కూడా ఉన్నట్లు చెబుతున్నారు. ఈ మొత్తం వ్యవహారాల పైన మంత్రివర్గ భేటీతో పాటుగా ఈ నెల 27న నిర్వహించే అఖిలపక్ష సమావేశంలో ప్రభుత్వం తన ప్రతిపాదనలను ప్రతిపక్షాలకు వివరించనుంది. 28న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగంతో బడ్జెట్ సమావేశాలు ప్రారంభమవుతాయి.

## నిర్మలమ్మ చేతుల మీదుగా 'హల్వా' వేడుక.. దీని హిస్టరీ తెలుసా?

మొదటి పేజి తరువాయి

బడ్జెట్ తయారీ అనేది దేశవ్యాప్తంగా కోట్లాది మంది జీవితాలను ప్రభావితం చేసే అతిపెద్ద ప్రక్రియ. ఈ బడ్జెట్ డాక్యుమెంట్ల తయారీ పూర్తయిన తర్వాత ఆర్థిక మంత్రిత్వ శాఖలోని నార్త్ బ్లాక్ కార్యాలయంలో ఓ పెద్ద కడాయిలో హల్వా తయారు చేస్తారు. ఆర్థిక మంత్రి స్వయంగా బడ్జెట్ రూపకల్పనలో పాలుపంచుకున్న అధికారులు, సిబ్బందికి ఈ హల్వాను వడ్డిస్తారు.

75 ఏళ్లుగా మారని ఆనవాయితీ

దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత నుంచి ఈ హల్వా వేడుక నిరంతరాయంగా కొనసాగుతోంది. కేవలం 2022లో కరోనా కారణంగా భౌతిక దూరం పాటిస్తూ దీనికి బదులు మిఠాయిలు పంచారు. మళ్లీ యథావిధిగా ఈ వేడుకను జరుపుకుంటున్నారు. హల్వా వేడుక ముగిసిన వెంటనే బడ్జెట్ ప్రక్రియలో పాల్గొనే అధికారులు, సిబ్బంది (సుమారు 100 మందికి పైగా) 'లాక్-ఇన్' పీరియడ్‌లోకి వెళ్తారు. బడ్జెట్ వివరాలు లీక్ కాకుండా ఉండేందుకు వీరంతా నార్త్ బ్లాక్‌లోని భూగర్భ ప్రింటింగ్ ప్రెస్ ఏరియాలోనే బస చేస్తారు. ఆర్థిక మంత్రి పార్లమెంటులో బడ్జెట్ ప్రసంగం ముగించే వరకు వీరు బయటి ప్రపంచంతో ఎలాంటి సంబంధాలు కలిగి ఉండరు. ఫోన్లు, ఇంటర్నెట్ వినియోగంపై పూర్తి నిషేధం ఉంటుంది. కనీసం తమ కుటుంబ సభ్యులతో కూడా మాట్లాడటానికి వీలుండదు.

బడ్జెట్ 2026 ప్రత్యేకతలు

సాధారణంగా పనిదినాల్లో బడ్జెట్ ప్రవేశపెడతారు. కానీ, ఈసారి ఫిబ్రవరి 1 ఆదివారం కావడంతో సెలవు రోజున బడ్జెట్ రాబోతోంది. దీనిపై ఇప్పటికే లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా స్పష్టత ఇచ్చారు. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వరుసగా ఎనిమిదోసారి బడ్జెట్‌ను ప్రవేశపెట్టబోతున్నారు. హల్వా వేడుక అనేది కేవలం మిఠాయిలు పంచుకోవడం మాత్రమే కాదు, బడ్జెట్ వంటి అత్యంత రహస్యమైన డాక్యుమెంట్ తయారీలో రాత్రింబగళ్లు శ్రమించిన అధికారుల కృషిని గౌరవించే ఒక వేడుక.

## కొలిక్కివచ్చిన ఎన్నికల సన్నాహాలు

మొదటి పేజి తరువాయి

ఈ నెల 16న పోలింగ్ స్టేషన్ వారీగా ఫొటో ఓటరు తుది జాబితాను ప్రదర్శించారు. మరోవైపు మున్సిపల్ ఛైర్మన్లు, మేయర్లు, వార్డులు, డివిజన్ల వారీగా ఖరారు చేసిన రిజర్వేషన్లు రాష్ట్ర కేబినెట్ ఆమోదించింది. మరోవైపు ఎన్నికల నిర్వహణకు సిద్ధంగా ఉన్నట్లు రాష్ట్ర ఎన్నికల సంఘానికి ప్రభుత్వం లేఖ కూడా రాసింది. ఎన్నికల సన్నాహాల్లో భాగంగా రాష్ట్ర ఎన్నికల కమిషనర్ ఈ నెల 20 నుంచి 23వ తేదీ వరకు ఉమ్మడి జిల్లాల వారీగా సంబంధిత కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఎన్నికలకు సంబంధించిన ఏర్పాట్లపై ఎన్నికల కమిషనర్ సమీక్ష జరిపారు. బ్యాలెట్ బాక్సులు, పోలింగ్ అధికారుల లభ్యత, టీ పోల్ యాప్‌లో పోలింగ్ స్టేషన్ల వారీగా ఓటర్ల మ్యాపింగ్ వంటి అంశాలపై వీడియో కాన్ఫరెన్స్‌లో సమీక్ష జరిగింది. తాజాగా మున్సిపల్ ఎన్నికల సాధారణ పరిశీలకులు, వ్యయ పరిశీలకులతోనూ ఎన్నికల కమిషనర్ భేటీ అయ్యారు.

### క్షేత్ర స్థాయిలో ఎన్నికల సిబ్బందికి శిక్షణ..

ఎన్నికల నిర్వహణకు సన్నాహాల్లో భాగంగా సిబ్బందికి శిక్షణ కార్యక్రమాలు కూడా కొలిక్కి వచ్చాయి. ఈ నెల 19న రాష్ట్ర స్థాయిలో 13 మంది మాస్టర్ ట్రైనర్లకు ఎన్నికల నిర్వహణపై శిక్షణ ఇచ్చారు. వీరి ద్వారా శిక్షణ పొందిన మరో 21 మంది ట్రైనర్లు క్షేత్ర స్థాయిలో జోనల్ అధికారులు, రిటర్నింగ్, అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్లు, ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ ఆఫీసర్లు, ఓట్ల లెక్కింపు సిబ్బందికి శిక్షణ ఇచ్చారు. జిల్లా స్థాయిలో శిక్షణ కార్యక్రమాలు దాదాపు పూర్తయినట్లు రాష్ట్ర ఎన్నికల సంఘం అధికారులు వెల్లడించారు.

### తొలిసారిగా వంద శాతం వెబ్‌కాస్టింగ్...

రాష్ట్రంలోని 116 మున్సిపాలిటీలు, ఏడు మున్సిపల్ కార్పొరేషన్ల పరిధిలో వార్డులు, డివిజన్ల సంఖ్య 2,996 కాగా, వాటి పరిధిలో 8,025 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయనున్నారు. అన్ని పోలింగ్ స్టేషన్లలోనూ పోలింగ్ ప్రక్రియను పర్యవేక్షించేందుకు తొలిసారిగా వెబ్ కాస్టింగ్ చేసేందుకు ఎన్నికల సంఘం సన్నాహాలు చేస్తోంది. సమస్యాత్మక పోలింగ్ స్టేషన్ల పరిసరాల్లోనూ సీసీ కెమెరాలు బిగించాలని నిర్ణయించింది. ప్రశాంత వాతావరణంలో పోలింగ్ నిర్వహణకు తొలిసారిగా డ్రోన్ కెమెరాలను కూడా వినియోగించాలని ఎన్నికల సంఘం భావిస్తోంది. మరోవైపు ఓట్ల లెక్కింపు కేంద్రాలను కూడా ఇప్పటికే గుర్తించగా, తొలిసారిగా కౌంటింగ్ టేబుళ్ల చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేయనున్నారు. బందోబస్తు ప్రణాళికను పోలీసు శాఖ ఇప్పటికే రాష్ట్ర ఎన్నికల సంఘానికి సమర్పించింది. మేడారం జాతర పూర్తయిన తర్వాత పురపాలక సంఘాల్లో పోలీసు బలగాల మోహరింపు ప్రారంభం కానున్నది.

## యువతకు ఉద్యోగాల కల్పనే ప్రధాని ధ్యేయం

మొదటి పేజి తరువాయి

ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలు పొందిన 213 మంది యువతీ, యువకులకు కిషన్‌రెడ్డి, సీఆర్‌పీఎఫ్ ఉన్నతాధికారులు నియామక పత్రాలు అందజేశారు. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా హకీంపేటలోని జాతీయ పారిశ్రామిక భద్రతా శిక్షణ అకాడమీలో జరిగిన మరో మేళాలో 238 మందికి కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ నియామక పత్రాలు అందించారు. చాంద్రాయణగుట్టలో జరిగిన కార్యక్రమంలో కిషన్‌రెడ్డి ప్రసంగిస్తూ.. ఈరోజు దేశవ్యాప్తంగా 45 కేంద్రాల్లో రోజ్‌గార్ మేళాలను నిర్వహించి 61,000 మందికి ఉద్యోగ నియామక పత్రాలు అందజేయడం విశేషమన్నారు. ఆత్మనిర్భర్ భారత్ కార్యక్రమంలో భాగంగా 1.50 లక్షల స్టార్టప్ కంపెనీలతో కేంద్రం ఉద్యోగాలు కల్పిస్తోందన్నారు. 2030 నాటికి రక్షణ పరికరాల దిగుమతులు తగ్గించి దేశంలోనే తయారుచేసేందుకు చర్యలు చేపడుతున్నారన్నారు. అంతకుముందు ప్రధాని మోదీ ఇచ్చిన సందేశాన్ని భారీ తెరపై వీక్షించారు. సీఆర్‌పీఎఫ్ హైదరాబాద్ ఐజీ(మెడికల్) డాక్టర్ గణేశ్ చంద్ర పధీ, సీఆర్‌పీఎఫ్ హైదరాబాద్ డీఐజీపీ ఉదయభాస్కర్ బిల్లా తదితరులు పాల్గొన్నారు.

### ఫోన్ ట్యాపింగ్ కేసులో అరెస్టులేవీ?: సంజయ్

'ఫోన్ ట్యాపింగ్ జరిగిందని అందరికీ తెలుసు. సిట్ విచారణకు నన్ను పిలిచి నా ఫోన్ ట్యాపింగ్ జరిగిందని అధికారులు చెప్పారు.. ఇందుకు బాధ్యులెవరో తెలుసు.. ఒక్క రాజకీయ నాయకుడినైనా అరెస్టు చేయలేదు.. ఎందుకంటే ఏఐసీసీకి ఫామ్‌హౌస్‌కు డీల్ కుదరలేదు' అని కేంద్ర సహాయ మంత్రి సంజయ్ ఆరోపించారు. హకీంపేటలో జరిగిన మేళాలో ఆయన మాట్లాడుతూ కొత్తగా ఉద్యోగాలు పొందినవారు అంకితభావంతో విధులు నిర్వర్తించాలని, వికసిత్ భారత్ 2047 లక్ష్యంగా చేయాలని పిలుపునిచ్చారు. గతంలో కేసీఆర్ ప్రభుత్వం ఇంటికో ఉద్యోగం ఇస్తామని నిరుద్యోగులను మోసం చేసిందన్నారు. 2 లక్షల ఉద్యోగాలిస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్ని ఇచ్చిందో తెలుసన్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో కేటీఆర్‌ను దోషిలా పిలిచారా? లేక వాంగ్మూలం సేకరించారా అని ప్రశ్నించారు. సమావేశంలో నీసా డైరెక్టర్ డీపీ పరిహార్, డిప్యూటీ డైరెక్టర్ అనిల్‌దాము, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి పాల్గొన్నారు.

## మన్ కీ బాత్... ప్రధాని మోదీకి థాంక్స్ చెప్పిన సీఎం చంద్రబాబు

మొదటి పేజి తరువాయి

ప్రధాని ప్రశంసలపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు హర్షం వ్యక్తం చేస్తూ, ఆయనకు ధన్యవాదాలు తెలిపారు. ఈ ఏడాది తొలి 'మన్ కీ బాత్' కార్యక్రమంలో భాగంగా ప్రధాని మోదీ ఆదివారం జాతినుద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "జల వనరుల పునరుద్ధరణ కోసం ఆంధ్రప్రదేశ్‌లోని అనంతపురం ప్రజలు చేస్తున్న కృషి ఎంతో ప్రశంసనీయం" అని అన్నారు. వారి నిబద్ధతను, సామూహిక ప్రయత్నాలను కొనియాడారు. కరవు పీడిత ప్రాంతంలో జల సంరక్షణకు ప్రాధాన్యం ఇవ్వడం అందరికీ ఆదర్శమని పేర్కొన్నారు. ప్రధాని ప్రశంసలపై సీఎం చంద్రబాబు సానుకూలంగా స్పందించారు. "గౌరవనీయులైన ప్రధానమంత్రి గారూ, అనంతపురం ప్రజల స్ఫూర్తిదాయకమైన ప్రయత్నాలను మీ 'మన్ కీ బాత్' కార్యక్రమంలో ప్రస్తావించినందుకు ధన్యవాదాలు" అని చంద్రబాబు పేర్కొన్నారు. జల భద్రత అనేది తమ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'స్వర్ణాంధ్ర విజన్'లో పొందుపరిచిన 'పది సూత్రాలలో' ఒక కీలకమైన అంశమని ఆయన గుర్తుచేశారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని, సంప్రదాయ నీటి నిర్వహణ పద్ధతులను సమర్థంగా అనుసంధానం చేస్తూ, రాష్ట్రంలో బలమైన జల సంరక్షణ మౌలిక సదుపాయాలను నిర్మించడానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని చంద్రబాబు స్పష్టం చేశారు. ఈ దిశగా తాము చేస్తున్న ప్రయత్నాలకు, ప్రధాని నరేంద్ర మోదీ నుంచి వచ్చిన ఈ ప్రశంస మరింత ప్రేరణను, ప్రోత్సాహాన్ని అందిస్తుందని ఆయన వివరించారు. జల సంరక్షణ వంటి కీలకమైన అంశంపై ప్రధాని దృష్టి సారించడం పట్ల సీఎం సంతోషం వ్యక్తం చేశారు. కరవు నివారణకు తాము చేపడుతున్న కార్యక్రమాలకు ఇది మరింత బలాన్నిస్తుందని అభిప్రాయపడ్డారు.

## జాగృతి పార్టీలో చేరండి.. మహేశ గౌడ్‌కు కవిత ఆఫర్

హైదరాబాద్: టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్‌కు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత కీలక సూచన చేశారు. మహేశ్ కుమార్ గౌడ్‌ను జాగృతి పార్టీలోకి ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. జాగృతిలో చేరితే ఆయనకు మంచి పోస్ట్ ఇస్తానంటూ ఆఫర్ చేశారు. ఆదివారం నాడు హైదరాబాద్‌లోని తెలంగాణ జాగృతి కార్యాలయంలో మీడియాతో కవిత మాట్లాడారు.

కాంగ్రెస్ ఓడిపోయే పార్టీ..

తనను కాంగ్రెస్‌లో చేర్చుకోమని టీపీసీసీ అధ్యక్షుడు అంటున్నారని కవిత అన్నారు. అసలు తానెందుకు కాంగ్రెస్‌లో చేరతాను..? అంటూ ప్రశ్నించారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ ఓడిపోయే పార్టీ అని విమర్శించారు. రానున్న ఎన్నికల్లో జాగృతి గెలువబోతుందని ఆమె ధీమా వ్యక్తం చేశారు. తనను బద్నాం చేసే పనిలో మహేశ్ గౌడ్ ఉన్నారని ఆరోపించారు. తాను కాంగ్రెస్‌లో చేరతానని మహేశ్ కుమార్ గౌడ్‌కు కల వచ్చిందా..? అని ఎద్దేవా చేశారు. ఆయన మానసిక పరిస్థితి చెక్ చేసుకోవాలని హితవు పలికారు. బలమైన రాజకీయ పార్టీగా జాగృతిని మార్చే ప్రయత్నం చేస్తున్నానని కవిత పేర్కొన్నారు.

సృజన్‌రెడ్డికి కాంట్రాక్ట్‌లు ఇప్పించిందే హరీశ్‌రావు...

మాజీ మంత్రి హరీశ్‌రావు టార్గెట్‌గా కవిత కీలక వ్యాఖ్యలు చేశారు. 'సృజన్ రెడ్డికి కాంట్రాక్టులు ఇప్పించింది హరీశ్‌రావే. సృజన్‌రెడ్డి పెద్ద తిమింగలంగా మారటానికి ఆయనే కారణం. సృజన్‌రెడ్డి.. రేవంత్‌రెడ్డి బావమరిది అని హరీశ్‌రావుకు అప్పుడు తెలియదా..?. ఆయన తవ్విన గుంతలో మాజీ మంత్రి కేటీఆర్ పడటం బాధాకరం. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకు లేఖ రాయనని హరీశ్‌రావు అనటం దళిత ఉప ముఖ్యమంత్రిని అవమానించటమే. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డికి మాత్రమే లేఖ రాస్తానని హరీశ్‌రావు అంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వం అడగకుండా రాష్ట్రానికి సీబీఐ ఎలా వస్తుంది..?. సీనియర్ అయిన హరీశ్‌రావుకు ఈవిషయం తెలియదా?. 2014 నుంచి జరిగిన సింగరేణి టెండర్లపై విచారణ జరపాలని ఆయన అంటున్నారు. అంటే కేసీఆర్ పాలనపైనా హరీశ్‌రావు విచారణ కోరుతున్నట్లే కదా..?' అని కవిత ప్రశ్నల వర్షం కురిపించారు.

హరీశ్‌రావు బాధ కమీషన్ల కోసమే.. 'హరీశ్‌రావు లేఖ రాయగానే కిషన్‌రెడ్డి మీటింగ్ పెడుతున్నారు. హరీశ్‌రావు బాధ అంతా ఆయన కమీషన్ల కోసమే. ఆయనకు చెందిన కంపెనీకి సింగరేణి టెండర్ ఎలా వచ్చింది. ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న బొగ్గు గనులను తెలంగాణకు కేటాయించటానికి కిషన్‌రెడ్డి చొరవ తీసుకోవాలి. బీఆర్ఎస్ కాంట్రాక్టర్ల పక్షాన మాట్లాడటం బాధాకరం. జీతాలు ఇవ్వటానికి కూడా సింగరేణి వద్ద నిధులు లేవు. జాగృతి రెండేళ్లుగా సింగరేణి టెండర్‌లపై మాట్లాడుతుంటే భట్టి విక్రమార్క కనీసం స్పందించలేదు. సింగరేణికి చెందిన 25టెండర్లలో ఎక్కువ బీఆర్ఎస్ నేతలకు చెందిన కంపెనీలకే దక్కాయి. ఓబీ వర్క్‌కు సైట్ విజిట్ సర్టిఫికెట్ విధానం తీసుకురావడం కాంగ్రెస్ చేసిన పెద్ద తప్పు. సింగరేణి కార్మికుల కోసం జాగృతి పోరాటం చేస్తుంది' అని కవిత స్పష్టం చేశారు.

## కేంద్ర బడ్జెట్‌పై టీడీపీ వ్యూహం.. ఏపీకి నిధులు రాబట్టాలని ఎంపీలకు చంద్రబాబు దిశానిర్దేశం

అమరావతి: త్వరలో జరగనున్న పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో అనుసరించాల్సిన వ్యూహంపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పార్టీ ఎంపీలకు కీలక దిశానిర్దేశం చేశారు. ఉండవల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయంలో టీడీపీ పార్లమెంటరీ పార్టీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్రానికి అత్యధికంగా కేంద్ర నిధులు సాధించడమే లక్ష్యంగా పనిచేయాలని ఎంపీలకు ఆయన స్పష్టం చేశారు. రాష్ట్రానికి సంబంధించిన కీలక ప్రాజెక్టులు, అభివృద్ధి అంశాలను పార్లమెంట్‌లో బలంగా ప్రస్తావించాలని చంద్రబాబు సూచించారు. ముఖ్యంగా అమరావతి మౌలిక సదుపాయాల అభివృద్ధికి రెండో విడత నిధులు, పోలవరం ప్రాజెక్టును 2027 నాటికి పూర్తి చేసేందుకు కేంద్ర సహకారం, విశాఖ రైల్వే జోన్‌కు నిధులు, వెనుకబడిన జిల్లాల అభివృద్ధి, జాతీయ రహదారుల వంటి అంశాలపై దృష్టి సారించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ, "ఇప్పటికే అమరావతికి రూ.15 వేల కోట్ల నిధులను కేంద్ర ప్రభుత్వం విడుదల చేసింది. రెండో విడతలో కూడా ఇదే తరహా సాయం కోరుతున్నాం" అని పేర్కొన్నారు. అలాగే, "పోలవరం ప్రాజెక్టును 2027 కల్లా పూర్తి చేయాలనే లక్ష్యంతో పని చేస్తున్నాము. ఆ దిశగా కేంద్రం కూడా సహకరించాలి" అని వ్యాఖ్యానించారు. కేంద్ర బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్‌కు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చి, అధిక నిధులు కేటాయించేలా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని ఎంపీలకు సూచించారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం ఎంపీలందరూ చురుకుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. సీఎం ఆదేశాలతో, బడ్జెట్ సమావేశాల్లో రాష్ట్ర ప్రయోజనాల కోసం తమ వాణిని బలంగా వినిపించేందుకు టీడీపీ ఎంపీలు సిద్ధమవుతున్నారు.

## మోదీని ఆకట్టుకున్న యూఏఈ 'ఇయర్ ఆఫ్ ద ఫ్యామిలీ' కాన్సెప్ట్

ఢిల్లీ: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ) చేపట్టిన 'ఇయర్ ఆఫ్ ది ఫ్యామిలీ' కార్యక్రమాన్ని ప్రశంసించారు. ఇది భారతీయ కుటుంబ విలువలకు అద్దం పడుతోందని, కుటుంబ బంధాలను బలోపేతం చేసే గొప్ప చొరవ అని కొనియాడారు. తన నెలవారీ రేడియో కార్యక్రమం 'మన్ కీ బాత్'లో మాట్లాడుతూ, ప్రపంచవ్యాప్తంగా కుటుంబ వ్యవస్థలకు లభిస్తున్న గౌరవాన్ని ఆయన ప్రముఖంగా ప్రస్తావించారు. ఈ సందర్భంగా ప్రధాని గుజరాత్‌లోని చందంకి గ్రామంలో ఉన్న ఓ ప్రత్యేక సంప్రదాయాన్ని ఉదహరించారు. ఆ గ్రామంలోని ప్రజలు, ముఖ్యంగా పెద్దవారు తమ ఇళ్లలో వంట చేయరని, గ్రామంలోని సామూహిక వంటశాల (కమ్యూనిటీ కిచెన్) ద్వారా అందరూ కలిసి భోజనం చేస్తారని వివరించారు. ఈ విధానం ప్రజల మధ్య ఐక్యతను, కుటుంబ భావనను పెంపొందిస్తోందని మోదీ అన్నారు. ఇటీవల భారత పర్యటనకు వచ్చిన యూఏఈ అధ్యక్షుడు షేక్ మొహమ్మద్ బిన్ జాయద్ అల్ నహ్యాన్‌తో జరిగిన సంభాషణను ప్రధాని గుర్తు చేసుకున్నారు. 2026వ సంవత్సరాన్ని యూఏఈ 'ఇయర్ ఆఫ్ ది ఫ్యామిలీ'గా ప్రకటించిందని ఆయన తనతో చెప్పినట్లు మోదీ తెలిపారు. ప్రజల మధ్య సామరస్యం, సామాజిక ఐక్యతను బలోపేతం చేయడమే ఈ కార్యక్రమం లక్ష్యమని యూఏఈ అధ్యక్షుడు వివరించినట్లు పేర్కొన్నారు. యూఏఈ చేపట్టిన ఈ కార్యక్రమం నిజంగా ప్రశంసనీయమని మోదీ పేర్కొన్నారు. ఇటువంటి సామాజిక, సాంస్కృతిక విలువలపై ఇరు దేశాల మధ్య చర్చలు జరగడం భారత్-యూఏఈ బలమైన సంబంధాలకు నిదర్శనమని ఆయన అభిప్రాయపడ్డారు.

యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ) ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. 2026 సంవత్సరాన్ని 'కుటుంబ సంవత్సరం' (ఇయర్ ఆఫ్ ది ఫ్యామిలీ)గా పాటిస్తున్నట్లు యూఏఈ అధ్యక్షుడు షేక్ మొహమ్మద్ బిన్ జాయద్ అల్ నహ్యాన్ ప్రకటించారు. అబుదాబిలో జరిగిన 2025 వార్షిక ప్రభుత్వ సమావేశాల సందర్భంగా ఈ ప్రకటన వెలువడింది. దేశ భవిష్యత్తు, సుస్థిరతకు కుటుంబ వ్యవస్థే పునాది అని ప్రభుత్వం బలంగా విశ్వసిస్తోందని ఈ ప్రకటన స్పష్టం చేస్తోంది. ఎమిరేటీ కుటుంబాల శ్రేయస్సు, స్థిరత్వం, బలోపేతమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని అధ్యక్షుడు స్పష్టం చేశారు. బలమైన, సుస్థిరమైన కుటుంబాలే దేశ దీర్ఘకాలిక ప్రగతికి ఆధారం అని, కుటుంబ వృద్ధి జాతీయ ప్రాధాన్యత కలిగిన అంశమని ఆయన పేర్కొన్నారు. దేశ జాతీయ గుర్తింపు, భద్రత, సమృద్ధిలో కుటుంబ శ్రేయస్సు అంతర్భాగమని నొక్కిచెప్పారు. ఐక్యత, సహకారం, సానుభూతి వంటి విలువలను ప్రోత్సహించి, వాటిని భవిష్యత్ తరాలకు అందించడం కూడా ఈ కార్యక్రమ లక్ష్యాల్లో ఒకటి.

## వాయుకాలుష్యం.. కోట్లాదిమందిపై భారం: రాహుల్ గాంధీ

ఇంటర్నెట్ డెస్క్: వాయు కాలుష్యం సమస్య కారణంగా ప్రజలు భారీ మూల్యం చెల్లించుకుంటున్నారని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆవేదన వ్యక్తంచేశారు. ముఖ్యంగా చిన్నారులు, వయోవృద్ధుల పరిస్థితి దారుణంగా ఉందని చెప్పారు. ఈ సంక్షోభాన్ని విస్మరించకూడదని, మార్పు దిశగా మొదటి అడుగు మన గళాన్ని వినిపించడమేనని తెలిపారు. ఈమేరకు 'ఎక్స్' వేదికగా ఓ పోస్టు పెట్టారు. "వాయు కాలుష్యం కారణంగా ఆరోగ్యం, ఆర్థిక రూపంలో ప్రజలు భారీ మూల్యం చెల్లించుకుంటున్నారు. కోట్లాది మంది సామాన్య పౌరులు రోజూ ఈ భారాన్ని మోస్తున్నారు. ప్రజల జీవనోపాధి దెబ్బతింటోంది. ముఖ్యంగా భవన నిర్మాణ కార్మికులు, రోజువారీ కూలీలపై తీవ్ర ప్రభావం పడుతోంది" అని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. వాయు కాలుష్యం ఎలా ప్రభావితం చేసిందో ప్రజలు తమ అనుభవాలు పంచుకోవాలని పిలుపునిచ్చారు. ప్రజల గొంతుకను వినిపించడం తన కర్తవ్యమని చెప్పారు. దిల్లీని ఉక్కిరిబిక్కిరి చేస్తున్న వాయు కాలుష్యంపై సుప్రీంకోర్టు ఇటీవల తీవ్రంగా స్పందించిన విషయం తెలిసిందే. దేశ రాజధానికి ఊపిరి పోయడానికి తక్షణమే చర్యలు చేపట్టాలని ఆదేశించింది. ఇందులో భాగంగా కేంద్రంతో పాటు దిల్లీ ప్రభుత్వానికి స్పష్టమైన గడువు విధించింది. వాయు నాణ్యత నిర్వహణ కమిషన్ (సీఏక్యూఎం) సూచించిన సిఫార్సులను ఎలా అమలు చేస్తారో చెబుతూ.. రాబోయే 4 వారాల్లోగా సమగ్ర కార్యాచరణ ప్రణాళిక సమర్పించాలని ఆదేశాలు జారీ చేసింది.

## సిరికొండ పోచమ్మ ఆలయానికి పోటెత్తిన భక్తులు



నిజామాబాద్ జిల్లా రూరల్ ప్రతినిధి సిరికొండ మండలం (నేటి శుభోదయ)జనవరి 25.: సిరికొండ మండలకేంద్రంలో ఆదివారం పోచమ్మ ఆలయంలో భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. పోచమ్మ ఆలయ కమిటీ బోయ వారి ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం నిర్వహించే సాంప్రదాయం చలి బోనాల కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. అమ్మవారికి పెరుగు, పరమాన్నంతో ప్రత్యేక నైవేద్యాలు సమర్పించారు. ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. ప్రజలు సుఖశాంతులతో ఉండలని పంట పొలాలు పురుగు ఆశించకుండ సమృద్ధిగ పండలని మొక్కులు కోరుకున్నరు.

## జాతీయస్థాయి హాకీ క్రీడ పోటీలకు ఎంపికైన తుంపల్లి విద్యార్థులు




నిజామాబాద్ జిల్లా రూరల్ ప్రతినిధి సిరికొండ మండలం (నేటి శుభోదయ)జనవరి 25.: వనపర్తి జిల్లాలో ఈ నెల 7వ తేదీ నుండి 9వ తేదీ వరకు నిర్వహించిన బా+ళీ అండర్-17 రాష్ట్రస్థాయి బాలబాలికల హాకీ పోటీలలో సిరికొండ మండలం తూంపల్లి గ్రామానికి చెందిన విద్యార్థులు కంచర్ల పవన్, రాధరపు రాజశ్రీ అద్భుత ప్రతిభ కనబరిచి జాతీయస్థాయిలో ఈ నెల 27వ తేదీ నుండి 31వరకు జార్ఖండ్ రాష్ట్రంలోని రాంచీలో జరగనున్న హాకీ పోటీలకు ఎంపికయ్యారని తుంపల్లి పాఠశాల పీడీ సడక్ నగేష్ తెలిపారు. జాతీయ పోటీలకు ఎంపికైన విద్యార్థులను సిరికొండ మండల విద్యాధికారి పి.రాములు, ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు ఎ. మనోహర్, ఉపాధ్యాయ బృందం, తూంపల్లి గ్రామ సర్పంచ్, జీనుక రాజేందర్, ఉపసర్పంచ్ అయినాల శ్రీకాంత్, ఎపిపిసి చైర్మన్ లత, విడిసి సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## దొందూ దొందే

### "సామాన్యులకి న్యాయమెక్కడ."



కోదాడ , నేటి శుభోదయ ::: కోదాడ నియోజకవర్గంలో మాజీ, తాజా ఎమ్మెల్యేల శవాల మీద బొంగులు ఏరుకొనే వైఖరి వల్ల సామాన్యులకు న్యాయం మాట దేముడెరుగు, నియోజకవర్గ అభివృద్ధి సైతం ఎక్కడ వేసిన గొంగళి అక్కడనే చందంగా ఉన్నదని తెలుగు రైతు సంఘం రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి కొల్లు వెంకటేశ్వరరావు ఆరోపించారు. కోదాడలో ఆదివారం విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ కోదాడ మాజీ ఎమ్మెల్యే మల్లయ్య యాదవ్, తాజా ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిలు రాజకీయ స్వప్రయోజనాలే లక్ష్యంగా నియోజకవర్గంలో ప్రజల మధ్య అపోహలు, అనుమానాలు, అంతరాలు, వైరుధ్యాలు, వైషమ్యాలు పెంచి అబ్బం గడుపుకొనేలా వ్యవహారిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేసారు. నియోజకవర్గ కేంద్రంలో ఓ దళితుడు పోలీస్ కష్టడీలో చనిపోయి నెలలు గడుస్తున్నా ఆ కుటుంబానికి న్యాయం చేయలేక పోగా ఆ సంఘటనను ఉపయోగించుకొని రాజకీయంగా లబ్ది పొందాలని ప్రయత్నించడం సిగ్గుచేటని విమర్శించారు. దళితుని కష్టడీ మరణానికి స్పందించి నియోజకవర్గంతో ఎలాంటి సంబంధం లేకపోయినా స్వయంగా కోదాడకు వచ్చి నిలబడి ప్రశ్నించిన విశారదన్ మహారాజ్, మందకృష్ణ మాదిగల ముందు మీ ఇరువురి నైతికత ఎంత.? మీ నాయకత్వం ఏపాటి.? అని ప్రశ్నించారు. నేను అభివృద్ధి చేశాను అంటే నేను చేశాను అని గప్పాలు కొడుతున్న మీ ఇరువురికి బహిరంగ సవాల్ పోలీసులు లేకుండా ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా సమక్షంలో ప్రజాబాహుళ్యంతో బహిరంగ చర్చకు మేము సిద్ధం, మీరూ సిద్ధమైతే డేటు, టైము, ప్లేసు మీరే చెప్పండి. నియోజకవర్గ పరిధికే పరిమితమైన ట్రాఫిక్, శాంతిభద్రతలు, నిరుద్యోగులకు ఉద్యోగాలు, రైతులకు ఎరువులు, రైతు భరోసా, రుణమాఫీ, బోనస్, ప్రభుత్వ ఆస్తుల అన్యాక్రాంతం, ప్రభుత్వ కార్యాలయాల్లో లంచగొండితనం, ప్రభుత్వ ఉద్యోగుల బాధ్యతారాహిత్యంపై చర్చిద్దాం మేము కూడా రఢీ. నాలుగు రోడ్లేసి, నాలుగు లైట్లేసి, పది శిలాఫలకలు పాతి ఇదే అభివృద్ధి అంటే ఈపాటి కంటే ఎక్కువే రోడ్లు, లైట్లు పక్కనే ఉన్న గ్రామపంచాయతీ నేలకొండపల్లిలో కూడా వేశారు. ఇప్పటికైనా గప్పాలు మాని సొంత లాభం కొంత మానుకొని సామాన్యుల మేలు కొరకు, నియోజకవర్గ అభివృద్ధి కొరకు నిజాయితీగా పాటుపడాలని విజ్ఞప్తి చేస్తూ, లేనిపక్షంలో పేరూ, ఊరూ ఊసే లేకుండా పోయిన (వి)నాయకుల పంచన వీరిరువురూ చేరడం ఖాయమని తెలిపారు.

## వంద సంవత్సరల కమ్యూనిస్టు ఉద్యమ స్ఫూర్తి సభను జయప్రదం చేయాలి




నిజామాబాద్ జిల్లా రూరల్ ప్రతినిధి సిరికొండ మండలం (నేటి శుభోదయ)జనవరి 25.: సిరికొండ మండలం గడ్కోల్ గ్రామంలో ఈ నెల 31తేదీన ఉదయం 11:30గంటలకు నిర్వహించనున్న వందేళ్ల కమ్యూనిస్టు ఉద్యమ స్ఫూర్తి సభను జయప్రదం చేయాలని భీంగల్ సబ్ డివిజన్ కమిటీ కార్యదర్శి బాలయ్య పిలుపునిచ్చారు. న్యూ డెమోక్రసీ భీంగల్ సబ్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో సిరికొండ మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడరు. కమ్యూనిస్టు ఉద్యమం రైతులు, కార్మికులు, మహిళలు, విద్యార్థులు, యువత సమస్యలపై సాగిన పోరాటలతో అనేక విజయాలు సాధించిందని తెలిపారు. ఈ సభకు ముఖ్య అతిథులుగా న్యూ డెమోక్రసీ రాష్ట్ర నాయకుడు బండారి ఐలయ్య, జిల్లా కార్యదర్శి ఆకుల పాపయ్య పాల్గొంటారని ఆర్మూర్ డివిజన్ కార్యదర్శి దాసు అధ్యక్షత వహిస్తారని తెలిపారు. పలువురు ప్రజాసంఘాల నాయకులు ప్రసంగించడంతో పాటు అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య కళాకారులు ప్రదర్శనలు ఇస్తారని పేర్కొన్నారు. ఈ సమావేశంలో గులాం హుస్సేన్, నిమ్మల చిన్న గంగాధర్, షార్, సంజీవ్, నర్సాగౌడ్, నడ్పిఅన్న తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ వార్డ్ కౌన్సిలర్లగా పోటీ చేసేందుకు దరఖాస్తుల స్వీకరణ

### జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్



ఖమ్మం, నేటి శుభోదయ ::: తెలంగాణ రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశానుసారం మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ నుండి మీ మున్సిపాలిటీ పరిధిలో కౌన్సిలర్ల గా పోటీ చేయదలచిన అభ్యర్థుల నుండి దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ తెలిపారు. నేటి నుండి సోమవారం నుండి నాయకులు కార్యకర్తలు మీ మీ సంబంధిత శాసనసభ సభ్యులు(ఎం ఎల్ ఏ) కు, మండల, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుల లకు, జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో తమ దరఖాస్తులను అందించవచ్చని తెలియజేశారు. దరఖాస్తుకు ఎలాంటి రుసుము లేదని ఆసక్తి కలిగిన నాయకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.అదే విధంగా అభ్యర్థుల ఎంపిక పారదర్శకంగా,శాస్త్రీయబద్ధంగా ఉంటుందని తెలిపారు. ఏమైనా సలహాలు సందేహాలు ఉంటే పార్టీ కార్యాలయాన్ని సంప్రదించాలని కోరారు.

# మున్సిపల్ ఎన్నికల్లో 'క్లీన్ స్వీప్' లక్ష్యంగా పనిచేయాలి

### పార్టీ గెలుపే పరమావధిగా అందరూ సమన్వయంతో సాగాలి
### సర్వే ఆధారంగానే అభ్యర్థుల ఎంపిక
### : మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి



ఇల్లందు నేతలతో మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశం

ఖమ్మం, ఇల్లందు , నేటి శుభోదయ ::: రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో ఇల్లందు మున్సిపాలిటీలోని అన్ని వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయడమే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయాలని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం ఖమ్మంలోని తన క్యాంపు కార్యాలయంలో ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్యతో కలిసి మున్సిపల్ ముఖ్య నేతలు, ఆశావహులతో మంత్రి సమావేశం నిర్వహించారు.

**త్వరలోనే ఎన్నికల నగారా**

ఎన్నికల ప్రక్రియ అతి త్వరలోనే ప్రారంభం కానుందని మంత్రి ఈ సందర్భంగా పేర్కొన్నారు. "వచ్చే నెల మధ్య నాటికి ఎన్నికల ప్రక్రియ అంతా పూర్తయ్యే అవకాశం ఉందన్నారు. సమయం తక్కువగా ఉన్నందున పార్టీ శ్రేణులు ఇప్పుడే క్షేత్రస్థాయిలోకి వెళ్లి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులను ప్రజల్లోకి తీసుకెళ్లాలని దిశానిర్దేశం చేశారు.

**పారదర్శకంగా అభ్యర్థుల ఎంపిక**

టికెట్ల కేటాయింపులో పూర్తి పారదర్శకత పాటిస్తామని మంత్రి స్పష్టం చేశారు. ప్రతి వార్డులో ప్రజల ఆమోదం, అభ్యర్థి యోగ్యత ఆధారంగా శాస్త్రీయంగా సర్వే నిర్వహించి, ఆ నివేదికల ప్రకారమే బి-ఫామ్ ఇస్తామని వెల్లడించారు. పార్టీ పట్ల విధేయత, ప్రజలకు సేవ చేయాలనే తపన ఉన్నవారికే ప్రాధాన్యత ఉంటుందని, ఎలాంటి ప్రలోభాలకు తావులేకుండా అర్హులకే సీట్లు దక్కుతాయని భరోసా ఇచ్చారు.

**క్రమశిక్షణే ముఖ్యం,అందరికీ సముచిత స్థానం**

పార్టీ నిర్ణయానికి అందరూ కట్టుబడి ఉండాలని మంత్రి కోరారు. "ఒకే వార్డులో ఎక్కువ మంది అభ్యర్థులు ఉండటం సహజం. కానీ బి-ఫామ్ ఒకరికే దక్కుతుంది. టికెట్ రాని మిత్రులు ఆందోళన చెందవద్దు. పార్టీ కోసం కష్టపడే ప్రతి ఒక్కరినీ గుర్తించి, భవిష్యత్తులో కో-ఆప్షన్ సభ్యులుగా లేదా ప్రభుత్వంలోని ఇతర పదవుల ద్వారా వారి రాజకీయ గౌరవానికి భంగం కలగకుండా చూసే బాధ్యత నాదే" అని హామీ ఇచ్చారు. పార్టీ లైన్ దాటకుండా, ప్రతి ఒక్కరూ అధికారిక అభ్యర్థి గెలుపు కోసం సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

**అభివృద్ధికి నిధుల వెల్లువ**

"ఇల్లందు అభివృద్ధికి ఇప్పటికే కోట్ల రూపాయల నిధులను కేటాయించాం. మున్సిపాలిటీలోని 24 వార్డుల్లో మన అభ్యర్థులను గెలిపిస్తే, భవిష్యత్తులో మరింత భారీగా నిధులు తీసుకువచ్చి ఇల్లందు రూపురేఖలు మారుస్తా" అని మంత్రి వాగ్దానం చేశారు. తనను నమ్ముకున్న కార్యకర్తలను కుటుంబ సభ్యుల్లా కాపాడుకుంటానని, అందరూ కలిసికట్టుగా పనిచేసి పార్టీని బలోపేతం చేయాలని కోరారు.

## నియోజకవర్గ అభివృద్దే ధ్యేయంగా కలిసి పనిచేస్తున్నాం

### ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్



ఏలూరు, నేటి శుభోదయ ::: ప్రజల సంక్షేమం, నియోజకవర్గ అభివృద్దే ధ్యేయంగా ఏలూరు పార్లమెంటు పరిధిలోని కూటమి నాయకులంతా కలిసి పని చేస్తున్నామని ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ పేర్కొన్నారు. ఆదివారం దెందులూరు నియోజకవర్గం జాలిపూడి గ్రామంలో వాటర్ ట్యాంక్, కమ్యూనిటీ హాల్ శంకుస్థాపన, మైక్రో ఫిల్టర్ ప్లాంట్ ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తో కలిసి ఎంపీ పుట్టా మహేష్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజా సేవ పట్ల ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ చిత్తశుద్ధి చూసి తన వంటి యువ నాయకులు ఎంతో నేర్చు కుంటున్నా మన్నారు. సమాజంలోని అన్ని వర్గాల ప్రజలకూ ఉపయోగపడే విధంగా, గ్రామాల అభివృద్దే ధ్యేయంగా అనేక కార్యక్రమాలు చేస్తున్నామని స్పష్టం చేశారు.






అంతకు ముందు జాలిపూడి గ్రామానికి చేరుకున్న ఎంపీకి ఎమ్మెల్యే చింతమనేని, గ్రామ, మండల పార్టీ నాయకులు ఘన స్వాగతం పలికారు. ముందుగా 51 లక్షల వ్యయంతో జలజీవన్ మిషన్ కింద జాలిపూడి గ్రామంలో నిర్మించే వాటర్ ట్యాంక్ కి శంకుస్థాపన, 8 లక్షల వ్యయంతో నిర్మించిన మైక్రో ఫిల్టర్ ప్లాంట్ కు ఎంపీ ప్రారంభోత్సవం చేశారు. అనంతరం అదే గ్రామంలో 30 లక్షల వ్యయంతో నిర్మించబోయే వెలమపేట మల్టీ పర్పస్ హాల్ కు ఎంపీ భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ పుట్టా మహేష్ కుమార్ మాట్లాడుతూ ఎంపీ లాడ్స్ కింద గత ఏడాదిగా అనుమతులు ఇచ్చి, శంకుస్థాపన చేసిన పనులన్నీ త్వరిత గతిన పూర్తి చేసేందుకు ప్రయత్నిస్తున్నామని తెలిపారు. దెందులూరు నియోజక వర్గంలో ఎటువంటి అభివృద్ధి పనులకైనా తన వంతు పూర్తి సహకారం అందిస్తానని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ గ్రామాలలో అన్ని కులాలు, వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం కష్టపడుతున్నామన్నారు.

## వాసవి డైమండ్ వనిత క్లబ్బుల సేవలను విస్తరిస్తాం

### నిరుపేద ఆర్యవైశ్య కుటుంబాలను ఆదుకుంటాం : వనమా విశ్వేశ్వరరావు

### నిరుపేద ఆర్యవైశ్యునికి మోటార్ రిక్షా వితరణ




వైరా, నేటి శుభోదయ ::: స్థానిక ఆర్యవైశ్య కళ్యాణ మండపం నందు వాసవి డైమండ్ క్లబ్, వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో నిరుపేద ఆర్యవైశ్య కుటుంబానికి చెందిన మిట్టపల్లి దామోదర్ అనే వ్యక్తికి అతని జీవనోపాధి కొరకు మోటార్ రిక్షాని అందజేశారు. అనంతరం వర్తక సంఘం అధ్యక్షులు వనమా విశ్వేశ్వరరావు ఆర్యవైశ్య కళ్యాణ మండపం అధ్యక్షులు డాక్టర్ పే రుమాళ్ళ కృష్ణమూర్తి మాట్లాడుతూ వాసవి




డైమండ్, వాసవి వనితా క్లబ్బుల సేవలను సమాజంలో మరింత విస్తృత పరుస్తామని వెల్లడించారు. పేద నిరుపేద ఆర్యవైశ్య కుటుంబాలను ఆదుకోవటమే క్లబ్బుల ముఖ్య ఉద్దేశమని వారన్నారు. గతంలో కూడా అనేక సేవా కార్యక్రమాలు చేపట్టామని అదే స్ఫూర్తితో నూతన వాసవి క్లబ్బుల అధ్యక్షులు మరింత సేవలకు ముందుకొచ్చి ప్రతి ఒక్క నిరుపేద ఆర్యవైశ్య కుటుంబాలను అండగా నిలవాలని వారి కోరారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ మొదటి ఉపాధ్యక్షులు నూకల శ్రీనివాసరావు, వాసవి డైమండ్ క్లబ్ నూతన అధ్యక్షులు నంబూరి శ్రీనివాసరావు, వాసవి వనిత క్లబ్ నూతన అధ్యక్షురాలు మిట్టపల్లి మహాలక్ష్మి, వాసవి వనిత క్లబ్ ప్రధాన కార్యదర్శి రాయల అన్నపూర్ణ, కోశాధికారి మిట్టపల్లి సుధారాణి, సుగ్గల మాధవి, రాయల రోజా, వెచ్చ మంగతాయారు, మౌనిక, ఆర్యవైశ్య మహాసభ వైరా మండల అధ్యక్షులు మిట్టపల్లి కిరణ్ కుమార్, ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షులు కొణతాలపల్లి వెంకట సుజిత్, ఆర్యవైశ్య సంఘ నాయకులు నూకల ప్రసాద్ రావు, కొణతాలపల్లి వెంకట సుబ్బారావు, మిట్టపల్లి వెంకటరమణ, కొల్లా రాంబాబు, వజినేపల్లి రవి, మిట్టపల్లి జగన్మోహనరావు, రంగా సింహాద్రి, మిట్టపల్లి నరసింహారావు, గజ్జల కృష్ణమూర్తి, కొప్పురావూరి శబరినాథ్, గ్రంధి విశ్వేశ్వరరావు, ఉడత శ్రీనివాసరావు, అవినాష్, గజ్జల భాస్కర్, బోనగిరి సతీష్, రఘువీర్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ సదస్సు బ్రోచర్ ఆవిష్కరణ



ఖమ్మం, నేటి శుభోదయ ::: ప్రభుత్వ డిగ్రీ కళాశాల నేలకొండపల్లి భౌతిక శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో నిర్వహించనున్న రెండు రోజుల జాతీయ సదస్సు బ్రోచర్?ను రాష్ట్ర సమాచార, రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదివారం ఖమ్మంలోని క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. "ఎకోస్ ఆఫ్ ది పాస్ట్, బీమ్స్ ఆఫ్ లైట్: ఎక్స్ ప్లోరింగ్ ది సైంటిఫిక్ పినామినా బిహైండ్ తెలంగాణ ఆర్కిటెక్చర్"అనే అంశంపై ఈ జాతీయ సదస్సు మార్చి 6,7 తేదీల్లో నేలకొండపల్లి డిగ్రీ కళాశాల ప్రాంగణంలో జరగనుంది. ఈ సదస్సులో వివిధ విశ్వవిద్యాలయాలు, కళాశాలలు, ప్రభుత్వ సంస్థల నుంచి ప్రముఖులు ముఖ్య అతిథులు, వక్తలుగా పాల్గొని పత్ర సమర్పణ చేయనున్నారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆలేటి పరంజ్యోతి, అకాడమిక్ కోఆర్డినేటర్, సదస్సు సంచాలకులు డాక్టర్ ఎన్. శ్రీనివాసరావు, ఐక్యుఏసి కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్. రమేష్, టాస్క్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్.నారాయణస్వామి, కళాశాల పూర్వ వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్. మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని శవాన్ని పోస్టుమార్టంకు తరలించిన అన్నం శ్రీనివాసరావు



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం జిఆర్పి పోలీస్ పరిధిలో సారధి నగర్ వద్ద రైలు పట్టాల వద్ద గుర్తు తెలియని వృద్ధుడు రైలు ఢీకొని మృతి చెందారు. మృతుడి వద్ద ఎలాంటి ఆధారాలు లభించలేదు. జిఆర్పి హెడ్ కానిస్టేబుల్ సత్యనారాయణ రెడ్డి, ఆర్పిఎఫ్ సిబ్బంది సమాచారం మేరకు ఖమ్మం నగరానికి చెందిన అన్నం ఫౌండేషన్ ఘటనా స్థలం వద్దకు చేరుకొని పోలీసుల సమక్షంలో మృతదేహాన్ని ఖమ్మం ప్రభుత్వ వైద్యశాల మార్చరికి తరలించిన అన్నం ఫౌండేషన్ నిర్వాహకులు. ఈ కార్యక్రమంలో అన్నం ఫౌండేషన్ చైర్మన్ అన్నం శ్రీనివాసరావు పాటు సిబ్బంది పాల్గొన్నారు.

## మానవ సమాజ వికాసానికి విలువైన వనరు విద్య

### సోషలిస్టు సమాజం ద్వారానే విద్య సామాజికీకరణ
### పి.డి.ఎస్.యు. తెలంగాణ రాష్ట్ర 23వ మహాసభలో
### ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ కొండా నాగేశ్వరరావు




ఖమ్మం, నేటి శుభోదయ ::: దేశంలో కుల,మత, ఆర్థిక తారతమ్య భేదాలు లేకుండా మానవ సమాజ వికాసానికి విలువైన వనరుగా విద్య ఉపయోగపడాలని, అలాంటి విద్య సోషలిస్టు సమాజం ద్వారా మాత్రమే సాధ్యమని ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ కొండా నాగేశ్వరరావు అన్నారు. ఆదివారం ఖమ్మం జిల్లా కేంద్రంలోని రామ నర్సయ్య విజ్ఞాన కేంద్రంలో ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి.డి.ఎస్.యు) తెలంగాణ రాష్ట్ర 23వ మహాసభలు మూడవరోజు కొనసాగాయి. ఈ సందర్భంగా జరిగిన విద్య గోష్టి లో "విద్యారంగం సంక్షోభం"అనే అంశాన్ని ఓయూ ప్రొఫెసర్ కొండా నాగేశ్వరరావు, జాతీయ అంతర్జాతీయ పరిస్థితులు-విద్యార్థుల కర్తవ్యాలు" అనే అంశాన్ని సామాజిక వేత్త డి.పాపారావు లు బోధించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు విద్యా ద్వారా ప్రశ్నించే తత్వాన్ని, మానవీయ నైతిక విలువలు పెంపొందించుకోవాలని అన్నారు. విద్యార్థుల విజ్ఞానం సమాజ అవసరాలు నెరవేర్చేదిగా ఉండాలని కోరారు. విద్య రంగంలో ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాల ఫలితంగా సమాజంలో సామాజిక ,ఆర్థిక, అసమానతలు రోజురోజుకు పెరిగిపోతున్నాయని అన్నారు. సమాజం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి దృక్పథం కలిగి ఉండాలని విద్యార్థి, యువతకు పిలుపునిచ్చారు. పాపారావు మాట్లాడుతూ సామ్రాజ్యవాద వ్యతిరేకతను కలిగి ఉండటమే నిజమైన దేశభక్తి అని తెలిపారు. దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం దేశ సార్వభౌమత్వాన్ని అమెరికా కు తాకట్టు పెట్టిందని తీవ్రంగా ఆక్షేపించారు. దేరంగా సమస్యలు మొదలుకొని సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటాలను ఉధృతం చేయాల్సిన తరుణం ఆసన్నమైందని అన్నారు. అనంతరం పి.డి.ఎస్.యు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.అనిల్ కార్యదర్శి నివేదికను ప్రవేశపెట్టారు. "ప్రణాళిక -నిబంధనవళి" రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.నరసింహరావు ప్రవేశపెట్టగా మహాసభ ఏకగ్రీవంగా ఆమోదించింది. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు. రాష్ట్ర అధ్యక్షులు కాంపాటి పృథ్వి, ఉపాధ్యక్షులు ఎర్ర అఖిల్ కుమార్, ఎం.నరేందర్, ఎస్. రాకేష్, సహాయ కార్యదర్శులు ఎం.సాయి, కర్క గణేష్, జి.సురేష్, వి.వెంకటేష్, రాష్ట్ర నాయకులు బి.అజయ్, అలవాల నరేష్, ట.లక్ష్మణ్, ఎల్. అనిల్, అంగిడి కుమార్, మునిగేల శివప్రసాద్, అషూర్, వి. కావ్య, దీక్షిత, గుమ్మడి చైతన్య,పి.అనూష, సీతారాం, మధు, అశోక్ తదితరులు పాల్గొన్నారు.



## నాంపల్లి ఫర్నిచర్ మాల్ అగ్నిప్రమాదం అత్యంత విషాదకరం



### మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా
### రెవెన్యూ, హౌసింగ్ అండ్ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

హైదరాబాద్, నేటి శుభోదయ ::: నాంపల్లి స్టేషన్ రోడ్డులోని ఫర్నిచర్ మాల్‌లో శనివారం జరిగిన భారీ అగ్నిప్రమాదం అత్యంత దురదృష్టకరమని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్ అండ్ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. ఈ ఘటనలో ఐదుగురు అమాయకులు ప్రాణాలు కోల్పోవడం తీవ్రంగా కలచి వేసిందన్నారు. ఈ ప్రమాదంలో మృతి చెందిన ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా అందజేస్తామని మంత్రి ప్రకటించారు. ఈ మేరకు హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరి చందనకు తక్షణ చర్యలు తీసుకోవాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అగ్నిమాపక నిబంధనలు, భద్రతా ప్రమాణాలపై కఠినంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను ఆదేశించినట్లు మంత్రి తెలిపారు. ప్రాథమిక విచారణలో షాపు యజమాని నిర్లక్ష్యం వల్లే ఈ అగ్నిప్రమాదం చోటు చేసుకున్నట్లు తేలిందని, సంబంధిత వ్యక్తిని అదుపులోకి తీసుకున్నట్లు వెల్లడించారు. బాధ్యులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని మంత్రి భరోసా ఇచ్చారు. ఈ ఘటనపై పూర్తి స్థాయి దర్యాప్తు జరిపి, ఇలాంటి ప్రమాదాలు జరగకుండా కఠిన నియంత్రణ చర్యలు అమలు చేస్తామని తెలిపారు.

# ప్రియుడు దక్కలేదన్న కక్షతో హెచ్‌ఐవీ ఇంజెక్షన్

### డాక్టర్ భార్యపై ప్రాణాంతక దాడి చేసిన నర్సు
### కర్నూలులో సభ్య సమాజాన్ని షాక్‌కు గురిచేసిన ఘటన



కర్నూలు, నేటి శుభోదయ ::: సినిమా కథను తలపించే ఓ భయానక ఘటన కర్నూలు జిల్లాలో చోటుచేసుకుంది. తెలంగాణ రాష్ట్రం ఇల్లెందులో జరిగిన యథార్థ సంఘటన ఆధారంగా తెరకెక్కిన 'రాజు వెడ్స్ రాంబాయి' సినిమాలో చూపినట్లే, ప్రేమలో విఫలమైన ఓ మహిళ అసూయతో మరో మహిళ ప్రాణాలపైకి తెచ్చింది. అయితే సినిమాలో తండ్రి పాత్రలో జరిగిన ఘోరం ఇక్కడ ఓ నర్సు చేతుల మీదుగా జరగడం గమనార్హం. కర్నూలు జిల్లా మూడో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ నెల 9వ తేదీన మధ్యాహ్నం ఓ మహిళా డాక్టర్ స్కూటీపై ఇంటికి వెళ్తుండగా గుర్తు తెలియని వ్యక్తులు మోటార్ సైకిల్‌తో ఢీకొట్టారు. ఆమె కింద పడగానే అక్కడే ఉన్న ముగ్గురు మహిళలు, ఓ వ్యక్తి సాయం చేస్తున్నట్లు నటిస్తూ ఆటో ఎక్కిస్తామని చెప్పారు. అదే సమయంలో ఆ మహిళా డాక్టర్‌కు ఓ ఇంజెక్షన్ చేశారు. బాధితురాలు గట్టిగా కేకలు వేయడంతో నిందితులు అక్కడి నుంచి పరారయ్యారు. వెంటనే బాధిత వైద్యురాలు తన భర్తకు సమాచారం ఇచ్చి, తనపై విష ప్రయోగం జరిగిందని అనుమానంతో పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసిన పోలీసులు సీసీ కెమెరాలు, సెల్‌టవర్ లొకేషన్ ఆధారంగా దర్యాప్తు చేపట్టారు. ఘటన సమయంలో నలుగురు వ్యక్తులు అక్కడ ఉన్నట్లు గుర్తించి వారిని అదుపులోకి తీసుకున్నారు. పోలీసుల విచారణలో విస్తుపోయే నిజాలు వెలుగులోకి వచ్చాయి. నిందితుల్లో బీచుపల్లి బోయ వసుంధర అలియాస్ వేదవతి (కర్నూలు) ప్రభుత్వ ఆసుపత్రిలో నర్సుగా పనిచేస్తోంది. ఆమె గతంలో ఓ డాక్టర్‌ను ప్రేమించింది. అయితే ఆ డాక్టర్ ఆమెను కాకుండా మరో మహిళా డాక్టర్‌ను వివాహం చేసుకున్నాడు. దీంతో ప్రియుడు దక్కలేదన్న కక్షతో వసుంధర ఆ డాక్టర్ భార్యపై తీవ్ర ద్వేషం పెంచుకుంది. ఈ క్రమంలో ఆమె బాధిత వైద్యురాలికి హెచ్‌ఐవీ సోకేలా ఇంజెక్షన్ చేయాలని పథకం రచించింది. ఇందుకు కొంగె జ్యోతి (ఆదోని), భూమా జశ్వంత్, భూమా శృతి (మంత్రాలయం)ల సహకారం తీసుకుంది. ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న హెచ్‌ఐవీ బాధితుల నుంచి ఇతర నర్సుల సహాయంతో హెచ్‌ఐవీ వైరస్‌తో కూడిన రక్తాన్ని సేకరించి, దాన్ని ఇంజెక్షన్ రూపంలో బాధిత మహిళా డాక్టర్‌కు ఎక్కించినట్లు పోలీసులు వెల్లడించారు. ఈ కేసులో నలుగురు నిందితులను అరెస్టు చేసినట్లు కర్నూలు డీఎస్పీ బాబు ప్రసాద్ శనివారం సాయంత్రం విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ ఘటన సభ్య సమాజాన్ని తీవ్రంగా కలచివేసిందని, ఇలాంటి నేరాలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని పోలీసులు స్పష్టం చేశారు.

## సైనిక్‌పురిలో క్రిస్మస్ విందు...
## ఐక్యత సందేశం ఇచ్చిన టీపీసీసీ నేత సంజీవ్



నేరేడ్ మెట్, జనవరి 25:**(నేటి శుభోదయ):** సైనిక్‌పురిలోని డిఫెన్స్ కాలనీలో ఉన్న సెయింట్ సెబాస్టియన్ చర్చిలో క్రిస్మస్ విందు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టీపీసీసీ జనరల్ సెక్రటరీ సంజీవ్ ముఖ్య అతిథిగా హాజరై క్రైస్తవ సోదరులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. మతాలకతీతంగా ప్రజలంతా ఐక్యంగా ఉండాలన్నదే క్రిస్మస్ పండుగ అసలైన సందేశమని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా సంజీవ్ మాట్లాడుతూ, శాంతి, ప్రేమ, సేవ అనే విలువలే సమాజాన్ని ముందుకు నడిపిస్తాయని, పండుగలు ప్రజలను దగ్గర చేసే వేదికలుగా మారాలని అన్నారు. ప్రతి పౌరుడి సంక్షేమమే ప్రభుత్వాల లక్ష్యంగా ఉండాలని, అన్ని వర్గాల అభివృద్ధికి రాజకీయ నాయకులు బాధ్యతగా పనిచేయాలన్నారు. ప్రాంతాల్లో శాంతియుత వాతావరణం కొనసాగేందుకు ప్రజల సహకారం ఎంతో అవసరమని ఆయన సూచించారు. కార్యక్రమంలో కాప్రా డివిజన్ వన్ కార్పొరేటర్ స్వర్ణ రాజ్, మాజీ కౌన్సిలర్ ఇంద్ర ప్రియ దర్శని, ఎజెకిల్ బిరుదుగడ్డ, మల్కాజ్‌గిరి బీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ బీకే శ్రీనివాస్, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు కపిల్, ప్రవీణ్ జన్సన్,చర్చి కౌన్సిల్ సభ్యుడు వినోద్ కుమార్ తదితరులు పాల్గొని క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. అతిథులు ఇచ్చిన సందేశాలతో కార్యక్రమం ఆధ్యాత్మికతతో పాటు సామాజిక ఐక్యతను ప్రతిబింబిస్తూ విజయవంతంగా ముగిసింది. విందు కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో స్థానికులు పాల్గొని పరస్పర శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ప్రాంతంలో సోదరభావం, సామరస్యాన్ని మరింత బలపరిచేలా ఈ వేడుక నిలిచిందని నిర్వాహకులు తెలిపారు.

## మిర్చిలో ఈసా మారుతి కంపెనీ విత్తనాలు అద్భుతం
### వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ లచ్చిరాం నాయక్.



ఏన్కూర్, శుభోదయ::: మిర్చిలో ఈసా మారుతి కంపెనీ విత్తనాలు రైతుకు అద్భుతంగా ఉందని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గుగులోత్ లచ్చి రామ్ నాయక్ అన్నారు.



ఏన్కూర్ మండల పరిధిలోని శ్రీరాంపురం తండా గ్రామానికి చెందిన ఆదర్శ రైతు ధారావత్ మంగీలాల్ మిర్చి తోటను కంపెనీ ప్రతినిధులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ....మారుతి కంపెనీ ఇచ్చిన విత్తనములు రైతుకు ఎంతో మేలు కలించిందని ఆయన అన్నారు. మంగీలాల్ రెండు ఎకరాల్లో ఈసా మారుతి విత్తనాల ద్వారా సాగు చేశాడు. మంగీలాల్ ఎకరాకు సుమారు లక్ష రూపాయల పెట్టుబడి పెట్టాడని తెలిపారు. ఎకరాకు 30 నుండి 35 క్వింటాళ్ల దిగుబడి వచ్చే అవకాశం ఉందని ఆయన అన్నారు. దీనికి తోడు ఈ సంవత్సరం మిర్చి కింటాకు 20 నుండి 25 వేలు పలుకుతుందని దీంతో రైతుకు ఎంతో లాభం చేకూరుతుందని అన్నారు. ఆదర్శ రైతును సన్మానించిన వారిలో కంపెనీ ప్రతినిధులు ఆర్ ఎం చంద్రశేఖర్, వెంకటేష్, రాందాస్, మూడ్ చిన్న, రైతులు వీరన్న తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా కల్వ సుజాత జన్మదిన వేడుకలు
### అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే రాందాస్ నాయక్



వైరా, నేటి శుభోదయ ::: వైరా మండల కేంద్రంలో రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాత పుట్టినరోజు వేడుకలను జిల్లా ఆర్యవైశ్య కార్పొరేషన్ ఖమ్మం జిల్లా ఇంచార్జ్ గ్రంథి ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా నిర్వహించారు. అనంతరం వైరాలోని ఆర్టీసీ బస్టాండ్ నందు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమాన్ని స్థానిక శాసనసభ్యులు మాలోతు రాందాస్ నాయక్ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కల్వ సుజాత నిండా నూరేళ్లు నిండు జీవితాన్ని గడిపి మరిన్ని సేవలు అందించాలని ఆకాంక్షించారు. ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో ఆదివారం అన్నదాన కార్యక్రమం చేపట్టటం మంచి కార్యక్రమం అని ఈ సందర్భంగా తెలిపారు. అనంతరం కల్వ సుజాత పుట్టినరోజు సందర్భంగా 10 కేజీల కేక్ కట్ చేసి ఎమ్మెల్యే రాందాస్ నాయక్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టీపీసీసీ కార్యదర్శి కట్ల రంగారావు, కొణిజర్ల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వడ్డే నారాయణ, మాజీ సర్పంచ్ సూరంపల్లి రామారావు, మిట్టపల్లి నాగి, మిట్టపల్లి శ్రీనివాసరావు, వాసవి క్లబ్ వైభవం వైరా అధ్యక్షులు జివివి రవికుమార్, సెక్రటరీ జి చరణ్ కుమార్, ట్రెజరర్ బండారు కృష్ణారావు, జిల్లా అధికారి రాయల నాగేశ్వరరావు, జిల్లా బాధ్యులు తాటికొండ రాము, ఆర్యవైశ్య మహాసభ పొలిటికల్ కమిటీ చైర్మన్ కోటేశ్వరరావు, మైలవరపు శ్రీనివాసరావు, అనుమోలు భాస్కరరావు, అనుమోలు ప్రభాకర్ రావు, అనుమోలు శ్రీనివాసరావు, ఆత్మకూరు శేషగిరిరావు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.



## వినోభా నగర్ వేంకటేశ్వరస్వామి ఆలయంలో ఘనంగా రథ సప్తమి



నేరేడ్ మెట్, జనవరి 25:**(నేటి శుభోదయ):** వినోభా నగర్‌లోని శ్రీ శ్రీదేవి భూదేవి సమేత కల్యాణ వేంకటేశ్వరస్వామి దేవాలయంలో రథ సప్తమి సందర్భంగా శ్రీ సూర్యనారాయణ స్వామికి ప్రత్యేక పూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి అభిషేకం, అర్చనలు, ఆదిత్య హృదయ పారాయణం నిర్వహించడంతో పాటు పాలు పోసే కార్యక్రమాన్ని చేపట్టారు. పండితులు రథ సప్తమి విశిష్టతను వివరిస్తూ,ఆదివారం సూర్యారాధన చేయడం ద్వారా ఆరోగ్యం, దీర్ఘాయుష్షు, ఐశ్వర్యం కలుగుతాయని భక్తులకు వివరించారు. రథ సప్తమి రోజున సూర్యుని ఆరాధించడం వలన పాపక్షయం కలిగి, సకల శుభాలు కలుగుతాయని తెలిపారు. ఈ సందర్భంగా ఆలయంలో భక్తులతో కిటకిటలాడి, భక్తి వాతావరణం నెలకొంది. పుర ప్రముఖులు, ఆలయ కమిటీ సభ్యులు, జీవితకాల సభ్యులు, దాతలు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమాలు ప్రశాంతంగా, ఆధ్యాత్మిక వాతావరణంలో సాగాయని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

## నేరేడ్మెట్ బొడ్రాయి పండుగలో
## ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ప్రత్యేక పూజలు



నేరేడ్ మెట్, జనవరి 25: **(నేటి శుభోదయ):** నేరేడ్మెట్ గ్రామంలో నిర్వహించిన బొడ్రాయి పండుగ ఏకాదశ వార్షికోత్సవానికి మల్కాజ్‌గిరి శాసనసభ్యులు శ్రీ మర్రి రాజశేఖర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై గ్రామ దేవతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామ పెద్దలు, బొడ్రాయి కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను పూర్ణకుంభంతో స్వాగతించి సంప్రదాయబద్ధంగా ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బొడ్రాయి గ్రామానికి రక్షక దేవతగా భావించబడుతుందని, పంటలు పండాలన్నా, ప్రజలు ఆరోగ్యంగా ఉండాలన్నా గ్రామ దేవతల ఆశీస్సులే ఆధారమని అన్నారు. తరతరాలుగా కొనసాగుతున్న ఈ పండుగ గ్రామ ఐక్యతకు, సాంస్కృతిక విలువలకు ప్రతీకగా నిలుస్తోందని పేర్కొన్నారు. గ్రామీణ సంప్రదాయాలు, జానపద ఆచారాలు కాపాడినప్పుడే సమాజంలో పరస్పర గౌరవం, ఐక్యత బలపడుతుందని తెలిపారు. ఇలాంటి ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాల పరిరక్షణకు తనవంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు. బొడ్రాయి పండుగ నిర్వహణకు ఎమ్మెల్యే అందించిన ఆర్థిక సహాయానికి బొడ్రాయి కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మల్కాజ్‌గిరి మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బాలలింగం, బొడ్రాయి కమిటీ సభ్యులు కావలి రమేష్ యాదవ్, ఈశ్వర్ గౌడ్, బళ్లారి అశోక్ ముదిరాజ్, తుపాకుల జనార్ధన్, చాగంటి రాజు గౌడ్, నవీన్, శ్రీనివాస్ యాదవ్, ప్రవీణ్, నందు పాల్గొన్నారు. అలాగే బీఆర్ఎస్ నాయకులు బద్దం పరుశురాం రెడ్డి, జె.ఏ.సి వెంకన్న, హేమంత్ పటేల్, అరుణ్ రావు, గంగాదరి కృష్ణ, గోపాల్, జె.కే సాయి కృష్ణ గౌడ్, బంటి, శ్రీకాంత్ యాదవ్, వాసు, అవినాష్, రాజేష్ గౌడ్, నర్సింగ్ రావు, బాలకృష్ణ, ఉమేష్‌తో పాటు స్థానిక కాలనీవాసులు పెద్ద సంఖ్యలో హాజరై వేడుకలను విజయవంతం చేశారు.



## రథసప్తమి సందర్భంగా సూర్యనారాయణునికి
## ప్రత్యేక పూజలు చేసిన మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే దంపతులు



మల్కాజ్‌గిరి, జనవరి 25: **(నేటి శుభోదయ):** రథసప్తమి మహోత్సవాన్ని పురస్కరించుకుని మల్కాజ్‌గిరి శాసనసభ్యుడు మర్రి రాజశేఖర్ రెడ్డి, ఆయన సతీమణి మమత రథసప్తమి వేడుకల్లో పాల్గొని శ్రీ సూర్యనారాయణ భగవంతుని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆదిత్యునికి అభిషేకాలు, అర్చనలు చేసి ప్రజల శ్రేయస్సు కోసం ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రథసప్తమి రోజున సూర్యారాధన చేయడం ద్వారా ఆరోగ్యం, శాంతి, సమృద్ధి లభిస్తాయని అన్నారు. ప్రజలంతా ఆయురారోగ్యాలతో, సుఖశాంతులతో జీవించాలని ఆకాంక్షిస్తూ స్వామివారి వద్ద ప్రార్థించినట్లు తెలిపారు. సంప్రదాయాలు, ఆచారాలు, ఆధ్యాత్మిక విలువలను కాపాడుకోవడం సమాజానికి అత్యంత అవసరమని, ఇలాంటి ధార్మిక కార్యక్రమాలు ప్రజల మధ్య ఐక్యతను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పాండు యాదవ్, టింకు గౌడ్, రాకేష్, ఆలయ నిర్వాహకులు రవిశంకర్‌తో పాటు పలువురు నాయకులు, భక్తులు పాల్గొన్నారు. ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడగా, కార్యక్రమం ఆధ్యాత్మిక వాతావరణంలో శాంతియుతంగా, ఘనంగా సాగింది.

## చౌలా ఫణి కుమార్‌కు రూ.2 లక్షల వైద్య సహాయం ఎల్‌ఓసీ



మల్కాజ్గిరి, జనవరి 25:**(నేటి శుభోదయ):** గౌతమ్‌నగర్ డివిజన్ పరిధిలోని మిర్జాలగూడకు చెందిన చౌలా ఫణి కుమార్‌కు వైద్య సహాయం నిమిత్తం మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి రూ.2 లక్షల విలువైన ఎల్‌ఓసీని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా కృషి కొనసాగుతుందని తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారానికి తన కార్యాలయం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో స్థానిక బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మేకల రాము యాదవ్, బైరు అనిల్ పాల్గొన్నారు.

## ఎంపీ వద్దిరాజు పుట్టినరోజు ప్రత్యేక సంచిక ఆవిష్కరణ



హైదరాబాద్, నేటి శుభోదయ ::: బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర పుట్టినరోజు సందర్భంగా వసుధైక తెలంగాణ దినపత్రిక ప్రత్యేక సంచికను ప్రచురించింది. ఎంపీ రవిచంద్ర ఈ పత్రిక సంపాదకులు రాయడం రవీందర్ తదితర ప్రముఖులతో కలిసి ప్రత్యేక సంచికను ఆవిష్కరించారు. బంజారాహిల్స్ ఎమ్మెల్యే కాలనీలోని ఎంపీ వద్దిరాజు క్యాంప్ కార్యాలయంలో ఆదివారం జరిగిన ఈ కార్యక్రమంలో గంజి జనార్ధన్ రెడ్డి,బండి సంజీవ్,వనమాల ప్రవీణ్, స్వామి వివేక్ పటేల్ తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు జనార్ధన్ రెడ్డి ఎంపీ రవిచంద్రను శాలువాతో సత్కరించి హృదయపూర్వక పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. వివేక్ పటేల్ పుష్పగుచ్ఛమిచ్చి జన్మదిన శుభాకాంక్షలు చెప్పారు.

## మూడుచింతలపల్లిలో కాంగ్రెస్‌లోకి
## భారీగా చేరిన బీఆర్ఎస్ నాయకులు



శామీర్ పేట, జనవరి 25: **(నేటి శుభోదయ):** మూడుచింతలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని లక్ష్మాపూర్ తాండకు చెందిన పలువురు బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దోసకాయల వెంకటేశం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో దీరవత్ అశోక్, ఉగ్లావత్ బాలు, లేకావత్ వెంకటేశం, లేకావత్ చందన్‌తో పాటు మరో పది మంది నాయకులు కాంగ్రెస్‌లో చేరగా, ఏఎంసీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సిములు యాదవ్, మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు దోసకాయల వెంకటేశం పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా దోసకాయల వెంకటేశం మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై ప్రజలకు నమ్మకం పెరుగుతోందని అన్నారు. జిల్లా ఇంచార్జ్ తోటకూర వజ్రేశ్ యాదవ్ కృషితో మున్సిపాలిటీ అభివృద్ధికి సుమారు రూ.15 కోట్ల నిధులు మంజూరయ్యాయని తెలిపారు. ఇల్లులేని అర్హులైన ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు పథకం ద్వారా దశలవారీగా ఇళ్లు మంజూరు చేయనున్నట్లు పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో ప్రజలను మోసం చేశారని, అందుకే ప్రజలు మార్పు కోరుకుంటున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో భాగస్వాములుగా మారాలనే ఉద్దేశంతో స్వచ్ఛందంగా పార్టీలో చేరుతున్నామని కొత్తగా చేరిన నాయకులు తెలిపారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ చైర్‌పర్సన్ పదవిని కైవసం చేసుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీకాంత్ గౌడ్, రాజేంద్ర ప్రసాద్, లక్ష్మారెడ్డి, బస్వారెడ్డి, జగ్రిపోతుల నర్సిములు, బాల్‌రాజ్, బాబు, గణేష్, కటికల గోపి, రత్నాల మహేష్, జయాల పాండు, యాదగిరి, సంతోష్ గౌడ్, లక్ష్మణ్, ప్రవీణ్ రెడ్డి, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## సకల ప్రాణికోటికి శక్తినిచ్చే ప్రత్యక్ష దైవం సూర్యుడు



ఖమ్మం, నేటి శుభోదయ ::: సకల ప్రాణికోటికి శక్తిని, కాంతిని, ఆరోగ్యాన్ని ఇచ్చే ప్రత్యక్ష దైవం సూర్యభగవానుడని సీనియర్ జర్నలిస్ట్, జ్యోతిష్య పండితులు ఎస్ వి. సూర్యనారాయణ పేర్కొన్నారు. ప్రకృతి లో కంటికి కనిపించే ప్రత్యక్ష దైవమైన సూర్యుడు ఆరోగ్య ప్రదాత అని, సూర్యారాధన చేయటం వల్ల ఆరోగ్య సిద్ధి, సుఖ సంతోషాలు లభిస్తాయని ఆయన తెలిపారు. రథసప్తమి ( మాఘ శుక్ల సప్తమి ) విశిష్టతను సూర్యనారాయణ ఈ పత్రికా ప్రతినిధికి తెలియజేసారు. సూర్యభగవానుడు ఏడు గుర్రాలరథం పై దక్షిణాయనం ముగించి ఉత్తరాయణంలోకి ప్రవేశిస్తూ ప్రపంచానికి వెలుగునిచ్చే పవిత్రదినమైన రథసప్తమినే సూర్యజయంతి గా పిలుస్తారు. ఈ సంవత్సరం రథసప్తమి సూర్యదేవునికి ప్రీతికరమైన ఆదివారం రావటం విశేషం. కశ్యపుడు, అదితి దంపతులకు సూర్యుడు జన్మించాడు. చర్మవ్యాధులు, అనారోగ్యసమస్యలను నివారించే శక్తి సూర్యునికి గలదు. రథసప్తమి నాడు ఏడు జిల్లేడు ఆకులను, రేగుఆకులను తలపై ఉంచుకొని స్నానం చేయటం వలన రోగాలు తగ్గి ఆరోగ్యం వృద్ధి చెందుతుంది. ఈ రోజు సూర్యోదయానికి ముందే నదీస్నానం లేదా ఇంటివద్దే పవిత్రస్నానం చేయటం వల్ల ఏడు జన్మల పాపాలు నశిస్తాయని భక్తుల విశ్వాసం. నవగ్రహాలలో అత్యంత ప్రాముఖ్యతను సంతరించుకున్న సూర్యుడిని ' గ్రహరాజు ' గా పిలుస్తారు. జ్యోతిశాస్త్రం ప్రకారం సూర్యుడు ఆత్మకారకుడు, పితృకారకుడు మరియు అగ్ని తత్వానికి అధిపతి కావటం వల్ల శరీరానికి ఆరోగ్యవంతమగు చర్మం, ఎముకలకు పుష్టినిస్తాడు. సూర్యారాధన వల్ల జాతకంలోని గ్రహదోషాలు తొలిగి సకల శుభాలు కలుగుతాయి. ఈ రోజు సూర్యునికి ప్రీతిపాత్రమైన పాయసం ( క్షీరాన్నం ) నైవేద్యం గా సమర్పిస్తారు. సూర్యారాధన ద్వారా సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందవచ్చు.

## ప్రభుత్వ బాలికల పాఠశాలలో
## జాతీయ ఓటర్ దినోత్సవ కార్యక్రమం ఏర్పాటు
### నిజామాబాద్ జిల్లా రూరల్ ప్రతినిధి ఇంచార్జి భీంగల్ మండలం



(నేటి శుభోదయ) జనవరి 25.: భీంగల్ మండలకేంద్రంలో జాతీయ ఓటర్ దినోత్సవన్ని పురస్కరించుకొని ప్రభుత్వ బాలికల పాఠశాలలో వ్యాసరచన, ఉపన్యాసలు, ముగ్గులు, డ్రాయింగ్ పోటీలు, నిర్వహించారు. విద్యార్థుల్లో ఓటు హక్కుపై అవగాహన పెంపొందించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాలు నిర్వహించినట్లు పాఠశాల ఉపాధ్యాయులు తెలిపారు. ముఖ్య అతిథిగా హాజరైన మండల విద్యాధికారి స్వామి విజేతలకు బహుమతులు అందజేశారు.

# జీవకోటికి వెలుగు ప్రసరింపచేసేది ఆ సూర్య భగవానుడే

## మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి





నంద్యాల, నేటి శుభోదయ ::: నంద్యాల జిల్లా నందికొట్కూరు పట్టణం కోటవీధిలో వెలసిన శ్రీ సూర్యనారాయణ స్వామికీ ఆదివారం రథసప్తమి సందర్భంగా టీడీపీ సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి ప్రత్యేక పూజలు చేసి, స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా బైరెడ్డి రాజశేఖరరెడ్డి మాట్లాడుతూ ఆదివారం రథసప్తమి రావడం ఎంతో విశిష్టమైన, పవిత్రమైన రోజు అన్నారు. ప్రాణకోటి మనుగడ, జీవకోటికి శ్రీ సూర్య భగవానుడే వెలుగు ప్రసరింపచేస్తున్నారని, సూర్యడు కొన్ని నిముషాలు తన కాంతికిరణాలను సమయానికి ప్రసరించకుంటే కొట్లాది జీవరాసులు తమ ఉనికినే కోల్పోతాయని, అంత శక్తి వంతుడు సూర్య నారాయణ స్వామి అన్నారు. ఈ పూజల్లో బైరెడ్డి వెంట నందికొట్కూరు మున్సిపల్ చైర్మన్ దాసి. సుధాకర్ రెడ్డి, పల్లె రఘు రామిరెడ్డి, మురళీధర్ రెడ్డి, టిడిపి నాయకులు సైఫ్ ఖాన్, బంగారు వెంకటేశ్వర్లు, ఆలయ కమిటీ పెద్దలు పాల్గొన్నారు.

# మల్కాజిగిరిలో ఓటు హక్కుపై అవగాహన ర్యాలీ




మల్కాజిగిరి, జనవరి 25: **(నేటి శుభోదయ):** జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని మల్కాజిగిరి ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో భారీ అవగాహన ర్యాలీ నిర్వహించారు. కళాశాల నుంచి నేరేడ్మెట్ ఎక్స్‌రోడ్డు వరకు సాగిన ఈ ర్యాలీలో అధ్యాపకులతో కలిసి సుమారు 1,100 మంది విద్యార్థులు పాల్గొని 'వోట్ ఈజ్ మై వాయిస్, వోట్ ఈజ్ మై రైట్, వోట్ ఫర్ ష్యూర్' అనే నినాదాలతో రహదారులను మారుమోగించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ ఉమాదేవి మాట్లాడుతూ ఓటుతోనే ప్రజాస్వామ్యం నిలబడుతుందని, ప్రతి పౌరుడు తన ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలని సూచించారు. ఓటు ద్వారా సరైన నాయకత్వాన్ని ఎన్నుకునే అవకాశం లభిస్తుందని, ఓటు శక్తిని ఎవరూ తక్కువగా అంచనా వేయలేరని తెలిపారు. స్టూడెంట్ కౌన్సిలర్ డాక్టర్ జి. రాజమౌళి మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరు జాబితాలో తమ పేరు నమోదు చేసుకుని ఎన్నికల్లో తప్పకుండా పాల్గొనాలని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఓటు వ్యవస్థే సమాజ దిశను మార్చే శక్తి కలిగి ఉందని వివరించారు. అధ్యాపకులు విద్యాసాగర్ రెడ్డి, డాక్టర్ గోపీ తదితరులు కూడా ప్రజాస్వామ్య విలువలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అదేవిధంగా పేరెంట్--టీచర్ సమావేశంలో ఇంటర్ బోర్డు ప్రత్యేక అధికారి డాక్టర్ జోష్నా మాట్లాడుతూ విద్యార్థులు ఆసక్తితో చదివి తమ కలలతో పాటు తల్లిదండ్రుల ఆశయాలను సాకారం చేసుకునే దిశగా కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొని ఓటు హక్కు ప్రాధాన్యతపై సందేశాన్ని సమాజానికి చేరవేశారు.

# ప్రభుత్వ పాఠశాలకు సీసీ కెమెరలు విరాళం ఇచ్చిన గ్రామయువకులు



నిజామాబాద్ జిల్లా రూరల్ ప్రతినిధి ఇంచార్జి భీంగల్ మండలం:: (నేటి శుభోదయ)జనవరి 25.: భీంగల్ మండలం గోనుగోప్పల గ్రామంలో గల ప్రభుత్వ పాఠశాలలో గ్రామానికి చెందిన మనోజ్ గౌడ్, అబ్దుల్ రషిదులు స్థానిక ఉన్నత పాఠశాలగా భవించి మూడు సీసీ కెమెరాలను విరాళంగా అందించారు. పాఠశాలలో గతంలో ఏర్పాటు చేసిన కెమెరాలు సరిగ్గా పని చేయకపోవడంతో గ్రామానికి చెందిన మనోజ్ గౌడ్, అబ్దుల్ రషిదులు వెంటనే స్పందించి7000 రూపాయల విలువైన కొత్త సీసీ కెమెరాలను ఇవ్వడం జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, చిదానంద రెడ్డి, దాతలకు కృతజ్ఞతలు తెలిపారు.

# శ్రీ కోదండ రామాలయానికి దూప దీప నైవేద్య పథకం మంజూరు



మంథని/రామగిరి, జనవరి-25 నేటి శుభోదయ: రామగిరి మండలం రత్నాపూర్ గ్రామంలో శ్రీ కోదండ రామాలయంలో దూప దీప నైవేద్య పథకం మంజూరు చేసిన సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబుకు వారి కుటుంబ సభ్యులకి రత్నాపూర్ గ్రామం తరపున శ్రీ కోదండ రామాలయం ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ



రామగిరి మండలం రత్నాపూర్ గ్రామంలో శ్రీ కోదండ రామాలయంలో దూప దీప నైవేద్యం మంజూరు అయిన సందర్భంగా రత్నాపూర్ గ్రామ రామాలయం అర్చకులు కృష్ణయ్యకు రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రొడ్డ బాపు చేతుల మీదుగా మంజూరు పత్రం అందజేశారు .ఈ కార్యక్రమంలో రత్నాపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ధర్మల వెంకటేష్ , మాజీ సర్పంచ్ కెక్కర్ల శ్రీనివాస్ గౌడ్ , వార్డ్ మెంబర్లు కలవేన రవి , కండె లక్ష్మీ - గట్టయ్య , కండె సాహితీ - పోశం , మాజీ వార్డ్ మెంబర్లు కొడారి సది , గ్రామ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు కొండు అంజన్న , మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు కండె పోశం , జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు మట్ట రాజ్ కుమార్ , మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మోత్కూరి అవినాష్ గౌడ్ , మండల యువజన నాయకులు భోగే ప్రకాష్ , మార్కొండ సంతోష్ గౌడ్ , అబ్బ తిరుపతి పటేల్ , కనవేన సదానంద , గుండా అవినాష్ , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## ధరణి హాస్పిటల్ ఉచిత మెడికల్ క్యాంపును సందర్శించిన కంబాల





నేటిశుభోదయ-గోకవరం.: మండల కేంద్రమైనా గోకవరం గ్రామంలోని గుబ్బాలమ్మ ఆలయం సమీప ప్రాంగణంలో గోకవరం విశాల సహకార పరపతి సంఘం చైర్మన్ గాజింగం సత్తిబాబు ఆధ్వర్యంలో, రాజమహేంద్రవరం ధరణి హాస్పిటల్, వారు ఆదివారం నిర్వహించిన ఉచిత మెడికల్ క్యాంపును విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, భారతీయ జనతా పార్టీ నాయకులు కంబాల శ్రీనివాసరావు సందర్శించారు. ఆయనకు హాస్పిటల్ యాజమాన్యం, సిబ్బంది, నిర్వాహకులు పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ధరణి హాస్పిటల్ సేవలను కంబాల శ్రీనివాసరావు కొనియాడారు.



# సంఘం సేవలను విస్తృతం చేయాలి

ఖమ్మం, నేటి శుభోదయ ::: సామాజిక బాధ్యతను మరింత బలోపేతం చేస్తూ, సభ్యులకు ప్రత్యక్షంగా ఉపయోగపడే సేవా కార్యక్రమాలను విస్తృతంగా అమలు చేయాల్సిన అవసరం ఉందని కమ్మ మహాజన సంఘం అధ్యక్షుడు కొల్లు రఘు సత్యనారాయణ, కార్యదర్శి చావా రాము, ఎంఎల్సీ తాతా మధు అన్నారు. కమ్మ మహాజన సంఘం సర్వసభ్య సమావేశం ఆదివారం ఖమ్మం



నగరంలోని స్వర్ణభారతి కల్యాణ మండపంలో జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సంఘం స్థాపన లక్ష్యాలకు అనుగుణంగా సేవా దృక్పథంతో ముందుకు సాగితేనే సమాజంలో మరింత గుర్తింపు లభిస్తుందని పేర్కొన్నారు. ఇప్పటివరకు సంఘం చేపట్టిన విద్య, వైద్య, సామాజిక సహాయ కార్యక్రమాలు సభ్యుల్లో విశ్వాసాన్ని పెంచాయని తెలిపారు. భవిష్యత్తులో సేవలను మరింత విస్తృతం చేయాలంటే సభ్యుల ఐక్యతతో పాటు చురుకైన భాగస్వామ్యం అత్యంత కీలకమని స్పష్టం చేశారు. ప్రత్యేకంగా ఆరోగ్య రంగానికి అధిక ప్రాధాన్యం ఇవ్వాలని, సభ్యుల కోసం క్రమం తప్పకుండా మెడికల్ క్యాంపులు నిర్వహించాలని, ప్రతి సభ్యునికి హెల్త్ కార్డులు అందించి మెరుగైన వైద్య సదుపాయాలు కల్పించాలని సూచించారు.




యువతను సంఘ కార్యకలాపాల్లో చురుకుగా భాగస్వాములుగా చేయాలని, మహిళల పాత్రను మరింత పెంచితే సంఘం మరింత బలోపేతం అవుతుందని పేర్కొన్నారు. సంఘం చేపట్టే సేవా కార్యక్రమాలకు తమ పూర్తి సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు. కార్యదర్శి చావా రాము గత ఏడాది కాలంలో సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమాలపై సభకు సమగ్ర నివేదికను సమర్పించారు. విద్యార్థులకు సహాయ కార్యక్రమాలు, ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు మద్దతు, సామాజిక సమస్యలపై సంఘం స్పందించిన సందర్భాలను వివరించారు. ఈ కార్యక్రమాలకు సభ్యుల నుంచి విశేష స్పందన లభించిందన్నారు. భవిష్యత్తులో ఆరోగ్య రంగానికి ప్రాధాన్యం ఇస్తూ సభ్యుల కోసం క్రమం తప్పకుండా మెడికల్ క్యాంపులు నిర్వహించాలని, ప్రతి సభ్యునికి హెల్త్ కార్డులు అందించాలని సమావేశంలో తీర్మానించారు. అలాగే యువత, మహిళలను సంఘ కార్యకలాపాల్లో మరింత చురుకుగా భాగస్వాములుగా చేయాలని నిర్ణయించారు. సంఘం బలోపేతానికి సభ్యులందరూ ఐక్యంగా, సేవా దృక్పథంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సంఘం ఉపాధ్యక్షులు కర్నాటి రమాదేవి, సహాయ కార్యదర్శి వజ్జా శ్రీనివాసరావు, కోశాధికారి తుళ్లూరి నిర్మలకుమారి, కార్యవర్గ సభ్యులు మోతుకూరి సత్యనారాయణ, నల్లమల ఆనంద్, కోలేటి నవీన్, మేదరమెట్ల స్వరూపరాణి, డాక్టర్ పోతినేని భూమేశ్వరరావు, నంబూరి సత్యనారాయణ ప్రసాద్ తుమ్మలపల్లి నాగేశ్వరరావు, బండి రవికుమార్, తాళ్లూరి మురళీకృష్ణతో పాటు సంఘం పెద్దలు కాటంనేని రమేష్, మందడపు సుధాకర్, కండెపనేని రత్నాకర్, సామినేని హరిప్రసాద్, బండి మాధవరావు, నూతలపాటి నాగేశ్వరరావు, లక్ష్మయ్య, చంద్రశేఖర్, మందపల్లి జనార్దన్, చింతనిప్పు కృష్ణచైతన్య, వైవి, పాపారావు, పోటు శరత్, పొట్ల ప్రభాకర్ తదితరులతో పాటు పెద్ద సంఖ్యలో సభ్యులు హాజరయ్యారు.

# కొయ్యలగూడెం మండలంలోనే నేవీ డిపో

ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ హామీ

కొయ్యలగూడెం ప్రాంతంలోనే నేవీ ఆయుధ డిపో ప్రాజెక్టు ఏర్పాటు చేయాలి

ఎంపీని కలిసి తమ ప్రాంత అభివృద్ధి, ఉద్యోగాల కోసం విజ్ఞప్తి చేసిన యువత

ఏలూరు ఎంపీ కొయ్యలగూడెం పర్యటనకు విశేష స్పందన

హామీలు నెరవేర్చిన తర్వాతే ప్రాజెక్టు మొదలుపెడతామని ఎంపీ హామీ



ఏలూరు, నేటి శుభోదయ ::: ఎన్ని అడ్డంకులు వచ్చినా వాటిని అధిగమించి కొయ్యలగూడెం మండలంలోనే నేవీ ఆయుధాగారం ఏర్పాటు చేస్తామన్నారు ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్. పోలవరం నియోజకవర్గం కొయ్యలగూడెం మండలం ఎర్రంపేట, బయ్యనగూడెం గ్రామాలలో నిర్మించబోయే స్మశాన వాటికలకు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ శనివారం సాయంత్రం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఒక విశేష ఘటన చోటుచేసుకుంది. బోడిగూడెం పంచాయతీ పరిధిలోని గ్రామాలకు చెందిన కొందరు ప్రజలు, యువతీ యువకులు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ను కలిశారు. తమ ప్రాంతానికి నేవీ ఆయుధ డిపో ప్రాజెక్టు తీసుకువచ్చిన ఎంపీకి వారు కృతజ్ఞతలు తెలిపారు. నేవీ ప్రాజెక్టును ఏర్పాటు చేయటం ద్వారా ఇక్కడి యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభిస్తాయని, 90 శాతం మంది ప్రజానీకం ప్రాజెక్టుకు అనుకూలంగానే ఉన్నారని, అవగాహన లేకుండా మాట్లాడే కొద్ది మంది మాటలు పట్టించుకోవద్దని ఎంపీని కోరారు. తనను కలిసిన గ్రామస్థుల నుద్దేశించి మాట్లాడిన ఎంపీ, 2500 కోట్లు ఖర్చుతో ఏర్పాటు చేయనున్న నేవీ ఆయుధ డిపో వల్ల 2000 మందికి ప్రత్యక్షంగా, మరికొన్ని వేలమందికి పరోక్షంగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు వస్తాయని, ఒక సిటీ మాదిరిగా అన్ని రకాల సదుపాయాలతో ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈ ప్రాజెక్టువల్ల ఎవ్వరికీ నష్టం జరగదని, భూములు కోల్పోతున్న రైతులకు ఎకరాకు దాదాపు రూ. 32 లక్షలకు పైన పరిహారం చెల్లిస్తామని, అర్హులైన నిరుద్యోగ యువతకు ప్రాజెక్టు ప్రారంభం ముందే ఉద్యోగ నియామక పత్రాలు అందజేస్తామని హామీ ఇచ్చారు. హామీలన్నీ నెరవేర్చిన తర్వాతే ప్రాజెక్టు మొదలుపెడతామని, డిపోను అడ్డుకోవాలని ఎవరైనా చూస్తే కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. కొంతమంది తప్పుదోవ పట్టించడానికి ప్రయత్నిస్తున్నా, స్థానిక యువత చైతన్యవంతమై నేవీ ఆయుధ డిపో ప్రాజెక్టుకు అనుకూలంగా ముందుకు రావటం పట్ల ఎంపీ పుట్టా మహేష్ కుమార్ సంతోషం వ్యక్తం చేశారు. కొన్ని సంఘాల నేతలు నేవీ ప్రాజెక్టు వ్యతిరేకంగా ఇటీవల మాట్లాడిన నేపథ్యంలో, స్థానిక యువత ప్రాజెక్టు కావాలని డిమాండ్ చేస్తూ ఎంపీని కలవటం ప్రాధాన్యత సంతరించుకుంది. ఎంపీ పర్యటనలో ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు, ఇతర స్థానిక నేతలు పాల్గొన్నారు.

# యాదవులు రాజకీయ శక్తిగా ఎదగాలి

**క్యాలెండర్ ఆవిష్కరణ సభలో మేకల మల్లి బాబు యాదవ్ చిలకల వెంకట నరసయ్య**



ఖమ్మం , నేటి శుభోదయ ::: యాదవులు తమ సాంప్రదాయమైన గొర్రెల పెంపకం వృత్తి తో పాటు హక్కులు సాధించుకోవాలంటే రాజకీయ నిర్ణేత శక్తిగా ఎదగాలని అఖిలభారత యాదవ మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షులు మేకల మల్లిబాబు యాదవ్, జిల్లా అధ్యక్షులు చిలకల వెంకట నరసయ్య, రాష్ట్ర నాయకులు



లోదిగ వెంకన్న,దుబాకుల శ్రీనివాస్ యాదవ్ పిలుపునిచ్చారు. చిత్తారు శ్రీహరి అఖిల భారత యాదవ మహాసభ జిల్లా కార్యాలయంలో యాదవ సంఘం నాయకులు ఆదివారం క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గత సర్పంచ్ ఎన్నికలలో గణనీయంగా గెలిచినప్పటికీ, జనాభాపరంగా ఇంకా మెరుగైన స్థితిలో గెలవాల్సి ఉందని, రాబోయే స్థానిక, మున్సిపల్ ఎన్నికలలో రాజకీయాలు వర్గాలకతీతంగా బీసీ ఎస్సీ ఎస్టీలు సహకారంతో యాదవులు ఐకమత్యంతో ప్రధాన పాత్ర వహించాలని పిలుపునిచ్చారు. యాదవ ప్రముఖులు మాట్లాడుతూ బీసీ వర్గాలలో యాదవులు సంఖ్యాపరంగా ఎక్కువగా ఉన్నప్పటికీ, రాజకీయంగా ఎదగలేకపోతున్నామని, అందుకే గొర్రెల వృత్తి తో పాటు విద్యకు ప్రాధాన్యత ఇవ్వాలని, సూచించారు.

## మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా యాదవులకు

ప్రతి కుటుంబానికి రెండు లక్షల రూపాయలు రుణం మంజూరు చేయాలని, ఇతర కుల సంఘాల మాదిరిగా ప్రమాదవశాత్తు మరణించిన గొర్రెల సంఘం సభ్యులకు ఎక్స్రేషియా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ చేతుల నాగేశ్వరరావు, పొదిల సతీష్, పొదిలి తిరుపతిరావు, కనక బండి విజయలక్ష్మి, రాగం కోటేశ్వరరావు, సత్తి వెంకన్న, తోడేటి లింగరాజు, మురిమేకల కోటయ్య, వాకధాని కోటేశ్వరరావు, చిత్తారు సిద్దు, బొల్లి కొమరయ్య, చల్ల వెంకటేష్, వాగదాని రాజు, రాగం బాబురావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యంలో ఓటు బలమైన ఆయుధం....

పెద్దపల్లి ఆర్డిఓ బి.గంగయ్య

నా భారత దేశం - నా ఓటు అనే థీమ్ తో ఓటర్ దినోత్సవం

ప్రతి ఓటరు తన ఓటింగ్ హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలి

**జాతీయ ఓటరు దినోత్సవం వేడుకలో పాల్గొన్న పెద్దపల్లి ఆర్డిఓ**




మంథని/పెద్దపల్లి, జనవరి - 25 నేటి శుభోదయ: ప్రజాస్వామ్య దేశంలో ఓటు మనకు ఉన్న బలమైన ఆయుధమని, దీనిని ఎన్నికల సందర్భంగా పారదర్శకంగా వినియోగించుకొని మంచి పరిపాలన అందించే వారిని ఎన్నుకోవాలని పెద్దపల్లి ఆర్డిఓ బి.గంగయ్య అన్నారు. ఆదివారం పెద్దపల్లి ఆర్డిఓ బి.గంగయ్య సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన జాతీయ ఓటర్ల దినోత్సవం కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రతి ఒక్కరు ఎన్నికల ప్రక్రియలో పాల్గొంటూ నిజాయితీగా నాయకులను ఎన్నుకుంటామని ప్రతిజ్ఞ చేయించారు. పెద్దపల్లి ఆర్డిఓ బి.గంగయ్య మాట్లాడుతూ, ఓటు ప్రాముఖ్యతను మరింత బలోపేతంగా ప్రజల్లోకి తీసుకెళ్లే దిశగా 2011 సంవత్సరం నుంచి జాతీయ ఓటర్ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నామని, మన దేశంలో పారదర్శకంగా, నిష్పక్షపాతంగా ఎన్నికలు జరుగుతాయని , ఎన్నికల సమయంలో



ఎలక్షన్ కమిషన్ పరిధిలో ఉద్యోగులు విధులు నిర్వహిస్తారని, ఎవరు భయపడకుండా ప్రజలు ఓటు హక్కు వినియోగించుకోవాలని అన్నారు. 2026వ సంవత్సరం నా భారత దేశం - నా ఓటు అనే థీమ్ తో ఓటరు దినోత్సవం జరుగుతుందని, మనమంతా ఎన్నికల్లో ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా ఓటు వేయాలని, మన సమస్యలను పరిష్కరించే నాయకులను ఎన్నుకోవాలని తెలిపారు. మన దేశంలో కులం, మతం, ప్రాంతం, వర్గం, భాష, పేదరికం, ధనికులు అనే అంతరం లేకుండా అందరికీ సమానంగా ఓటు హక్కును కల్పించడం జరిగిందని అన్నారు. భారత దేశ భవిష్యత్తు ఖచ్చితంగా ఓటరు చేతిలో ఉంటుందని, ఎన్నికల సమయంలో సక్రమంగా ఓటు హక్కు వినియోగించు కోవాలని ఆర్డిఓ పిలుపునిచ్చారు. అనంతరం పెద్దపల్లి ఆర్డిఓ జిల్లాలో నూతనంగా ఓటు హక్కు పొందిన యువత ను ఓటరుగా నమోదు చేసుకున్నందుకు వారిని అభినందించి ఓటర్ కార్డులు అందజేశారు. సీనియర్ ఓటర్లను ఆర్డిఓ సన్మానించారు.ఈ కార్యక్రమంలో

# మేరా భారత్ మహాన్ ఎక్స్ క్లూజివ్ సర్వీస్ అవార్డ్ అందుకున్న దళిత బహుజన సంక్షేమ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు






నేటి శుభోదయ 25 జనవరి పల్నాడు జిల్లా దుర్గి : పల్నాడు జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం దుర్గి మండలం ముటుకూరు గ్రామానికి చెందిన దళిత బహుజన సంక్షేమ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు మరియు పల్నాడు జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ కుక్కమూడి ప్రసాద్ అలియాస్ (ప్రసాదరావు) కు మేరా భారత్ మహాన్ ఎక్స్ క్లూజివ్ సర్వీస్ అవార్డ్-2026 వచ్చిందని ఆయన పత్రిక విలేకర్లకు ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం మార్కాపురం జిల్లా, మార్కాపురం ప్రెస్ క్లబ్ నందు గ్లోబల్ హెల్ప్ ఫౌండేషన్ ఫౌండర్ మరియు చైర్మన్ గాట్టేముక్కల చెన్నకేశవులు ఆధ్వర్యంలో వివిధ రంగాలలో సేవలు అందించిన వారికి (26 జనవరి 2026) రిపబ్లిక్ డే సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆయనకు ఈ అవార్డు రావడం జరిగిందని, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసినటువంటి హైదరాబాద్ హైకోర్టు చీఫ్ సూపరింటెండెంట్ డాక్టర్ పివిపి అంజని కుమారి,కృష్ణాజిల్లా గుడివాడ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఇ.రమణమ్మ, గ్లోబల్ హెల్ప్ ఫౌండేషన్ ఫౌండర్ మరియు చైర్మన్ గాట్టేముక్కల చెన్నకేశవులు చేతులు మీదుగా ఈ అవార్డు అందుకోవటం జరిగిందని ఆయన తెలియజేశారు. అవార్డుతోపాటు మెమోశీటో, సర్టిఫికెట్ అందజేసి శాలువాలతో ఘనంగా సత్కరించి అభినందించారని తెలిపారు. ఈసందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ గత 18 సంవత్సరములు నుండి సామాజిక కార్యకర్తగా,దళిత బహుజన సంక్షేమ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడుగా,పల్నాడు జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ గా ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ అగ్రవర్ణ పేద ప్రజలకు ఉచితంగా నేను అందిస్తున్నా సేవలను గుర్తించి నాకు ఈ అవార్డు అందజేసినందుకు గొట్టిముక్కల చెన్నకేశవులకు, ఇ.అంజని కుమారికి,జ× రమణమ్మకు కృతజ్ఞతలు తెలియజేశారు. భారత్ మేర మహాన్ ఎక్స్ క్లూజివ్ సర్వీస్ అవార్డ్ రావడం చాలా సంతోషంగా ఉందని,సమాజంలో మరింత ఎక్కువ సేవలు అందించటానికి నాలో ఉత్సాహం కలిగించిందని,బాధ్యతను కూడ పెంచిందని ఆయన అన్నారు. ఈసందర్భంగా అద్వాన్సుగా అందరికీ ఆయన రిపబ్లిక్ డే శుభాకాంక్షలు తెలిపారు. అన్నారు. అందుకున్న అంబేద్కర్ సాహితి సమితి చైర్మన్ దళిత సాహితి వేత్త గ్లోబల్ హెల్ప్ ఫౌండేషన్ ప్రోగ్రాం కన్వీనర్ డా నేలపూడి రామకృష్ణ కవి సుమారు 40 మంది అవార్డు గ్రహీతలు గుడి వాడ ట్రాఫిక్ ఎఅ రమణ మ్మ హై కోర్ట్ ఉద్యోగి అంజాని దేవీ నాగ బాబు తదితరులు



# వైరా మున్సిపాలిటీలో నెలకొన్న ఉత్కంఠకు తెరపడింది

**సిపిఐ(ఎం), బిఆర్ఎస్ పార్టీల మధ్య పొత్తు కుదిరింది**

**వైరా మున్సిపాలిటీలో కలిసి పోటీ చేయనున్న సిపిఐ(ఎం), బిఆర్ఎస్ పార్టీలు**




వైరా, నేటి శుభోదయ ::: వైరా మున్సిపాలిటీ ఎన్నికల గురించి గత కొన్ని రోజులుగా నెలకొన్న ఉత్కంఠకు తెరపడింది. త్వరలో జరగనున్న వైరా మున్సిపాలిటీ ఎన్నికల్లో బిఆర్ఎస్, సిపిఐ(ఎం) పార్టీల పొత్తు ఖరారైంది. రానున్న మున్సిపాలిటీ ఎన్నికలలో వైరా మున్సిపాలిటీలో సిపిఐ(ఎం), బిఆర్ఎస్ పార్టీలు కలిసి పోటీ చేయాలని నిర్ణయానికి వచ్చారు. ఆదివారం జరిగిన చర్చల్లో సిపిఐ(ఎం), బిఆర్ఎస్ పార్టీల మధ్య ఈ మేరకు అవగాహన కుదిరింది. ఆదివారం స్థానిక బోడేపూడి వెంకటేశ్వరరావు భవనంలో సిపిఐ(ఎం), బిఆర్ఎస్ ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. సిపిఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం, జిల్లా కమిటీ సభ్యులు సుంకర సుధాకర్, పట్టణ నాయకులు బొంతు సమత, కొంగర సుధాకర్, బిఆర్ఎస్ జిల్లా నాయకులు కట్టా కృష్ణార్జునరావు, వనమా విశ్వేశ్వరరావు, మండల అధ్యక్షులు బాణాల వెంకటేశ్వరరావు, పట్టణ అధ్యక్షులు మద్దెల రవి ఆధ్వర్యంలో జరిగిన చర్చల్లో వైరా మున్సిపాలిటీలోని 20 వార్డుల్లో బిఆర్ఎస్, సిపిఐ(ఎం) పార్టీలు కలిసి పోటీ చేయాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిపిఐ(ఎం), బిఆర్ఎస్ శ్రేణులు కలిసికట్టుగా ఐక్యంగా సైనికుల్లా పనిచేసి విజయమే లక్ష్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. సిపిఐ(ఎం), బిఆర్ఎస్ పార్టీల మధ్య పొత్తు కుదరడంతో రానున్న వైరా మున్సిపాలిటీ ఎన్నికలు పోటాపోటీగా జరగనున్నాయి. ఈ సమావేశంలో బిఆర్ఎస్ నాయకులు మాదినేని దుర్గాప్రసాద్,కొత్త వెంకటేశ్వరరావు,ఏదునూరి శ్రీను,దొంతబోయిన వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర విద్యాశాఖ అధికారుల ప్రశంసలు పొందిన

**కాంప్లెక్స్ హెచ్ ఎం శైలకుమారి**




ఖమ్మం, సత్తుపల్లి, నేటి శుభోదయ ::: ఫౌండేషన్ లిటరసీ అండ్ న్యూమరసీ (ఎఫ్ ఎల్ ఎన్)అంశంపై శనివారం హైదరాబాదులో టీశాట్ చానల్ లో చర్చలో పాల్గొన్న సత్తుపల్లి స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు ఆర్ శైలకుమారి విద్యాశాఖ కార్యదర్శి యోగితారాణా, స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ నవీన్ నికోలస్ ల ప్రత్యేక ప్రశంసలు అందుకున్నారు. ఇరువురు అధికారులతో పాటు ప్యానెల్ చర్చలో ఖమ్మం జిల్లా నుండి ఏకైక స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలుగా శైలకుమారి పాల్గొన్నారు. క్షేత్రస్థాయిలో పాఠశాలలను పరిశీలిస్తున్నప్పుడు ఎఫ్ ఎల్ ఎన్ అమలులో ఎదురౌతున్న అనుభవాలను సోదాహరణంగా విశ్లేషణ చేస్తూ అధికారులకు వివరించారు. విద్యార్థులకు కలుగుతున్న ప్రయోజనాలు,సమస్యలను వివరిస్తూ వాటికి పరిష్కారాలను కూడా చర్చలో పాల్గొన్న శైలకుమారి వివరించారు. విద్యాశాఖ కార్యదర్శి యోగితారాణా,స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ నవీన్ నికోలస్ స్పందిస్తూ క్షేత్ర స్థాయిలో పాఠశాలలను పర్యవేక్షిస్తూ ఉపాధ్యాయులు




విద్యార్థులతో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మమేకమైనప్పుడే సత్ఫలితాలను విద్యారంగంలో పొందగలమని శైలకుమారిని ప్రశంసించారు. శాలువా జ్ఞాపికలతో అభినందించారు.ఖమ్మం జిల్లా నుండి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయినిగా చర్చలో పాల్గొని అనేక అంశాలను రాష్ట్ర విద్యాశాఖ అధికారుల దృష్టికి తీసుకొని వెళ్ళిన శైలకుమారిని సత్తుపల్లి ఎంఈఓ ఎన్.రాజేశ్వరరావు, మండల పరిధిలో గల కాంప్లెక్స్ హెచెంలు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు శైలకుమారి కి అభినందనలు తెలిపారు.

# ప్రమాదంలో గాయపడిన యువకుడికి కంబాల పదివేలు రూపాయలు ఆర్థిక సహాయం



నేటిశుభోదయ-గోకవరం.: గోకవరం గ్రామానికి చెందిన మండే నూకరత్నం అబ్బాయి సుబ్రహ్మణ్యంకి రోడ్డు ప్రమాదంలో కాలుకు గాయాలైన ఆసుపత్రిలో ఆపరేషన్ చేయించుకున్నాడు. వైద్య ఖర్చుల కోసం సహాయం అందించాలని అతని తల్లి నూకరత్నం విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, భారతీయ జనతా పార్టీ నాయకులు కంబాల శ్రీనివాసరావు వద్దకు వచ్చి కొరింది. స్పందించిన ఆయన పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. అలాగే ప్రతి నెల కుటుంబానికి 15 కిలోల బియ్యం ఉంచితంగా అందిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు, యువత తదితరులు పాల్గొన్నారు.

# దుర్గా లక్ష్మీ దేవిని పరామర్శించిన జ్యోతుల



నేటిశుభోదయ-గోకవరం.: గోకవరం మండలం గుమ్మళ్ళ దొడ్డి గ్రామంలో టిడిపి గ్రామ జనరల్ సెక్రటరీ మరియు పి.ఎం.పి అసోసియేషన్ గోకవరం మండల కన్వీనర్, తూర్పుగోదావరి జిల్లా బీసీ సంఘం అధ్యక్షులు డాక్టర్ పి.చిన్ని భార్య మాజీ వార్డ్ మెంబర్ పి.దుర్గా లక్ష్మీదేవికి యాక్సిడెంట్ అయిన కారణంగా ఆదివారం జగ్గంపేట నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు జ్యోతుల చంటి బాబు తమనుచరులతో పరామర్శించి వార యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో



జగ్గంపేట ఉప సర్పంచ్ బండారు రాజా రాష్ట్ర మాజీ డైరెక్టర్ ఇళ్ల అప్పారావు ,సీనియర్ నాయకులు దొడ్డా విజయ,కంచి లక్ష్మణ్ దొర , బోదిరెడ్డి చక్కరావు,కసిరెడ్డి సతీష్,మాజీ వార్డ్ మెంబర్ గంటి వెంకటేష్ కెల్లాప్రసాద్, గంటి నరసింహారావు , పాల్గొన్నారు.

# గోకవరం ఎల్ఐసి కార్యాలయంలో ఘనంగా ఏజెంట్స్ ప్రొఫెషనల్ ప్రొడక్షన్ డే కార్యక్రమం



నేటిశుభోదయ-గోకవరం. : మండల కేంద్రమైన గోకవరం ఎల్ఐసి కార్యాలయంలో ఎల్ఐసి ఏజెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏజెంట్స్ ప్రొఫెషనల్ ప్రొఫెషన్ డే కార్యక్రమం ఘనంగానిర్వహించారు. ఈ సందర్భంగా ప్రెసిడెంట్, సెక్రెటరీ మాట్లాడుతూ ఏజెంట్ మిత్రులందరికీ ప్రొఫెషనల్ ప్రొడక్షన్ డే శుభాకాంక్షలు తెలిపారు. మన బ్రాంచ్ లో గోకవరం,ఏలేశ్వరం సాటిలైట్ లో ఉన్న సీనియర్ ఏజెంట్స్ మాగంటి సూరిబాబు,పెద్దిరెడ్డి అప్పారావు,పి. శివాజీ,టి.పరదేశి రావు,వాకచర్ల రామకృష్ణ,కె.రామ్మూర్తి లను శాలువతో, పూలమాలతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఎల్ఐసి ఏజెంట్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కే నూకరాజు,సెక్రటరీ నాగారపు నాగరాజు, ట్రెజరర్ పప్పుల వెంకన్న దొర, జాయింట్ సెక్రెటరీ కర్రీ బండి విష్ణుమూర్తి,ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్స్ పైడాడ రాజు,తాటికొండ రాజా,మెప్పెల్లి జయరాజు, జె.కె.పట్నాయక్,అర్జున్ నాయుడు,పి.బేబీ తాతారావు,టి రామారావు, కరిబండి నాగేశ్వరరావు, కట్టుమూరి రామకృష్ణ, సిహెచ్ జివిఎస్ ప్రసాద్ తదితర ఏజంట్లు పాల్గొన్నారు.

# చలో ఢిల్లీ మార్చ్ టు పార్లమెంట్ పోరాటాన్ని జయప్రదం చేయండి

**టిఎస్ యుటిఎఫ్ పిలుపు**




ఖమ్మం, నేటి శుభోదయ ::: ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులను టెట్ నుండి మినహా యించాలని, నూతన ఫెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత ఫెన్షన్ విధానాన్ని అమలు చేయాలని, నూతన జాతీయ విద్యా విధానం 2020 ని రద్దుచేసి శాస్త్రీయ విద్యా విధానాన్ని అమలు చేయాలని, ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులకు శాసనమండలి ఎన్నికలలో ఓటు హక్కు కల్పించాలని, కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగ ఉపాధ్యాయులకు పనికి తగ్గ మినిమమ్ టైమ్ స్కేల్ అందించాలని, పాఠశాలల విలీనం మూసివేతలను ఉపసంహరించుకోవాలని రెగ్యులర్ నియామకాలు చేపట్టాలని, ఉపాధ్యాయులకు బోధనేతర పనులు అప్పగించరాదని , బోధనకే పరిమితం చేయాలని, ఇన్కమ్ టాక్స్ స్లాబ్ రేట్లను సవరించాలనే తదితర డిమాండ్ల పరిష్కారం కోసం జాతీయస్థాయిలో అన్ని సంఘాలు కలిసి ఆల్ ఇండియా జాక్టో గా ఏర్పడి ఫిబ్రవరి-5వ తేదీన పార్లమెంట్ సమావేశాల సందర్భంగా ఛలో ఢిల్లీ మార్చ్ టు పార్లమెంట్ పోరాట కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఉపాధ్యాయులు అత్యధిక సంఖ్యలో హాజరై పోరాటాన్ని జయప్రదం చేయాలని టిఎస్ యుటియఫ్ రాష్ట్ర ఉపాధ్యక్ష, కార్యదర్శులు చావా దుర్గాభవాని, పారుపల్లి నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. జిల్లా అధ్యక్షులు షేక్ రంజాన్ అధ్యక్షతన ఆదివారం జరిగిన జిల్లా ఆఫీస్ బేరర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం వెంటనే సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో దాదాపు అన్ని ఉపాధ్యాయ సంఘాలు చలో ఢిల్లీ మార్చ్ టు పార్లమెంట్ పోరాట కార్యక్రమంలో పాల్గొంటున్నాయని తెలియజేశారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు బుర్రి వెంకన్న, షమీ, కోశాధికారి వల్లంకొండ రాంబాబు, జిల్లా కార్యదర్శులు రాందాస్,నర్సయ్య, సురేష్, నాగేశ్వరరావు, ఉద్దండ్ ,పద్మ , నిర్మలాకుమారి, నాగూర్ వలీ ,కోటేశ్వరరావు, రామకృష్ణ, ఉమామహేశ్వర రెడ్డి, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# మీరంతా మరో మిథాలీ రాజ్ కావాలి

**క్రీడా స్ఫూర్తితో ఆడుతూ ముందుకు సాగండి**

**ఖమ్మం గడ్డపై ఇందిరాగాంధీ సీనియర్ మహిళ టి 20 జాతీయస్థాయి మహిళా క్రికెట్ టోర్నమెంట్ నిర్వహణ అభినందనీయం**

**ఖమ్మం ఎస్ ఆర్ అండ్ బి.జీ.ఎన్. ఆర్. క్రీడా మైదానంలో తమిళనాడు వర్సెస్ ఉత్తరప్రదేశ్ జట్లను టాస్ వేసి పోటీలను ప్రారంభించిన కార్పొరేటర్ మిక్కిలినేని మంజుల నరేందర్**



ఖమ్మం, నేటి శుభోదయ ::: క్రీడా స్ఫూర్తితో ఆడి ముందుకు సాగుతూ మీరంతా మరో మిథాలీ రాజ్ కావాలని కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ మిక్కిలినేని మంజుల నరేందర్ అన్నారు. ఆదివారం ఖమ్మం జిల్లా కేంద్రంలోని ఎస్ ఆర్ అండ్ బి జి ఎన్ ఆర్ ప్రభుత్వ కళాశాల మైదానంలో ఇందిరాగాంధీ సీనియర్ మహిళ టి 20 జాతీయస్థాయి మహిళా క్రికెట్ టోర్నమెంట్ ను నిర్వహించడం



అభినందనీయమని కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ మిక్కిలినేని మంజుల నరేందర్ అన్నారు. క్రీడలలో గెలుపు ఓటములు సహజమని వారన్నారు. తొలుత క్రీడాకారుల పరిచయ వేదిక అనంతరం క్రీడాకారులను ఉద్దేశించి కార్పొరేటర్ మిక్కిలినేని మంజుల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మిక్కిలినేని నరేందర్ మాట్లాడారు. ఖమ్మం జిల్లా ఉద్యమాలు, కళాకారులు, క్రీడాకారులకు నిలయమని, ఖమ్మం జిల్లా చైతన్య వంతమైన జిల్లా అని తమ ప్రభుత్వం క్రీడలకు పెద్దపీట వేస్తూ క్రీడా హబ్ గా తీర్చిదిద్దుతుందని వారన్నారు. ఖమ్మం జిల్లాలో గ్రామీణ స్థాయి క్రీడాకారుల నుంచి మొదలుకొని రాష్ట్రస్థాయి క్రీడాకారులను ప్రోత్సహిస్తూ వారిని వారి క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శింపచేశారని, ఏ డబ్ల్యూ టీ 20 సి ఏ, ఖమ్మం క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్రికెట్ కోచ్, నిర్వాహకులు మహమ్మద్ మతీన్ సారధ్యంలో జాతీయస్థాయి మహిళా క్రికెట్ పోటీలు ఖమ్మం గడ్డపై జరపడం హర్షనీయమని వారన్నారు. పలు రాష్ట్రాల నుంచి క్రికెట్ క్రీడపై ఉన్న మక్కువతో జాతీయస్థాయిలో తమ క్రీడా నైపుణ్యాన్ని చాటుకునేందుకు ఇక్కడి వరకు రావడం సాధారణ విషయం కాదని, ఈ పోటీలలో పాల్గొనే క్రీడాకారులు ఇండియా తరఫున రిప్రజెంట్ చేసే స్థాయికి ఎదగాలని వారు ఆకాంక్షించారు. ఈటోర్నమెంట్ నిర్వహణలో ముందుకు వచ్చిన ప్రతి దాతలకు, రాజస్థాన్ మార్బుల్స్, ఇతర దాతలందరికీ పేరు పేరునా ధన్యవాదాలు తెలుపుతున్నామని వారన్నారు. ఈ క్రికెట్ క్రీడలో ప్రతి ఒక్కరు మరో మిథాలీ రాజ్ కావాలని ఆ దిశగా తమ క్రీడా పటిమను చూపాలని వారు కోరారు.



తొలుత జాతీయ గీతంతో క్రీడ పోటీల నిర్వహణ ప్రారంభం కాగా క్రీడాకారులను వారు పరిచయం చేసుకొని టాస్ వేయగా తమిళనాడు వర్సెస్ ఉత్తరప్రదేశ్ జట్లలో టాస్ గెలిచిన ఉత్తరప్రదేశ్ జట్టు బ్యాటింగ్ ను ఎంచుకుంది. తమిళనాడు జట్టుపై ఉత్తరప్రదేశ్ జట్టు విజయం సాధించింది. నాలుగు కెమెరాలతో డి ఎన్ బి న్యూస్ ఆధ్వర్యంలో ప్రత్యక్ష ప్రసారాలు జరిగాయి. క్రీడాకారులను ఉద్దేశించి ప్రసంగించిన వారిలో సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు నాగుల్ మీరా, కాంగ్రెస్ పార్టీ శ్రీధర్, మహిళా నాయకురాలు సుగుణ, రాజస్థాన్ మార్బుల్స్ అధినేత గుజ్జర్ బావర్ జి, నిర్వాహకులు ఖమ్మం క్రికెట్ అసోసియేషన్ కన్వీనర్ మహమ్మద్ మతిన్, ఆలిండియాటి 20 ఉమెన్ క్రికెట్ అసోసియేషన్ డైరెక్టర్ సందీప్ ఆర్య, కాంగ్రెస్ పార్టీ ముస్లిం మైనారిటీ సీనియర్ నాయకులు చోటేబాబా, ఖమ్మం జిల్లా అధ్యక్షులు సంతోష్ చక్రవర్తి, అఫీషియల్ అంపైర్స్ నైనా, ప్రియా, సంస్కృతి, సయ్యద్ పైసల్ అహ్మద్, సీనియర్ జర్నలిస్టు షేక్ జానీపాషా, టి డ బ్ల్యూ జె ఎ ఫ్ ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు దగ్గుపాటి మాధవ్, ఖమ్మం జిల్లా కెమెరామెన్ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఫయాజ్, గణేష్, ఉపాధ్యక్షులు అర్షద్, కోశాధికారి యూసఫ్, పవన్, యాసిన్ తదితరులు పాల్గొన్నారు.

# సలామన్ రాజుకు నామినేటెడ్ కార్పొరేషన్ పదవి ఇవ్వాలి



మంచిర్యాల జనవరి 25, నేటి శుభోదయ స్టేట్ బ్యూరో: క్రైస్తవ నాయకుడు సలామన్ రాజుకు ప్రభుత్వం నామినేటెడ్ కార్పొరేషన్ పదవి ఇవ్వాలని మంచిర్యాల జిల్లా ఐపిఏయంఆర్ కమిటీ అధ్యక్షుడు యస్.సామ్యేల్ అన్నారు.. క్రైస్తవ సమాజ అభ్యున్నతి కొరకు అనేక జిల్లా లో సేవా కార్యక్రమాలు నిర్వహించారని పేర్కొన్నారు. నామినేట్ పదవి ఇచ్చి క్రైస్తవ సోదరుల అభ్యున్నతకు ప్రభుత్వం తోడ్పడు అందించాలని అన్నారు. ఈ సమావేశంలోసెక్రటరీ.ఏసుదాసు,ట్రెజరర్, జూనియ, వైస్ ప్రెసిడెంట్.ప్రసాద్ కోంద్ర తదితరులు పాల్గొన్నారు...

# మహేష్ కుమార్ గౌడ్ వ్యాఖ్యలు హాస్యాస్పదం

**తెలంగాణ జాగృతి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కప్పాటి పాండురంగారెడ్డి**



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం జనవరి 25:): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండల కేంద్రంలో పాండురంగారెడ్డి మాట్లాడుతూ..తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత కాంగ్రెస్ పార్టీలోకి వస్తానంటే నేను వద్దన్నాను అంటూ పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ చేసిన వ్యాఖ్యలను తెలంగాణ జాగృతి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కప్పాటి పాండురంగారెడ్డి తీవ్రంగా ఖండించారు.ఆదివారం విలేకరులకు అందజేసిన ఒక ప్రకటనలో ఆయన మహేష్ కుమార్ గౌడ్ తీరుపై నిప్పులు చెరిగారు.?ఈ సందర్భంగా పాండురంగారెడ్డి మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆరు గ్యారెంటీలను అమలు చేయలేక, రాష్ట్రంలో నెలకొన్న ఆర్థిక సంక్షోభాన్ని పరిష్కరించలేక కాంగ్రెస్ ప్రభుత్వం దిక్కుతోచని స్థితిలో ఉందన్నారు. ప్రజల్లో పెరుగుతున్న వ్యతిరేకత నుండి దృష్టి మళ్లించడానికే ఇటువంటి అసత్య ప్రచారాలకు తెరలేపారని విమర్శించారు. తెలంగాణ జాగృతి త్వరలో రాజకీయ పార్టీగా అవతరించబోతున్న తరుణంలో, ఆ సంస్థకు వస్తున్న ప్రజాదరణను చూసి భయపడి మహేష్ కుమార్ గౌడ్ సత్యదూరమైన మాటలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. పార్టీని చక్కదిద్దుకోలేక, సొంత నాయకత్వాన్ని సమన్వయం చేయలేక సతమతమవుతున్న పీసీసీ అధ్యక్షుడు, ప్రభుత్వంపై వస్తున్న వ్యతిరేకతను గమనించాలని హితవు పలికారు. బురద జల్లే రాజకీయాలు మానుకొని, ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంపై దృష్టి పెట్టాలని సూచించారు. కాంగ్రెస్ ఉనికి కోసమే ఆరాటం: ప్రజల అభిమానాన్ని కోల్పోయిన కాంగ్రెస్ పార్టీ, తన ఉనికిని కాపాడుకోవడానికి లేనిపోని అబద్ధాలను ప్రచారం చేస్తోందని, ఇలాంటి చౌకబారు విమర్శలను తెలంగాణ ప్రజలు నమ్మరని పాండురంగారెడ్డి స్పష్టం చేశారు. తెలంగాణ జాగృతికి ఉన్న నైతిక బలాన్ని దెబ్బతీయాలని చూస్తే ఊరుకునేది లేదని, ఇకనైనా అర్థరహితమైన వ్యాఖ్యలు మానుకోవాలని ఆయన హెచ్చరించారు. కప్పాటి పాండురంగారెడ్డి, తెలంగాణ జాగృతి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు.

# మల్కీజ్ గూడ యుజిడి నిర్మాణ పనుల ప్రారంభోత్సవం

**గ్రామ సర్పంచి దేరంగుల శంకర్. - ఉప సర్పంచ్ రెడ్డమోని శిరీష.**



ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ)ప్రతినిధి జనవరి 25: యాచారం మండల పరిధిలోని ఆదివారం మల్కీజ్ గూడ గ్రామంలో యు జి డి నిర్మాణ పనులను దేరంగుల శంకర్ సర్పంచ్ రెడ్డమోని శిరీష ఉప సర్పంచ్ వార్డు సభ్యులు ఆలంపల్లి జీవన్, బోడ మధు,మలిగె విక్రం, చీర పద్మ, వరకుప్పల కొండల్, కప్పాటి సువర్ణ,దేరంగుల అఖిల,దేరంగుల నారయ్య, శ్రీ కొలం శ్రీకాంత్ రెడ్డి,గ్రామ ప్రజలు పాల్గొని ఇట్టి యు జి డి నిర్మాణ పని వలన 10వ వార్డులోని ప్రజలకు శాశ్వత పరిష్కారం జరుగుతుందని తెలుపడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు యువకులు పాల్గొన్నారు.

# మల్కాజిగిరిలో ఓటు హక్కుపై అవగాహన ర్యాలీ




నేరేడ్ మెట్, జనవరి 25:**(నేటి శుభోదయ):** జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని మల్కాజిగిరి ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో భారీ అవగాహన ర్యాలీ నిర్వహించారు. కళాశాల నుంచి నేరేడ్మెట్ ఎక్స్?రోడ్డు వరకు సాగిన ఈ ర్యాలీలో అధ్యాపకులతో కలిసి సుమారు 1,100 మంది విద్యార్థులు పాల్గొని 'వోట్ ఈజ్ మై వాయిస్, వోట్ ఈజ్ మై రైట్, వోట్ ఫర్ ష్యూర్' అనే నినాదాలతో రహదారులను మారుమోగించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ ఉమాదేవి మాట్లాడుతూ ఓటుతోనే ప్రజాస్వామ్యం నిలబడుతుందని, ప్రతి పౌరుడు తన ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలని సూచించారు. ఓటు ద్వారా సరైన నాయకత్వాన్ని ఎన్నుకునే అవకాశం లభిస్తుందని, ఓటు శక్తిని ఎవరూ తక్కువగా అంచనా వేయలేరని తెలిపారు. స్టూడెంట్ కౌన్సిలర్ డాక్టర్ జి. రాజమౌళి మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరు జాబితాలో తమ పేరు నమోదు చేసుకుని ఎన్నికల్లో తప్పకుండా పాల్గొనాలని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఓటు వ్యవస్థే సమాజ దిశను మార్చే శక్తి కలిగి ఉందని వివరించారు. అధ్యాపకులు విద్యాసాగర్ రెడ్డి, డాక్టర్ గోపీ తదితరులు కూడా ప్రజాస్వామ్య విలువలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అదేవిధంగా పేరెంట్--టీచర్ సమావేశంలో ఇంటర్ బోర్డు ప్రత్యేక అధికారి డాక్టర్ జోష్నా మాట్లాడుతూ విద్యార్థులు ఆసక్తితో చదివి తమ కలలతో పాటు తల్లిదండ్రుల ఆశయాలను సాకారం చేసుకునే దిశగా కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొని ఓటు హక్కు ప్రాధాన్యతపై సందేశాన్ని సమాజానికి చేరవేశారు.

# మాణిక్యమ్మ గూడా గ్రామంలో స్వచ్ఛభారత్ కార్యక్రమంలో పాల్గొన్న యువకులు



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం జనవరి 25:): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని మాణిక్యమ్మగూడ గ్రామంలో యువకులు మా గ్రామ అభివృద్ధికి మేమే సైనికులమైతాం అంటూ స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది యువకులు ముందుకు వచ్చి గ్రామంలో స్వచ్ఛభారత్ నిర్వహించిన సందర్భంగా గ్రామ సర్పంచ్ పద్మకృష్ణ వారిని అభినందించారు.. ఇలాంటి కార్యక్రమాలు ప్రతి గ్రామంలో చేస్తే గ్రామాభివృద్ధి దేశ అభివృద్ధి అవుతుందని తెలియజేశారు అదేవిధంగా నేడు సెలవు దినం అయినప్పటికీ పంచాయతీ కార్యదర్శి భాస్కర్ యొక్క స్వచ్ఛభారత్ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయడం జరిగింది ప్రత్యేకించి భాస్కర్ కి యువకులకి గ్రామ సర్పంచ్ ధన్యవాదాలు తెలియజేశారు ఈ యొక్క కార్యక్రమంలో సర్పంచ్ తో పాటు ఉపసర్పంచ్ దేవరంపల్లి దయాకర్ రెడ్డి, పిఎసిఎస్ వైస్ చైర్మన్ వెంకటేశ్వర్ రెడ్డి, మరియు వార్డు మెంబర్లు యువకులు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరిగింది

## అంత్యక్రియలకు గ్రామ సర్పంచ్ అరవింద్ నాయక్ ఆర్థిక సహాయం

### ఉప సర్పంచ్ శీను మంతన్ గౌరెల్లి పాలకవర్గం కలిసి.



ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ)ప్రతినిధి జనవరి 25: యాచారం మండలంలోని ఆదివారం మరణించిన మంతన్ గౌరెల్లి గ్రామానికి చెందిన రామావత్ నాజీ ,హార్సల్ ఆకస్మాతుగా మరణించడం జరిగింది.సర్పంచ్ అరవింద్ నాయక్ మాట్లాడుతూ, గ్రామంలో ఇలాంటి ఆర్థిక సహాయాలు అనావైతిగా కొనసాగిస్తున్నాము, ఎవరికి ఆపదొచ్చిన నా గ్రామంలో ఉన్నటువంటి పేద ప్రజలందరికీ కాంగ్రెస్ పార్టీ తరపున గ్రామ సర్పంచ్ ,ఉపసర్పంచ్ మా పాలకవర్గం మా సహాయ శక్తుల ఆర్థిక సాయం అందజేయడం అనేది జరుగుతూనే ఉంది ముందు ముందుగా జరుగుతది అని చెప్పేసి ఆయన అన్నారు.వారి యొక్క కుటుంబ ఆర్థిక ఖర్చుల కోసం గ్రామ సర్పంచ్ అరవింద్ నాయక్ ఉప సర్పంచ్ శ్రీను మధుకర్ నాయక్ ముగ్గురు కలిసి 15000 రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో వార్డ్ నెంబర్ లు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తో కలిసి సింగరేణి సమీక్షకు హాజరైన ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి









ఖమ్మం, కొత్తగూడెం, నేటి శుభోదయ ::: రెండు రోజుల జిల్లా పర్యటనకు వచ్చిన కేంద్ర బొగ్గు, గనుల శాఖల మంత్రి గంగాపురం కిషన్ రెడ్డితో కలిసి ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి సింగరేణి సమీక్ష సమావేశానికి హాజరయ్యారు. ఆదివారం కొత్తగూడెం క్లబ్ లో జరిగిన సింగరేణి అధికారులు, కార్మిక నాయకులతో జరిగిన సమావేశానికి కేంద్ర మంత్రి హాజరుకాగా.. ఖమ్మం ఎంపీ రఘురాంరెడ్డి వెళ్లి మర్యాదపూర్వ కలిసి పుష్పగుచ్చం అందజేశారు. సింగరేణి ఇన్చార్జ్ సీఎండీ కృష్ణ భాస్కర్, తదితర ఉన్నతాధికారులతో కలిసి సలహాలు, సూచనలు స్వీకరించారు.

## ఢిల్లీ చట్టాలు పేదల పొట్టకొడుతున్నాయి: కేఎల్ఆర్

### మన్సాన్ పల్లి చౌరస్తాలో భారీ నిరసన చేపట్టిన కాంగ్రెస్.




( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం జనవరి 25:): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరంలో కేఎల్ఆర్ మాట్లాడుతూ..జాతీయ ఉపాధి హామీ పథకంలో మహాత్మాగాంధీ పేరు తొలగించి... వీబీ జీరామ్ జీ పేరును పెట్టడంపై భారీ నిరసన చేపట్టారు మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి



కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి. మన్సాన్ పల్లి చౌరస్తాలో కాంగ్రెస్ శ్రేణులు చేపట్టిన నిరసన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కేఎల్ఆర్ హాజరయ్యారు. ఈ సందర్భగా కిచ్చెన్న మాట్లాడుతూ... జాతీయ ఉపాధి హామీ పథకానికి నిధులన్నీ కేంద్రమే భరించాలని డిమాండ్ చేశారు.ఉపాధి పని కల్పించే బాధ్యతను గ్రామ సర్పంచ్ లకే అప్పగించాలని కోరారు. ప్రధాని మోడీ సర్కార్ ఢిల్లీలో కూర్చుని చట్టాలు మార్చి.... గ్రామీణ పేదల పొట్టకొట్టడాన్ని తీవ్రంగా ఖండించారు. క్రమంగా జాతీయ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు కేంద్రం కుట్ర చేస్తున్న విషయాన్ని ఇంటింటికీ తెలియజేయాలని లక్ష్మారెడ్డి కోరారు. గాంధీజీ పేరును మళ్లీ ఉపాధి హామీకి కొనసాగించాలని డిమాండ్ చేశారు. ప్రతీ పేదవాడికి పని కల్పించే ఉద్దేశంతో కాంగ్రెస్ ప్రభుత్వం, మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ జాతీయ ఉపాధి హామీ పథకం తెచ్చారని కేఎల్ఆర్ గుర్తు చేశారు. రాష్ట్రాల హక్కులు, సర్పంచుల అధికారాలను తగ్గించే కుయుక్తులకు బీజేపీ పాల్పడుతుందని కిచ్చెన్నగారు ఆరోపించారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ నేతలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## అమ్మపల్లి శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో ఘనంగా స్వామివారి కల్యాణం:ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్





రాజేంద్రనగర్,జనవరి25(నేటి శుభోదయ):రథసప్తమి పర్వదినాన్ని పురస్కరించుకుని నర్కుడ గ్రామంలోని చారిత్రాత్మక అమ్మపల్లి శ్రీ సీతారామ చంద్రస్వామి దేవాలయంలో స్వామివారి కల్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది.ఈ వేడుకకు రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఆలయానికి విచ్చేసిన ఎమ్మెల్యే స్వామివారి కల్యాణోత్సవంలో పాల్గొని,సీతారాముల పవిత్ర కల్యాణాన్ని



భక్తిశ్రద్ధలతో తిలకించారు.అనంతరం ఆలయ గర్భాలయంలోని మూల మూర్తులను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ వేద పండితులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికి,వేద మంత్రోచ్చారణలతో వేద ఆశీర్వచనాలు అందజేశారు.అనంతరం తీర్థ ప్రసాదాలను అందజేసి స్వామివారి శేషవస్త్రాంతో సత్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ..రథసప్తమి వంటి పవిత్రమైన రోజున అమ్మపల్లి రామచంద్రస్వామి కల్యాణాన్ని దర్శించుకోవడం భాగ్యమని,నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో,సుఖసంతోషాలతో ఉండాలని ఆ దేవుడిని ప్రార్థించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు,స్థానిక ప్రజాప్రతినిధులు,పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ఓటు వినియోగించుకోవడం పౌరుడు బాధ్యత




నేటి శుభోదయ - వెలుగోడు, నంద్యాల ప్రతినిధి: వెలుగోడు తహసీల్దార్ శ్రీనివాసులు గౌడ్ ఆధ్వర్యంలో 16వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని ఆదివారం నిర్వహించారు. ఓటర్లకు టి షర్ట్స్ ను పంపిణి చేశారు. ప్రజాస్వామ్య విలువలపై అవగాహన కల్పించారు. ఓటరు చేత ప్రతిజ్ఞ చేయించారు. ఓటు ప్రాముఖ్యతపై వివరించడం, భాగస్వామ్యం చేయడం, చేరిక మరియు అవగాహన కల్పించారు. నూతన ఓటర్లకు గుర్తింపు కార్యక్రమం నిర్వహించబడింది. తహసీల్దార్ మాట్లాడుతూ ప్రతి పౌరుడు తన ఓటు హక్కును బాధ్యతాయుతంగా, నైతికంగా వినియోగించినప్పుడే ప్రజాస్వామ్యం మరింత బలోపేతం అవుతుందని పేర్కొన్నారు. ఈ వేడుకల ద్వారా ప్రజల్లో ఓటు హక్కుపై అవగాహన పెంచడం, ఎన్నికలలో చురుకైన భాగస్వామ్యం కల్పించడం ప్రధాన లక్ష్యంగా పేర్కొన్నారు.




## జర్నలిస్టుల హక్కులు,సంక్షేమం కోసం నిరంతర పోరాటం

### డబ్ల్యూజేఐ ఖమ్మం సన్నాహక సమావేశంలో ఎన్.యస్. రావు

### ఏకగ్రీవంగా ఖమ్మం జిల్లా "అడ్ హాక్ " కమిటీ ఎన్నిక




ఖమ్మం, నేటి శుభోదయ ::: జర్నలిస్టుల సంక్షేమం, హక్కులు, వృత్తిపరమైన గౌరవం కోసం నిరంతరం పోరాడుతోంది 'వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా మాత్రమేనని యూనియన్ రాష్ట్ర కార్యదర్శి ఎన్ ఎస్ రావు అన్నారు. జర్నలిజంలో జాతీయవాద దృక్పథాన్ని, ప్రజాస్వామ్య విలువలను పెంపొందించడంలో యూనియన్ కీలక పాత్ర పోషిస్తోందన్నారు. వృత్తిలో జర్నలిస్టులను ప్రోత్సహిస్తూ ఉత్తమ జర్నలిస్టులకు అవార్డులు ఇవ్వడమే కాకుండా సమస్యల పరిష్కారానికి రాజీ లేని పోరాటం సాగిస్తుందన్నారు. ఆదివారం ఖమ్మంలోని రామాలయం ఫంక్షన్ హాల్లో సీనియర్ జర్నలిస్ట్ ఎంఏ అన్సార్ పాషా అధ్యక్షతన జరిగిన డబ్ల్యూజేఐ సన్నాహక సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. న్యూస్ వెబ్ సైట్లలో పని చేస్తున్న జర్నలిస్టులను వర్కింగ్ జర్నలిస్టులుగా గుర్తించాలని ఆందోళనలు సాగించి, సాధించిన ఘనత తమ సంఘానికే



దక్కుతుందన్నారు. తమ యూనియన్ కోరిక మేరకే, కేంద్రం న్యూస్ వెబ్ సైట్లలో పని చేస్తున్న జర్నలిస్టులను వర్కింగ్ జర్నలిస్టులుగా గుర్తించిందని చెప్పారు. జర్నలిస్టులకు రైల్వే పాసులు ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరిందన్నారు. అలాగే డబ్ల్యూజేఐ జర్నలిస్టుల భద్రతపైకూడా ప్రత్యేక దృష్టి సారిస్తుందని ఎన్ ఎస్.రావు వివరించారు. క్షేత్ర స్థాయిలో పని చేసే విలేకర్లపై జరుగుతున్న దాడులను అరికట్టడంతో పాటు, వారికి రక్షణ కల్పించాల్సిన అవసరం వుందన్నారు. వైద్యులకు తెచ్చినట్లే, విధి నిర్వహణలో ఉన్న జర్నలిస్టులపై దాడి చేస్తే, కఠిన శిక్షలు పడేలా "జర్నలిస్టుల రక్షణ చట్టం" తేవాలని డిమాండ్ చేశారు. కరోనా మహమ్మారి సమయంలో ప్రాణాలకు తెగించి పని చేసిన మీడియా సిబ్బందిని "ఫ్రంట్? లైన్ వారియర్స్"గా గుర్తించాలని పోరాడి, చని పోయిన జర్నలిస్టుల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందేలా చేయడానికి డబ్ల్యూజేఐ కృషి చేస్తుందని తెలిపారు. జర్నలిస్టులకు పెన్షన్, ఆరోగ్య బీమా, ఇతర సంక్షేమ పథకాలను వర్తింప చేయాలని, మీడియా సంస్థల్లో వేతన సిఫార్సులను అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టుల ఇళ్ళ స్థలాల సమస్యను వెంటనే పరిష్కరించాలని, కోర్టు తీర్పులను సాకుగా చూపిస్తూ కాలయాపన చేయొద్దన్నారు. ప్రస్తుత మీడియా రంగం కార్పొరేట్ శక్తుల చేతుల్లోకి వెళ్లడం, కాంట్రాక్ట్ పద్ధతిలో నియామకాలు జరగడం వంటివి జర్నలిస్టులకు పెద్ద సవాలుగా మారాయన్నారు. వీటికి వ్యతిరేకంగా చట్ట పరమైన పోరాటం చేయడంతో పాటు, జర్నలిస్టులకు నైపుణ్య శిక్షణ ఇవ్వడం ద్వారా వారు మారుతున్న కాలానికి అనుగుణంగా ఎదిగేలా డబ్ల్యూజేఐ ప్రణాళికలు సిద్ధం చేస్తోందన్నారు. తమ సంఘం జాతీయ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు పటిష్టమైన నెట్?వర్క్?ను కలిగి వుందని, జర్నలిస్టుల హక్కుల రక్షణ కోసం పోరాడుతున్నారు. నిరంతరం స్థానిక జర్నలిస్టుల సమస్యలను వింటూ, వాటి పరిష్కారానికి యాజమాన్యాలు, ప్రభుత్వాలతో సంప్రదింపులు జరుపుతున్నామని చెప్పారు. యూనియన్ ఎప్పటికప్పుడు ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికలను నిర్వహిస్తూ, పారదర్శకమైన నాయకత్వాన్ని ప్రోత్సహిస్తుందన్నారు. ఇదొక జాతీయ జర్నలిస్టుల కుటుంబమని, ఇది ఎప్పుడూ సభ్యుల ప్రయోజనాలను కాపాడుతుందని, వారి న్యాయమైన హక్కుల కోసం పోరాడుతుందని స్పష్టం చేశారు.

#### జిల్లా కన్వీనర్ గా గంటెల ఆనంద్ ఎన్నిక

అనంతరం ఖమ్మం జిల్లా "అడ్ హాక్" కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా కన్వీనర్ గా సీనియర్ జర్నలిస్టు గంటెల ఆనంద్ ఎన్నికయ్యారు. అలాగే, కో కన్వీనర్లుగా సీనియర్ జర్నలిస్టులు యెన్నబోయిన శ్రీనివాస రావు, ఎంఏ అన్సార్ పాషా, ఎన్. రామకృష్ణ, అమరనేని రామకృష్ణ, నాగరాజు దేవర ఎన్నికయ్యారు. సభ్యులుగా సీనియర్ జర్నలిస్టులు గోగుల నారాయణ రావు, కొమ్మినేని ప్రసాద రావు, కట్టేకోల చిన నరసయ్య, పోటు శ్రీనివాస రావు, జాబిశెట్టి కుటుంబ రావులను ఎన్నుకున్నారు. అలాగే, ఖమ్మం నియోజక వర్గ కన్వీనర్ గా సీనియర్ జర్నలిస్ట్ కే. కళ్యాణ్ చక్రవర్తి ఎన్నికయ్యారు. ఈ సమావేశంలో సీనియర్ జర్నలిస్టులు ఎనిగళ్ళ శ్రీనివాస రావు, బొడ్డుపల్లి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి అక్రమాలపై సిబిఐ, సివిసి విచారణ జరపాలి

### కార్మికుల పొట్ట కొట్టి రాజకీయాలకు నిధులా? సింగరేణిని దివాలా తీయిస్తున్న కాంగ్రెస్ సర్కార్ సింగరేణిలో 2014 నుంచి జరిగిన దోపిడీపై లెక్క తేలాల్సిందే. ప్రధాని మోదీకి లేఖ రాస్తా పొంగులేటి సుధాకర్ రెడ్డి డిమాండ్

హైదరాబాద్, ఖమ్మం, నేటి శుభోదయ ::: సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ (ఎస్?సిసిఎల్)లో జరుగుతున్న భారీ ఆర్థిక అక్రమాలపై సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సిబిఐ), సెంట్రల్ విజిలెన్స్ కమిషన్ (సివిసి) చేత తక్షణమే విచారణ జరిపించాలని బిజెపి జాతీయ నాయకుడు, తమిళనాడు, కర్ణాటక సహ ఇన్చార్జి డాక్టర్ పొంగులేటి సుధాకర్ రెడ్డి డిమాండ్ చేశారు. శనివారం విడుదల చేసిన ఒక పత్రికా ప్రకటనలో వారు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శించారు . ఈ ప్రభుత్వం వ్యవస్థాగత అవినీతిని ప్రోత్సహిస్తోందని, ఈ ప్రభుత్వ రంగ సంస్థను దివాలా తీసే దిశగా నెట్టివేస్తోందని ఆరోపించారు. గత బిఆర్ఎస్ పాలనలో మిగిల్చిన అవినీతి వారసత్వాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగిస్తోందని, దానికి ప్రస్తుతం వారి అసమర్థత, దుష్పరిపాలన తోడయ్యాయని డాక్టర్ రెడ్డి ఆరోపించారు. సత్తుపల్లి, కొత్తగూడెం, ఇల్లందు, మణుగూరు , భూపాలపల్లి వంటి కీలక బొగ్గు గనుల ప్రాంతాల్లో అక్రమాలు యథేచ్ఛగా, ఎటువంటి తనిఖీలు లేకుండా సాగుతున్నాయంటూ ఆయన తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. నిధుల మళ్లింపుపై తీవ్ర ఆరోపణలు చేశారు. యాజమాన్యం తీవ్రమైన ఆర్థిక నష్టాలను సాకుగా చూపిస్తూ కార్మికుల జీతాలు మరియు చట్టబద్ధమైన బకాయిలను నిలిపివేస్తోందని, అదే సమయంలో రాజకీయ సభలు మరియు స్పాన్సర్?షిప్?ల కోసం నిధులను మళ్లిస్తోందని ఆయన ఎత్తిచూపారు. కార్మికుల హక్కుల విషయానికి వస్తే ఆర్థిక ఇబ్బందులను ప్రస్తావించే సంస్థ, రాజకీయ ఖర్చులకు మాత్రం వనరులను ఎలా సమకూర్చుకుంటోందని ప్రశ్నిస్తూ, ఇదొక ద్వంద్వ వైఖరి అని మండిపడ్డారు. సింగరేణిని కాపాడుకోవడం సమిష్టి బాధ్యత అని స్పష్టం చేసిన డాక్టర్ రెడ్డి, బాధితులైన కార్మికుల పక్షాన ఈ విషయాన్ని కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లనున్నట్లు ప్రకటించారు. దీనిపై అధికారికంగా ఫిర్యాదు చేయడానికి ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రికి లేఖ రాయనున్నట్లు తెలిపారు. ముఖ్యంగా, 2014 నుండి ఇప్పటి వరకు జరిగిన అన్ని ఆర్థిక లావాదేవీలపై సివిసి సిబిఐ చేత సమగ్ర విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు. పారదర్శకమైన, స్వతంత్ర దర్యాప్తు ద్వారా మాత్రమే ఈ దోపిడీ తీవ్రతను బయటపెట్టి, ఉద్యోగులకు న్యాయం చేయగలమని ఆయన ఉద్ఘాటించారు.

## ఫ్యూచర్ సిటీ పేరుతో రైతులను మోసం చేయొద్దు ఖబర్దార్

### ఈనెల 27న సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ పర్యటన. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు పి అంజయ్య.




ఇబ్రహీంపట్నం(నేటి శుభోదయ)ప్రతినిధి జనవరి 25: యాచారం మండల పరిధిలోని 4 గ్రామాల రక్షిత కౌలు దార్ల భూములు 1400ఎకరాలు ఫ్యూచర్ సిటీకి తీసుకోవద్దు అని మరోపోరాటానికి సన్నద్ధ మౌతున్న రైతులు.తేది 27-01-2026 న భూములు పరిశీలనకు వస్తున్నా సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్ వేస్లీ.ఈ భూములనే నమ్ముకుని బ్రతుకుతున్న మా భూముల జోలికి వస్తే మా ఉసురు ముడుతుంది ఖబర్దార్ అంటూ ప్రభుత్వాన్ని నీనదించారు. ఆదివారం తాటిపర్తి గ్రామ రక్షిత కౌలుదార్లతో 4గ్రామాల భూ సాధన సమన్వయ కమిటీ కార్యదర్శి జె రాములు అధ్యక్షతన జరిగింది ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పి అంజయ్య మాట్లాడుతూ స్వాతంత్ర్యం రాకముందు నుండి 1400 ఎకరాల భూములు సాగుచేసుకుంటూ అభివృద్ధి చేసి జీవనం కోనసాగిస్తున్న సింగారం తాటిపర్తి కుర్మిద్ద నంది వనపర్తి గ్రామ రైతులు భూ చట్టం వచ్చాక కొంత మంది కి టేనేంట్ సర్టిఫికట్స్ 37ఏ ఇచ్చినారు.మరి కొంత మంది ని రక్షిత కౌలు దార్లు గా నమోదు చేసినారు. రైతులకు అన్నిరకాల హక్కులు ఉన్నప్పటికీ భూ యజమానులు ప్రభుత్వాలు కుమ్మకై రైతులకు పట్టాలు చేయకుండా.భూములను కాపాడుటకోసం ఓంకారేశ్వర దేవాలయం పేరా రికార్డులో నమోదు చేసి మోసం చేసినారు అప్పటినుండి కొన్ని దశాబ్దాలుగా సిస్తులు వసులు చేసి రైతులను నిలువెల్లున ముంచినారు ఎలాగైనా భూములనుండి రైతులను వేలం పాటల ద్వారా వెల్ల గొట్టాలని భూ యజమానులు ఎండోమెంట్ వారు ఎన్నో ప్రయత్నలు చేసిన సందర్భంగా ఎర్రజండా రైతులకు అండగా వుండి వేలం పాటలను దాప దపాలుగా అడ్డుకున్నా సంగతి తెల్సిందే. రైతులకు పట్టాలు చేయాలనీ వ్యవసాయ కార్మిక రైతు సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నాలు నిరాహార దీక్షలు పాదయాత్ర అనేక పోరాటాలు చేసినాము.గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఈ భూములను టీఎస్ ఐఐసికి ఇచ్చి నోటిఫికేష్ ఇచ్చారు . నోటిఫికేషన్ సవాలు చేస్తూ కోర్టును ఆశ్రయించడం జరిగింది రైతులకు అండగా కోర్టులో స్టే వచ్చింది. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు రైతులకు అండగా ఉంటామని వాగ్దానం చేసి అధికారం లోకి వచ్చాక మాట మార్చి. రైతుల నోట్లో మట్టి కొట్టి వారికి చిప్ప చేతికి ఇచ్చి ఫ్యూచర్ సిటీ పేరుతో పారిశ్రామిక వేత్తలకు అప్పచెప్పే ప్రయత్నం చేస్తున్నారు . రైతులు న్యాయ పోరాటానికి ప్రజా పోరాటాలకు పెద్ద ఎత్తున సిద్ధం కావాలని పిలుపు నివ్వడం జరిగింది ఈ కార్యక్రమం లో ఎం సురేష్ బుగ్గరాములు యాదయ్య గణేష్ క్రిష్ణ అంజయ్య పోచయ్య వెంకటయ్య చిన్న యాదయ్య శ్రీరాములు చిన్న పోచయ్య సత్తయ్య శ్రీను శ్రీఖంత్ ముత్యాలు తదితరులు వున్నారు.

## హనుమాన్ వ్యాయామశాల స్థలంలో పార్క్ నిర్మాణానికి కాలనీవాసుల అభ్యంతరం



నేరేడ్ మెట్, జనవరి 25: **(నేటి శుభోదయ):**ఓల్డ్ మల్కాజ్?గిరిలోని హనుమాన్ వ్యాయామశాలకి సంబంధించిన ఖాళీ స్థలంలో పార్క్ నిర్మాణానికి ఇటీవల అధికారులు ఏర్పాట్లు చేయడంతో కాలనీవాసులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ విషయంపై కాలనీవాసులతో సమావేశం నిర్వహించి, జోనల్ కమిషనర్ కార్యాలయానికి అలాగే డిప్యూటీ కమిషనర్?కు వినతిపత్రం అందజేయాలని నిర్ణయం తీసుకున్నారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ నిరుగొండ జగదీష్ గౌడ్ మాట్లాడుతూ, ఈ స్థలం కాలనీలో ఉన్న ఏకైక ఖాళీ ప్రదేశమని, ఇక్కడ పేద కుటుంబాల వివాహాలు నిర్వహించడంతో పాటు పక్కనే ఉన్న హనుమాన్ ఆలయంలో అన్నదాన కార్యక్రమాలు, అయ్యప్ప భక్తుల పూజలు జరుగుతాయని తెలిపారు. ఇలాంటి సామాజిక, ధార్మిక కార్యక్రమాలకు ఉపయోగపడే స్థలంలో పార్క్ నిర్మించడం వల్ల ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతాయని పేర్కొన్నారు. స్థానికులు కూడా తమ అభిప్రాయాలను వెల్లడిస్తూ, ఈ స్థలాన్ని ప్రజా కార్యక్రమాల కోసం కొనసాగించాలని, పార్క్ కోసం ప్రత్యామ్నాయ స్థలం పరిశీలించాలని అధికారులను కోరాలని నిర్ణయించారు. ఈ మేరకు అధికారులకు వినతిపత్రం సమర్పించి సమస్యను శాంతియుతంగా పరిష్కరించుకునే ప్రయత్నం చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో చింతల మల్లేష్ గౌడ్, వాసగోని శ్రీనివాస్ గౌడ్, మహేందర్, చెన్నయ్య గౌడ్, బాబయ్య, నరహరి, సతీష్, శ్రీకాంత్, గన్న, అశోక్, జెమినీ, శ్రీను, వినోద్, మధు, ఎట్టాలు, రాధమ్మ, కళావతి, అశ్విని, భూదేవి తదితర కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జిల్లా ఉత్తమ మార్గదర్శి అవార్డు గ్రహీతగా సుబ్రహ్మణేశ్వరరావు (బుడ్డయ్య)



విస్సన్నపేట : నేటి శుభోదయ(ప్రతినిధి కమలాకర్): తిరువూరు నియోజకవర్గం విస్సన్నపేట మండల నరసాపురం గ్రామ తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత మరియు బ్రాహ్మణ సంఘం రాష్ట్ర అధ్యక్షులు సేవా తత్పురుషులు అందరితో కలివిడిగా చిన్నా పెద్దా తారతమ్యం లేకుండా వ్యవహరించే వ్యక్తి రాష్ట వ్యాప్తంగా అందరికి సుపరిచితులు నరసాపురం గ్రామ నివాసికి తాను చేసిన అనేక సేవలను గుర్తించి దానికి మార్గదర్శికంగా యన్ టి అర్ జిల్లా నుండి ఉత్తమ మార్గదర్శి అవార్డును 26 వ తేదీన జరగబోయే గణతంత్ర దినోత్సవం వేడుకలో జిల్లా కలెక్టర్ చేతులమీదుగా ఈ అవార్డును స్వీకరించనున్నట్లు సమాచారం సుబ్రహ్మణేశ్వరరావు చేసే సేవాకార్యక్రమాలకు ఎన్నో పురస్కారాలు అవార్డ్స్ అందుకోవటానికి అన్ని రకాల అర్హతలు ఉన్నప్పటికీ ఆలస్యం కావటం కాస్త బాధాకరమే అయినప్పటికే అవార్డుల పరంపర కొనసాగాటానికి బాట పడినట్లుగా అభిమానులు చెప్పుకుంటున్నారు ఇకపై సుబ్రహ్మణేశ్వరరావుకి అవార్డులు,పురస్కారాలు ఒక్కొక్కటిగా కొనసాగానున్నాయని అనునయుల నుండి సమాచారం ఈ శుభ వార్త విన్న పలువురు ప్రముఖ పెద్దలు సుబ్రహ్మణేశ్వరరావుకి ప్రశంసలతో వివిధ మధ్యమాల ద్వారా వారి గ్రామం జన సంద్రాన్ని తలయించేలా వారికి అభినందనలు శుభాకాంక్షలు తెలియచేస్తున్నారు

# ఉత్సాహంగా సీఎం కప్ పోటీలు

## మధిరలో మస్తు జోష్ గా పోటీలు





ఖమ్మం, మధిర, నేటి శుభోదయ ::: రెండవ విడత సీఎం కప్ పోటీలో భాగంగా ఆదివారం ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గం లో పలు గ్రామ క్లస్టర్లలో ఉత్సాహంగా క్రీడా పోటీలు జరిగాయి. మధిర నియోజకవర్గం లో మధిర పట్టణం, ఎర్రుపాలెం, చింతకాని మండలం కొదుమూరు కేంద్రాల్లో మొదటి అంచె గ్రామీణ క్లస్టర్ పోటీలు నిర్వహించారు. మధిరలో జరిగిన పోటీలను జిల్లా యువజన సంక్షేమ అధికారి తుంబూరు సునీల్ రెడ్డి, స్థానిక మున్సిపల్ కమిషనర్ సంపత్, తాసిల్దారు రాళ్ల బండి రాంబాబు, ఎంఈఓ ప్రభాకర్, జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి వేంరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మిరియాల రమణ గుప్తా లు ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా క్రీడలు యువజన సంక్షేమ అధికారి సునీల్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ క్రీడా శాఖ ఆధ్వర్యంలో 5అంచల్లో గ్రామీణ మండల అసెంబ్లీ నియోజకవర్గం జిల్లా రాష్ట్రస్థాయిలో తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ పోటీలు నిర్వహిస్తుందని ఇందు కొరకు ఆన్లైన్లో రిజిస్ట్రేషన్ చేసుకున్న క్రీడాకారులను గ్రామీణ క్లస్టర్ స్థాయి నుండి మండల స్థాయి నియోజకవర్గ స్థాయిలో



పోటీలు నిర్వహించాక జిల్లా స్థాయికి ఎంపిక చేస్తామని వివరించారు. జిల్లా స్థాయి పోటీలు అనంతరం వారిని రాష్ట్రస్థాయి జట్టుకు ఎంపిక చేస్తామని, మరియు గ్రామా స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు ప్రతిభ చూపిన క్రీడాకారులను గుర్తించి వారికి ఇంకా మెరుగైన శిక్షణ, సౌకర్యాలు కల్పించి ఒలంపిక్ స్థాయి క్రీడాకారులను తయారుచేయడానికి స్పోర్ట్స్ అథారిటీ అఫ్ తెలంగాణ సిద్ధంగా వున్నదని ఆయన తెలిపారు. జిల్లా వ్యాప్తంగా యువ క్రీడాకారుల్లో మంచి స్పందన లభిస్తుందని, జిల్లా కలెక్టర్, జిల్లా అధికారుల సహకారంతోవారి క్రీడా ప్రతిభను ప్రోత్సహించే విధంగా కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలోస్పోర్ట్స్ అథారిటీ అధికారి రాజ్ వీర్,ప్రజా సంబంధాల అధికారి సురేష్ , ఎస్ జి ఎఫ్ జిల్లా సంయుక్త కార్యదర్శి చిన్ని ఫిసికల్ డైరెక్టర్లు చైతన్య రవి నరసింహారావు సైదులు,స్పోర్ట్స్ అథారిటీ కోచులు గౌస్ దీపక్ శ్రీనివాస్ సోహెల్ నిరీక్షన్, సునీల్ హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

# హామీదులానగర్ మల్లన్న స్వామి ఆలయంలో మల్లికార్జునస్వామి కల్యాణోత్సవంలో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



రాజేంద్రనగర్,జనవరి25(నేటి శుభోదయ): శంషాబాద్ మండలం,హామీదులానగర్ గ్రామ లోని మల్లన్న స్వామి ఆలయంలో మల్లికార్జున స్వామి కల్యాణోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అయన మాట్లాడుతు.గ్రామీణ ప్రాంతంలో జరిగే జాతరలు సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకలని అన్నారు. దేవాలయాల అభివృద్ధికి ఎల్లప్పుడూ సంపూర్ణ సహకారం అందిస్తున్నామని తెలిపారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు స్థానిక ప్రజాప్రతినిధులు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో శంషాబాద్ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్,గణేష్ గుప్తా,దవణాకర్ గౌడ్,ఆలయ కమిటీ సభ్యులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఓటు హక్కు ఎంతో విలువైనది

## 'విజ్ఞాన్' లో జాతీయ ఓటర్ల దినోత్సవం

ఖమ్మం, ఇల్లందు, నేటి శుభోదయ ::: ప్రజాస్వామ్యం లో ఓటు ఎంతో విలువైనదని, 18 సం నిండిన ప్రతీవారు ఓటుహక్కు ను వినియోగించు కోవాలని సీనియర్ జర్నలిస్ట్ ఎస్ వి. సూర్యనారాయణ పేర్కొన్నారు. ఇల్లందు లోని 13వ నెంబర్ బస్తీ లోగల విజ్ఞాన్ విద్యాసంస్థలో జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ' ప్రజాస్వామ్యం లో ఓటుహక్కు ప్రాధాన్యత ' అను అంశం పై నిర్వహించిన సమావేశంలో సూర్యనారాయణ మాట్లాడుతూ ఓటు వేయటం కేవలం హక్కు మాత్రమే కాదని, అది ఒక బాధ్యత అని స్పష్టం చేశారు. ప్రజాస్వామ్యం లో పాలకులను ఎన్నుకొనే అధికారం ప్రజలకు వుంటుందని, ఈ అధికారాన్ని ప్రసాదించే ఆయుధమే ఓటు అని, దేశ భవిష్యత్తు ను నిర్ణయించే ఓటు హక్కుపై ఓటర్లకు అవగాహన కల్పించటానికి జాతీయ ఓటర్ల దినోత్సవం దోహద పడుతుందని అన్నారు. భారత ఎన్నికల సంఘం 1950 జనవరి 25 న ఏర్పాటయిందని, ఈ సందర్భాన్ని పురస్కరించుకొని 2011 నుండి ప్రతీ సంవత్సరం జనవరి 25 ను జాతీయ ఓటర్ల దినోత్సవం జరుపుకోవాలని అప్పటి కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిందని అన్నారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి విద్యాసంస్థ కరెస్పాండెంట్ జి వి. నర్సయ్య మాట్లాడుతూ 18 ఏండ్లు నిండిన ప్రతీ ఒక్కరూ తప్పనిసరిగా ఓటరు గా నమోదు చేసుకొని విధిగా ఆ హక్కును విచక్షణతో వినియోగించుకోవాలని కోరారు. సరైన నాయకుడ్ని ఎన్నుకొంటేనే అభివృద్ధి సాధ్యమని, ఎటువంటి ప్రలోభాలకు లొంగకుండా ఓటుహక్కు ను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అనంతరం ఉపాధ్యాయులచే 'ప్రజాస్వామ్యం పై నిశ్చలమైన విశ్వాసం తో ఎటువంటి ప్రలోభాలకు లోనుకాకుండా తమ ఓటును సరైన నాయకుడ్ని ఎన్నుకొనేందుకు విధిగా ఉపయోగించుకుంటామని' ఓటర్ల ప్రతిజ్ఞ చేయించారు.

# పల్నాడు జిల్లా ఉత్తమ ఎంపీడిఓగా కారంపూడి ఎంపీడిఓ గంట. శ్రీనివాసరెడ్డి

## సోమవారం జిల్లా కలెక్టర్ చేతుల మీదగా అవార్డు అందుకోనున్న ఎంపిడిఓ శ్రీనివాసరెడ్డి



నేటి శుభోదయ 25 జనవరి పల్నాడు జిల్లా కారంపూడి : పల్నాడు జిల్లా ఉత్తమ ఎంపీడిఓ అవార్డు కారంపూడి ఎంపీడిఓ గంట. శ్రీనివాసరెడ్డి కి దక్కింది 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలో జరుగు గణతంత్ర వేడుకల్లో పాల్గొని జిల్లా అధికారుల చేతుల మీదగా అవార్డు అందుకోనున్నారు. మండల అభివృద్ధి విషయంలో సత్ఫలితాలు అందించినందుకు గాను ప్రభుత్వం ఈ అవార్డును అందించనుంది. గంట. శ్రీనివాసరెడ్డి జిల్లా ఉత్తమ అవార్డుకు ఎంపిక అవ్వడం పట్ల మండల సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు మండలంలోని పలు గ్రామాల ప్రజాప్రతినిధులు తదితరులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

# బాపట్ల పట్టణం నరాల శెట్టి వారి పాలెం శ్రీ అష్టలక్ష్మి దేవస్థానం నందు ప్రత్యేక పూజలు లో పాల్గొన్న ఉమ్మడి గుంటూరు జిల్లా మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్



**బాపట్ల నేటి శుభోదయ జనవరి 25 : బాపట్ల పట్టణం నరాలశెట్టి వారి పాలెం శ్రీ అష్టలక్ష్మి దేవస్థానం వార్షికోత్సవం సందర్భంగా శ్రీ అష్టలక్ష్మి అమ్మవారికి ప్రత్యేక పూజలు,నిర్వహించి, హోమగుండం పూజలలో పాల్గొని పూజలు నిర్వహించిన భారతీయ జనతా పార్టీ జాతీయ కౌన్సిల్ సభ్యులు మాజీ ఎమ్మెల్సీ ఎమ్మెల్సీ ప్రభాకర్**

# భూ రికార్డులపై భరోసా కల్పించేలా సర్వేయర్ లు పని చేయాలి

## తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి

## ధరణి అవకతవకలపై రాష్ట్ర వ్యాప్తంగా ఫోరెన్సిక్ ఆడిట్

## విడతల వారీగా భూ సర్వే పూర్తి చేసేందుకు కార్యాచరణ సిద్ధం

## నాంపల్లి అగ్ని ప్రమాదంలో చనిపోయిన బాధితులకు 5 లక్షల రూపాయల పరిహారం

## శిక్షణ పూర్తి చేసుకున్న లైసెన్స్ సర్వేయర్లకు కలెక్టరేట్ లో ధృవీకరణ పత్రాలను అందజేసిన మంత్రి పొంగులేటి



ఖమ్మం, నేటి శుభోదయ ::: భూ రికార్డులపై రైతులకు, భూ యజమానులకు భరోసా కల్పించేలా సర్వేయర్ లు పని చేయాలని రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌరసంబంధాల, గృహ నిర్మాణ శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. మంత్రివర్యులు



ఆదివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అనుదుప్ దురిశెట్టి, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ లతో కలిసి శిక్షణ పూర్తి చేసుకున్న లైసెన్స్ సర్వేయర్లకు ధృవీకరణ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ప్రజల ఆశయాలకు అనుగుణంగా పని చేస్తూ పేద ప్రజల కష్టాలను తొలగించేందుకు ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట ప్రకారం ధరణి వ్యవస్థను బంగాళాఖాతంలో వేసి, రైతులకు చుట్టంగా ఉండే విధంగా అద్భుతమైన భూ భారతి చట్టం ప్రవేశపెట్టామని అన్నారు. భూ భారతి చట్టం నియమ, నిబంధనలు కూడా 90 రోజుల్లో ఏర్పాటు చేశామని అన్నారు. ప్రతి మనిషికి ఆధార్ కార్డు ఉన్న విధంగా భూములకు భూ దార్ ప్రవేశపెడతామని మాట ఇచ్చామని, దీని కోసం అవసరమైన మేర సర్వేయర్ లు అందుబాటులో ఉండే విధంగా వివిధ రాష్ట్రాలలో అధ్యయనం చేసి, అందులో అత్యుత్తమ విధానాన్ని అవలంభించి సర్వేయర్ లను ప్రవేశపెట్టామని అన్నారు. సర్వేయర్ లుగా పనిచేసేందుకు ఆసక్తిగల 10 వేల 120 మంది అభ్యర్థుల నుంచి దరఖాస్తులు స్వీకరించి, మొదటి విడతలో 6500 మందికి అవసరమైన శిక్షణ అందించి జెఎన్టీయూ ద్వారా నిర్వహించిన పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన 3511 మందికి గతంలో లైసెన్స్ లను ముఖ్యమంత్రి చేతుల మీదుగా అందజేశామని అన్నారు. రెండవ విడతలో మిగిలిన అభ్యర్థులకు శిక్షణ అందించి పరీక్షలు పెడితే 2 వేల మంది ఉత్తీర్ణత సాధించారని, నేడు మన ఖమ్మం జిల్లాలో అర్హత సంపాదించిన 47 మంది అభ్యర్థులకు నేడు లైసెన్సులు ధృవీకరణ పత్రాలు అందజేస్తున్నట్లు మంత్రి తెలిపారు. లైసెన్స్ సర్వేయర్ లను మండలాల వారీగా అందుబాటులో ఉన్న భూమి ఆధారంగా అలాట్మెంట్ చేస్తామని అన్నారు. భూములు ఉన్న రైతులకు భరోసా కల్పించే భూ భారతి చట్టం అమలు కోసం సర్వేయర్ లకు ఆధునిక సాంకేతిక వినియోగించేందుకు రోవర్స్ సామాగ్రి పంపిణీ చేస్తున్నామని అన్నారు. నక్షా లేని 5 గ్రామాలలో పైలట్ సర్వే నిర్వహించామని, ఇందులో మన జిల్లాలోని ములుగుమాడు గ్రామం కూడా ఉందని మంత్రి తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా నక్షాలు లేని 413 గ్రామాలలో సర్వే పనులు మొదటి విడత క్రింద చేపట్టనున్నట్లు మంత్రి తెలిపారు. ప్రతి జిల్లా నుంచి 70 రెవెన్యూ గ్రామాలను గుర్తించి లైసెన్స్ సర్వేయర్లు ద్వారా సర్వే చేసేందుకు కార్యాచరణ సిద్ధం చేశామని మంత్రి తెలిపారు. భూ సర్వేను విడతల వారీగా పూర్తి చేసి భూముల మ్యాప్ తో కలిసి భూ దార్ నెంబర్ లను అందించడంలో లైసెన్స్ సర్వేయర్ లు నిష్పక్షపాతంగా ఉపయోగపడతారని అన్నారు. ధరణి వ్యవస్థలో జరిగిన అవకతవకలపై సిద్దిపేట, సిరిసిల్ల జిల్లాలో ఫోరెన్సిక్ ఆడిట్ పైలెట్ ప్రాజెక్టుగా చేపట్టామని, ఈ ఫోరెన్సిక్ ఆడిట్ రాష్ట్ర వ్యాప్తంగా చేపడుతున్నట్లు, పేదలకు ప్రభుత్వానికి చెందాల్సిన ఒక ఇంచు భూమి కూడా అక్రమార్కులకు చెందకుండా చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి తెలిపారు. భూ సమస్యల పరిష్కారం అధికారం కలెక్టర్ కు మాత్రమే పరిమితం చేయకుండా డి సెంట్రలైజ్డ్ ద్వారా చాలా వరకు సమస్యలు నేడు వేగంగా పరిష్కారం అవుతున్నాయి. వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్ ఫీజు అంశంలో భూ భారతి ద్వారా స్కామ్ జరిగినట్లు ప్రజలను తప్పుదోవ పట్టించారని, దీనిపై అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ధరణిలో ఉండే లొసుగులు కారణంగా రిజిస్ట్రేషన్ లో 3 కోట్ల 90 లక్షల వరకు అక్రమాలు జరిగినట్లు గుర్తించామని, సంబంధిత దోషులపై ఎఫ్.ఐ.ఆర్. నమోదు చేసి రెవెన్యూ రికవరీ యాక్ట్ ప్రకారం డబ్బులు వసూలు చేసేందుకు చర్యలు చేపట్టామని భవిష్యత్తులో ఇలాంటి తప్పులు జరగకుండా పటిష్ట చర్యలు తీసుకున్నామని అన్నారు. గత పాలకులు చేసిన తప్పులను మరిచిపోయి నేడు అధికారంలో ఉన్న వారి పై ప్రతిపక్షాలు విమర్శలు చేయడం చూస్తే నవ్వు వస్తుందని అన్నారు. నాంపల్లి ఫర్నిచర్ షాప్ లో జరిగిన అగ్ని ప్రమాదంలో ఇద్దరు పిల్లలు, ముగ్గురు పెద్దలు చనిపోయినట్లు తన దృష్టికి వచ్చిందని, ఆ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియ జేస్తున్నామని, ఆ కుటుంబానికి అండగా ఉండేందుకు చనిపోయిన ప్రతి వ్యక్తికి 5 లక్షలు చొప్పున పరిహారం ప్రభుత్వం తరపున అందిస్తామని మంత్రి తెలిపారు. భవిష్యత్తులో అగ్నిప్రమాదాల నియంత్రణకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టే చర్యలు తీసుకుంటుందని మంత్రి ప్రజలకు హామీ ఇచ్చారు. వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ గత పాలకుల హయాంలో రెవెన్యూ వ్యవస్థను పూర్తి



స్థాయిలో నాశనం చేశారని, మన ప్రజా ప్రభుత్వం విఆర్ఓ, విఆర్ఏ లను మరొకసారి గ్రామ పరిపాలన అధికారులుగా రెవెన్యూ వ్యవస్థలోకి తీసుకొని వచ్చామని, వీరికి అదనంగా లైసెన్స్ సర్వేయర్ లను ప్రవేశ పెట్టామని అన్నారు. సర్వేయర్లుగా సర్టిఫికెట్లు పొందిన ప్రతి ఒక్కరు వారి విధులను పక్కాగా నిర్వహిస్తూ పేద రైతులకు భద్రత కల్పించాలని అన్నారు. అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అంబేద్కర్ జయంతి సందర్భంగా ఏప్రిల్ 14, 2025న భూ భారతి చట్టం అమలులోకి తీసుకొని వచ్చారని తెలిపారు. రికార్డు సమయంలో భూ భారతి చట్టం నియమాలు కూడా రూపొందించారని, సెక్షన్ 9 ప్రకారం సర్వే



సమస్యల పరిష్కారం కోసం భూ దార్ జారీ చేయడం, మ్యాప్ రూపకల్పన పొందుపర్చారని, దీని కోసం మండల సర్వేయర్ ఆధ్వర్యంలో లైసెన్స్ సర్వేయర్ లు పని చేస్తారని అన్నారు. మొదటి విడతగా మన ఖమ్మం జిల్లాకు చెందిన 587 మంది అభ్యర్థులు శిక్షణ ఇవ్వగా ఉత్తీర్ణత సాధించిన 300 మంది సర్వేయర్ లకు లైసెన్సులు అందజేసి మండలాల వారీగా కేటాయింపులు చేశామని, రెండవ విడత పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన మరో 47 మంది సర్వేయర్ లకు లైసెన్సు అందజేయనున్నట్లు తెలిపారు. పైలట్ ప్రాజెక్టు క్రింద నక్షా లేని ములుగు మాడు గ్రామాలలో ఆధునిక సర్వే సామాగ్రి వినియోగిస్తూ సర్వే నిర్వహించామని అన్నారు. అనంతరం 21 మండలాల సర్వేయర్లకు ల్యాప్ టాప్ లు మంజూరు చేయాలని అదనపు కలెక్టర్ మంత్రిని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, డిఆర్ఓ ఏ. పద్మశ్రీ, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ జాయింట్ డైరెక్టర్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్ ఏడి రాజేందర్, ఆర్టీఐ మెంబర్ వెంకన్న, వివి పాలెం సర్పంచ్ కాపా ఆదినారాయణ, తహసీల్దార్లు, లైసెన్స్ సర్వేయర్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బియ్యం దొంగ, మద్యం స్కామ్ దొంగ, భూముల దొంగలు ఖబడ్దార్

## జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, రాష్ట్ర గౌడ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తి

ఉయ్యూరు, జనవరి 25 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ):బియ్యం దొంగ, మద్యం స్కామ్ దొంగ, భూముల దొంగలు కలసి నీతి, నిజాయితీల గురించి మాట్లాడడం దెయ్యాలు వేదాలు వల్లించినట్టు ఉందని, అటువంటి వారిని తరిమి కొట్టాల్సిన బాధ్యత ప్రజలపై ఉందని తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, రాష్ట్ర గౌడ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తి అన్నారు. ఆదివారం పోరంకి లోని పెనమలూరు ఎమ్మెల్యే బోడె ప్రసాద్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాజధానిని కూల్చింది, పోలవరాన్ని ముంచింది మీనాయకుడు మీరు కాదా అని ప్రశ్నించారు. బియ్యం దొంగ పేర్ని నాని నీతులు చెబుతున్నాడని, భూముల దొంగ, కల్తీ మద్యంలో మూడు నెలల పాటు జైలు శిక్ష అనుభవించిన జోగి రమేష్ నీతి మాటలు మాట్లాడడం వారి సిగ్గులేని తనానికి నిదర్శనమని అన్నారు. అధికారంలో ఉండగా ఎన్ని అక్రమాలు అరాచకాలు చేశారో మర్చిపోలేదన్నారు. బి. సి. బిడ్డ అమరనాథ్ గౌడ్ చనిపోతే చూడడానికి సంఘాలు వస్తే ఇక్కడ మీకేమి పని అని భయపెట్టావా లేదాని ప్రశ్నించారు. అమర్నాద్ కుటుంబాన్ని నారా లోకేష్ దత్తత తీసుకున్నాడని పేర్కొన్నారు. పల్నాడులో బోండా ఉమా, బుద్దా వెంకన్నల పై నడిరోడ్డు పై దాడి చేయలేదా, జోగి నీకు మంత్రి పదవి ఇస్తానంటే మా నాయకుడు చంద్రబాబు నాయుడు ఇంటిపై దాడి చేయ లేదాని ప్రశ్నించారు మా నాయకుడు మాకు సంస్కారం నేర్పారని మీలాగా వదిలేస్తే అంతు తెల్చే వాళ్ళమన్నారు. ఋషికొండపై భవనం మీ బాబు సొమ్మా, దీనికి తగిన మూల్యం చెల్లించే సమయం దగ్గర పడిందని హెచ్చరించారు. రాష్ట్ర గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ సొంటో శివరామప్రసాద్ గౌడ్ మాట్లాడుతూ



3500 కోట్ల మద్యం కుంభకోణంలో జైలు శిక్ష అనుభవించినా బుద్దిలేకుండా చంద్రబాబు, నారాలోకేష్లపై అవాకులు చావాకులు నానుకోవాలన్నారు. తప్పు చేసిన వాడు శిక్ష అనుభవించాల్సిందేనని, బడుగు, వలహీన వర్గాల పునాదులపై దోపిడీ చేసిన వ్యక్తులు మీరు కాదాని ప్రశ్నించారు. జైలులో మూడు నెలలు ఉన్నా నీకు సిగ్గురాదా జోగి రమేష్, నిజాయితీ పరులు లాగా నువ్వు పేర్ని నానీలు మాట్లాడడం రాష్ట్ర ప్రజలు నమ్మరన్నారు. పేర్నియ నాని భార్య జయసుధ పేరు మీద మూడుకోట్ల విలువైన పేదప్రజలకు అందాల్సిన బియ్యాన్ని దోచుకోలేదా ఇటువంటి దొంగలు నీతిమాటలు చెబుతున్నారంటే ప్రజలు నమ్మరన్నారు.జైలు నుంచి బైలు పై వచ్చిన నువ్వు ఉద్యమాలు చేసి జైలుకు వెళ్ళివచ్చినట్టు మాట్లాడడం విడ్డురంగా ఉందన్నారు.పరదాలు కట్టుకుని వయటకు వచ్చేది మీ నాయకుడని, దమ్మున్న నాయకుడు చంద్రవాబు, లోకేష్ లన్నారు. మానాయకుల గురించి మాట్లాడితే ఖాబద్దార్ జాగ్రత్త అని హెచ్చరించారు. సమావేశంలో పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీ వేణుగోపాల స్వామి జాతర వేడుకగా

## యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ కరపత్రం విడుదల చేసిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి. మంచాల సహకార సంఘం చైర్మన్ వెదిరే హనుమంత్ రెడ్డి.

ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ)ప్రతినిధి జనవరి 25: మంచాల మండల పరిధిలోని ఆరుట్ల గ్రామంలో ఈనెల 29 నుండి జరిగే శ్రీ వేణుగోపాల స్వామి జాతర సందర్భంగా యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి మంచాల సహకార సంఘం



చైర్మన్ వెదిరే హనుమంత్ రెడ్డి అన్నారు ఆదివారం రోజున ఆరుట్ల గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బుడిగల పరమేష్ ప్రధాన కార్యదర్శి చీమర్ల గణేష్ ల ఆధ్వర్యంలో టోర్నమెంట్ కి సంబందించిన కరపత్రాన్ని వారు విడుదల చేశారు ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ క్రీడాకారుల నైపుణ్యాలను వెలికితీస్తు వారిని ఉన్నత శిఖరాల్లో నిలబెట్టడమే లక్ష్యంగా యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం క్రీడోత్సవాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాతిరి ఎల్లేష్ మాజీ ఎంపీటీసీ కావలి శ్రీనివాస్ మాజీ కో ఆప్షన్ సభ్యులు ఎండి సలాం మాజీ సర్పంచ్ మోహన్ నాయక్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు నూకం బాలరాజు ప్రధాన కార్యదర్శి చిందం శ్రీశైలం వార్డు సభ్యులు ఎండి ఇమ్రాన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గుడిమల్ల చంద్రయ్య మారగోని మాసయ్య గౌడ్ మార సురేష్ అంతటి రాజు గౌడ్ వెదిరే రమణారెడ్డి రావుల భాషయ్య దాసరమోని రమేష్ యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు వెదిరే సికిందర్ రెడ్డి చెరుకు నర్సింహా బుట్టి కృష్ణ కంబాలపల్లి బుగ్గరాములు కోరె బాబు ఊదరి నర్సింహా నూకం మల్లేష్ తవిటి యాదగిరి లచ్చగారి జంగారెడ్డి చెనమోని శంకర్ అంతటి కృష్ణ పాండాల శ్రీనివాస్ ఆమంచ జగన్ రావుల నాగరాజు భాస్కర్ రైనా దాసరమోని అశోక్ కావలి దర్శన్ చీమర్ల నర్సింహా ఎండి గాలేబ్ మొద్దు కిషోర్ రెడ్డి సపావట్ గణేష్ జోగు జగన్ ఎండి అశ్రఫ్ మారగోని శివ గొరిగే కృష్ణ రావుల వంశీ దూసరి రాజు తదితరులు పాల్గొన్నారు.

Printed Published and owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao RNI Title Code :- RNI TELTEL/2024/89620

## వైసీపీ సీనియర్ నాయకులు యర్రకుల సుబ్బారావు గారి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న మాజీ డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతి



బాపట్ల నేటి శుభోదయ జనవరి 25 : వైసీపీ సీనియర్ నాయకులు యర్రాకుల సుబ్బారావు గారి ఆకస్మిక మరణశీ జమ్మలపాలెంలోని సుబ్బారావు గారు నివాసం వద్ద ఆయన పార్థివ దేహానికి నివాళులు అర్పించిన శాసనసభ మాజీ డిప్యూటీ స్పీకర్ శ్రీ కోన రఘుపతి మరియు వైసీపీ నాయకులు

## ఈర్లగండి మైసమ్మ తల్లిని దర్శించుకున్న ఈరంకి విశ్వనాథ్ గౌడ్



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం జనవరి 25:): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం లోని జల్ పల్లి జిహెచ్ఎంసి 65వ డివిజన్ ఈరంకి విశ్వనాథ్ గౌడ్ మామిడిపల్లి గ్రామంలో ఈర్లగండి మైసమ్మ తల్లి బోనాల సందర్భంగా అమ్మవారిని దర్శించుకోవడం జరిగింది అలాగే 65వ డివిజన్ నుండి కార్పొరేటర్ గా పోటీ చేస్తున్నట్టుగా ఈ సందర్భంగా తెలియజేశారు విశ్వనాథ్ గౌడ్ తో పాటు యువకులు అభిమానులు అమ్మవారిని దర్శించుకోవడం జరిగింది

## ప్రలోభాలకు లోనవ్వకుండా ఓటు హక్కు వినియోగించుకోవడం మన బాధ్యత




ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం, మేరా యువ భారత్ సహకారంతో సయ్యద్ యూత్ క్లబ్ వారు జాతీయ ఓటర్ల దినోత్సవం రఘునాధపాలెం బీసీ డిగ్రీ వెల్ఫేర్ కళాశాల నందు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా కె. మురళీధర్ రావు డిప్యూటీ తాసిల్దార్, పాల్గొని విద్యార్థులకు ఓటు యొక్క నమోదు అవశ్యకత గురించి వివరించారు. భారతదేశంలో ప్రతి సంవత్సరం జనవరి 25 వ తేదిన ప్రతిష్టాత్మకంగా ఓటు హక్కు యొక్క ప్రాముఖ్యతను ప్రజలకు, విద్యార్థులకు అవగాహన కలిగించే విధంగా ఎన్నికల కమిషన్ కొన్ని ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహిస్తుందని తెలియజేస్తూ యువత ఉద్యోగ రంగంలోనే కాక రాజకీయ రంగంలో కూడా ప్రవేశించాలని, ఎలాంటి ప్రలోభాలకు లోనుకాకుండా డబ్బులు ఆశించకుండా నిజాయితీగా ఓటు వేయాలని తెలియజేశారు. 19 సంవత్సరాల వయస్సు నిండిన వారు మొదటి ఓటును వినియోగించుకున్న విద్యార్థులకు సన్మానించడం జరిగింది. విద్యార్థులతో మై ఇండియా మై ఓటు అర్థం వచ్చేలా విద్యార్థులు చేసిన ప్రయత్నం ఆకట్టుకుంది. అనంతరం విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించి, పాదయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సయ్యద్ యూత్ క్లబ్ అధ్యక్షుడు సయ్యద్ షారుఖ్ ఇమ్రాన్, ఎస్.కె వహీద్ ఆర్.ఐ మేరా యువ భారత్ పోగ్రామ్ ఆఫీసర్ కమరతపు భానుచందర్, కళాశాల ప్రిన్సిపాల్ నాగేశ్వరరావు, కళాశాల పిడి ప్రియాంక, యువజన సంఘాల సమితి అధ్యక్షుడు కోడిరెక్క ఉమా శంకర్, సహాయ కార్యదర్శి గోగుల చంద్రశేఖర్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




## ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులకు ఆత్మీయ సన్మానం




మంథని/గోదావరిఖని, జనవరి-25 నేటి శుభోదయ: పెద్దపల్లి జిల్లాకు నూతనంగా ఎంపికైన ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులకు ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం గోదావరిఖనిలోని అంబేద్కర్ భవన్?లో ఆత్మీయ సన్మాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వివిధ సామాజిక సంఘాల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా పెద్దపల్లి జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు జాడి ప్రభాకర్, కవంపల్లి సతీష్, దావు రమేష్, ఇరుగు రాళ్ల భాగ్యలక్ష్మిలను శాలువాలతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన కమిటీ సభ్యులు జిల్లా వ్యాప్తంగా ఎస్సీ--ఎస్టీ వర్గాలకు సంబంధించిన సమస్యల పరిష్కారంలో చురుకైన పాత్ర పోషించాలని నిర్వాహకులు ఆకాంక్షించారు. సంఘాల నాయకులు మాట్లాడుతూ, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ఎస్సీ--ఎస్టీ ప్రజలకు సమర్థవంతంగా అందేలా మానిటరింగ్ కమిటీ కీలక భూమిక నిర్వహిస్తుందని పేర్కొన్నారు. అలాగే సామాజిక న్యాయం, సమానత్వం, హక్కుల పరిరక్షణలో కమిటీ సభ్యులు నిబద్ధతతో పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు, సభ్యులు మాట్లాడుతూ, ఎస్సీ--ఎస్టీ వర్గాల అభ్యున్నతి కోసం ఐక్యంగా పనిచేయాల్సిన అవసరం ఉందని, సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూ ప్రజలకు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ సన్మాన కార్యక్రమం ద్వారా కమిటీ సభ్యులకు మరింత ఉత్సాహం కలిగిందని వారు తెలిపారు. కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు, సభ్యులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నరేష్ ను పరామర్శించిన వనమా



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఏన్కూరు మండలం గాయత్రి హాస్పిటల్ గ్రామీణ వైద్యులు కొలిశెట్టి నరేష్ ని ఆదివారం మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు పరామర్శించారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని దుండగల చేతిలో గాయపడ్డ విషయం తెలుసుకొని కొత్తగూడెం మాజీ మంత్రివర్యులు వనమా వెంకటేశ్వరరావు అన్నివేళలా నేను అండగా ఉంటానని ధైర్యంగా ఉండాలని కొలిశెట్టి నరేష్ నీ పరామర్శించి ధైర్యం చెప్పారు. ఏనుకూరు ఎస్సై సంధ్య కి ఫోన్ చేసి వెంటనే ఆ దుండగులను పట్టుకొని శిక్ష పడే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు . ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ కాపు సీతామహాలక్ష్మి, మాజీ ఎమ్మెల్యే కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఓటుహక్కు మనహక్కు!..

వి.ఆర్.పురం,జనవరి25(నేటి శుభోదయ ప్రతినిధి)ఓటుహక్కు,మనహక్కు,జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని వడ్డిగూడెం,పంచాయతీలో,కొత్త ఓటర్లును చేర్పించుట,ఓటర్స్ "మాపింగ్"చేశామని, తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు బొర్రా నరేష్ కుమార్, వివరించారు.ఆదివారం ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వరరామచంద్రాపురం, మండలంలోని ఓటర్ నమోదు కార్యక్రమం నిర్వహించామన్నారు. ప్రతీ పౌరుడు తన ఓటు హోక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలని సూచించారు. ఓటు ద్వారా సరైన నాయకత్వాన్ని ఎన్నుకునే అవకాశం లభిస్తుందని,ఓటు హొక్కును,ఓటు శక్తిని,ఎవరూ తక్కువగా అంచనా వేయలేరని తెలిపారు.ఈకార్యక్రమంలో నియోజకవర్గ బి.సి,సెల్ అధ్యక్షులు ముత్యాల సిద్దార్థ,తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పట్టి శంకర్ రావు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రయత్నం ఎంత?.. ఫలితం ఎంత?..

## వ్యూహంఫలిస్తుందా?.. రికార్డు క్రీయేట్ చేస్తారా?.. చరిత్ర తిరగరాస్తారా!..

వి.ఆర్.పురం,జనవరి25(నేటి శుభోదయ ప్రతినిధి)తాజాగా రంపచోడవరం నియోజకవర్గ శాసనసభ్యురాలు మిరియాల శిరీషాదేవి,ప్రజా ధర్భార్,సుడిగాలి పర్యటన, విజయవంతంగా సాగింది.విన్నపాలు,ఆంతరంగిక సమస్యలు,తెలుగుదేశం పార్టీ నాయకులు అందరూ ఏకతాటిపైకి వచ్చి ప్రజా ధర్భార్ విజయవంతం, తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు బొర్రా నరేష్ కుమార్,పెర్ఫార్మన్స్ సూపర్ సెక్స్ స్,సాధించారు.తెలుగుదేశంపార్టీలో కొత్త చేరికలు,పార్టీకి ఏమైనా ఉపయోగంలోకి



వస్తాయా?కంచుకోటలోపాగాఎంతవరకు ఉపయోగపడుతుంది. రేఖపల్లి అంబేద్కర్ కాలనీ అంటే వై.ఎస్.ఆర్,అలాంటి కోటలో తెలుగుదేశంపార్టీ జెండా రెపరేపలు ఎంతలాభం?పరిస్థితి ఏంటీ? రేఖపల్లి పంచాయతీ ఎన్నికల్లో కూటమి పార్టీని విశ్వశిస్తారా?ఇప్పటి వరకు ఈ పంచాయతీలో సి.పి.ఎం,పార్టీ,వై.సి.పి,పార్టీ, అద్భుతమైన







పెర్ఫార్మన్స్ చేశాయి.ఇప్పటి వరకు తుమ్మిలేరు పంచాయతీ తప్పితే!తెలుగుదేశం పార్టీ ఎక్కడా బోణీ కొట్టలేదు.చరిత్ర తిరగ రాస్తారా?పాత చరిత్రకు స్వస్తిచెప్పి హిస్టరీ క్రియేట్ చేస్తారా?ఏదీ నిజం మౌతుంది.ఇంకొద్ది నెలల్లో వేచిచూడాలి.మండలంలో తెలుగుదేశం పార్టీ నూతన అధ్యాయానికి శ్రీకారం చుడుతుందా? పార్టీ బలాబలాలు అంచనావేయడంలో తెలుగుదేశంపార్టీనేతల సహకారం బొర్రా నరేష్ కుమార్,అందుతుందా తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు అభిమన్యుడు పాత్ర పోషిస్తారా?అర్జునుడిలా విజయవిహారం చేస్తారామండలంలో ఏంజరుగుతోంది. ఏంజరగబోతోంది.11పంచాయతీల్లో ఈసారైనా తెలుగుదేశంపార్టీ బిగ్గెస్ట్ మార్కుసాధిస్తారా?వ్యూహ ప్రతీవ్యూహాల్లో రాజకీయచతురత



ఎంతవరకుపలిస్తుంది.రేఖపల్లి పంచాయతీలోగెలిస్తే చరిత్ర తిరగరాసే అవకాశాలు వచ్చినప్పటికీ ఆదిశగా!అడుగులు పడతాయా? ఆశావాహుల కలలు ఏలాఉన్నాయి.ఎత్తులు పైఎత్తులు,ఎవరికీ అనుకూలం.ఎవరికి ప్రతీకూలం కూటమిప్రభావంఎంత?కూటమి కలిసిపనిచేస్తే ప్రభావం ఏలా ఉంటుంది.చాప క్రింద నీరులా "భారతీయజనతా"పార్టీ, విస్తరిస్తుంది.యూత్ లోజనసేన పార్టీకి ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్,అభిమానులు ఎలాగో ఉన్నారు.వారి ఓటింగ్ గెలుపోటములు నిర్ధారించే స్థాయిలో గట్టిగానే ఉన్నారు.జనసేన పార్టీ అధ్యక్షులు ములకాల సాయికృష్ణ, సౌమ్యుడు, యూత్ ని ఆకర్షించే ధీశాలి.మచ్చలేని నాయకునిగా మంచి గ్రాఫ్ ఉంది.ప్రజల్లోకి చోచ్చుకుపోయే తత్వం సాయికృష్ణకు,అదనపు ఆకర్షణ, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్,చరిష్మా గట్టిగా వాడుకోవడంలో దిట్ట.యూత్ ని మాటలతో తనవైపు ఆకర్షించేందుకు అస్త్రాలు వేసే సత్తాఉన్న యువకుడు జనసేన పార్టీ అధ్యక్షులు,ములకాల సాయికృష్ణ,ఆశక్తిగల రాజకీయాలు రేఖపల్లి పంచాయతీలో చోటు చేసుకునే అవకాశాలు ఉన్నాయి.ఏది ఏమైనా!కూటమి వర్సెస్ ప్రతిపక్షాలు వెయిట్ అండ్ సీ!...

## పెళ్లి చేసుకోవాలంటూ ప్రియుడి ఇంటి ముందు ప్రియురాలు నిరసన

### యువతి కి అండగా ఎమ్మార్పీఎస్

### న్యాయం జరిగేంతవరకు పోరాటం ఆగదు



మధిర, నేటి శుభోదయ ::: మధిర మండలం మాటూరు గ్రామానికి చెందిన మేడిశెట్టి నరసింహారావు మధిర మండలం రాయపట్నం గ్రామానికి చెందిన అనూష అనే యువతని ప్రేమించి పెళ్లికి నిరాకరించడంతో ప్రేమికుడు ఇంటి ఎదుట ప్రియురాలు తన కుటుంబ సభ్యులతో కలిసి నిరసన తెలియజేశారు. నాలుగు సంవత్సరాలు సంవత్సరాలుగా ప్రేమించి పెళ్ళికి నిరాకరించడంతో తన కుటుంబ సభ్యులతో ప్రేమికుడు ఇంటి ఎదుట పెళ్లి చేసుకోవాలని డిమాండ్ చేస్తున్న యువతకి అండగా ఎమ్మార్పీఎస్ యువతకి న్యాయం జరిగేంతవరకు ఎమ్మార్పీఎస్ అండగా నిలుస్తుందని ఎమ్మార్పీఎస్ మండల ఇంచార్జి పార్శపు ఎనుక మాదిగ మాట్లాడుతూ తెలియజేశారు. ప్రేమించినప్పుడు అడ్డురాని కులం పెళ్లి చేసుకోవడానికి అడ్డొచ్చిందా అని వారు ప్రశ్నించారు. యువతకి పెళ్లి చేసుకుంటానని మోసపూరితమైన మాటలు చెప్పి లోపర్చుకొని నేడు ముఖం స్టార్ట్ చేయడంపై వారి మండిపడ్డారు. యువతకి న్యాయం జరిగే వరకు చట్టపరమైన పోరాటాలకు సిద్ధమని ఈ సందర్భంగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల నాయకులు రాయవరపు దేవదాస్ మాదిగ, మేష పోగు ఇర్మియ మాదిగ, కోటి మాదిగ, యూత్ నాయకులు కూరపాటి సురేష్ మాదిగ పల్లె పోగు స్వామి మాదిగ పాల్గొన్నారు.

## కల్తీ నెయ్యి తీర్పు పట్ల హర్షం వ్యక్తం చేసిన మాజీ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు, వైసిపి నాయకులు

### పులిగడ్డ వెంకటేశ్వర స్వామి ఆలయంలో 108 కొబ్బరికాయలు కొట్టిన వైసిపి నాయకులు.



అవనిగడ్డ, జనవరి 25 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ) తిరుమల తిరుపతి దేవస్థానంలో కల్తీ నెయ్యి ద్వారా వైసిపి అధికారంలో ఉన్న కాలంలో లడ్డూలు తయారు చేశారని ఆరోపణ చేయడంతో పాటు, జంతు సంబంధిత కొవ్వులను ఉపయోగించారని కూటమి ప్రభుత్వం ఆరోపించిందని, ఆరోపణలో నిజం లేదని సిట్టు తేల్చడంతో హర్షం వ్యక్తం చేస్తూ మాజీ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు ఆధ్వర్యంలో ఆదివారం పులిగడ్డ వెంకటేశ్వర స్వామి ఆలయంలో 108 కొబ్బరికాయలు కొట్టారు. ఈ సందర్భంగా రమేష్ బాబు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు దుర్బుద్ధితో లడ్డు కల్తీ వ్యవహారం తెరమీదకి తెచ్చారని పవిత్రమైన వెంకటేశ్వర స్వామి సన్నిధిలో లడ్డు కల్తీ జరిగిందని ఆరోపణ చేయటం విచారకరమన్నారు. ఆ దేవదేవుడు సాక్షిగా చంద్రబాబు, పవన్ కళ్యాణ్ కూటమి ప్రభుత్వ ఆరోపణలు నిరా ధారమని తేలిపోవడంతో ఆ వెంకటేశ్వర స్వామి వారిని శిక్షిస్తారని చెప్పారు. ఇప్పటికీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి 44% ఓట్లు ఉండడంతో ఆ ఓట్లను తగ్గించేందుకు కూటమి ప్రభుత్వం చేస్తున్న విశ్వ ప్రయత్నాల్లో ఇది కూడా ఒక భాగమని, ఆ ఓట్లను కొల్లగొట్టడం వారికి సాధ్యం కాకపోవడంతో ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు వెంకటేశ్వర స్వామిని కూడా వాడుకున్నారని విమర్శించారు. జగన్కు వ్యతిరేకంగా హిందువులను తయారు చేసేందుకు కుట్ర పన్నారని తెలిపారు. ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా దోచుకోవడం, దాచుకోవడమే పాలిస్తున్న ఈ కూటమి ప్రభుత్వానికి భవిష్యత్తులో వెంకటేశ్వర స్వామి ప్రజల ద్వారా తగిన శాస్తి చేస్తారని రమేష్ బాబు హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో ఎంపీపీ తుంగల. సుమతి దేవి, పార్టీ పంచాయతీరాజ్ విభాగం జిల్లా అధ్యక్షులు సింహాద్రి. వెంకటేశ్వరరావు, ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి నలుకుర్తి. రమేష్, అవనిగడ్డ, కోడూరు, నాగాయలంక, మోపిదేవి మండల పార్టీల అధ్యక్షులు రేపల్లె శ్రీనివాసరావు, పరిసే. మాధవరావు, భోగాది. వెంకట శేషగిరిరావు, గరికపాటి వెంకటేశ్వరరావు (బుల్లి), పులిగడ్డ సర్పంచ్ దాసరి విజయ్ కుమార్, మండల ఉపాధ్యక్షులు పులిగడ్డ. పిచ్చేశ్వరరావు, అవనిగడ్డ మాజీ సర్పంచ్ నలుకుర్తి. పృథ్వీరాజు తదితరులు పాల్గొన్నారు.



## రైతులు యూరియా కోసం ఆందోళన పడవద్దు

### యాచారం మండలం అగ్రికల్చర్ అధికారి రవినాథ్.

### రైతులకు అందుబాటులో యూరియా.

### నిరంతరంగా యూరియా సరపర జరుగుతుంది.



ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ)ప్రతినిధి జనవరి 25: యాచారం మండలంలోని 25-1-2026 రైతులకు క్యూ పద్ధతిలో పిఏసిఎస్ యాచారం లో 450 బస్తాలను , ఏ ఆర్ ఎస్ కె 2 మాల్ లో 450 బస్తాలను వేసిన పంటకు అనుగుణంగా అవసరమైన బస్తాలు రైతులకు పంపిణీ చేయడం జరిగింది. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగ లేదు. యూరియా పంపిణీ ప్రశాంతంగా జరిగింది. మన యాచారం మండలంలో ఈ యాసంగి లో ఇప్పటివరకు సాగు దాదాపు 4100 ఎకరాల వరకు వరి నాట్లు వేస్తున్నారు. ఇప్పటివరకు 7915 యూరియా బస్తాలు రైతులకు నేరుగా యూరియా ఉన్న డీలర్ (పి ఎ సి కె, ఏ ఆర్ ఎస్ కె, హెచ్ ఏ సి ఏ, ప్రైవేట్ డీలర్ లు) దగ్గర కొనుగోలు చేసినారు. ఇప్పుడు మన మండలలో పి ఏ సి ఎస్ , యాచారం,ఒ ఆగ్రోస్, మాల్ లో యూరియా 500 బస్తాలు అందుబాటులో ఉన్నవి. అలాగే రైతులు ఎవరు కూడా యూరియా కోసం ఆందోళన చెందవద్దు. ఇది నిరంతర ప్రక్రియ అన్నారు.

## రంగస్థలం రారాజు రమేష్ కు అరుదైన అవార్డు




ఖమ్మం,నేటిశుభోదయ::: రంగస్థలం రారాజుగా వెలుగొందుతున్న ఎర్ర రమేష్ కు అరుదైన అవార్డు దక్కింది.రుద్ర బెస్ట్ హెల్పింగ్ ఫౌండేషన్ హైదరాబాదు వారి ఆధ్వర్యంలో బంగారు నంది మరియు ఆల్ ఇన్ వన్ టాలెంట్ అవార్డులో శ్రీ సత్య సాయి నిషా మగం శ్రీనగర్ కాలనీ పంజాగుట్ట హైదరాబాదు నందు రెండు తెలుగు రాష్ట్రాల కళాకారులు కవులు రచయితలు వివిధ కళా రంగాల్లో నిష్ణులైన ప్రముఖులకు ఈ అవార్డుతో సత్కరించడం జరిగింది.ఇందులో భాగంగా ఖమ్మం జిల్లా వాసి ప్రభుత్వ రహదారులు పవనముల శాఖలో టెక్నికల్ ఆఫీసర్ గా పని చేస్తూ రుతుతో పాటు ప్రవృత్తిగా వివిధ సామాజిక సేవా కళా రంగాలలో తనదైన ప్రతిభ చాటుతూ ఖమ్మం జిల్లా టీఎన్జీవోస్ వైస్ ప్రెసిడెంట్ గా బాధ్యతలు నిర్వహిస్తున్న ప్రముఖ కళాకారుడు కవి రచయిత కాస్ట్యూమ్స్ డిజైనర్ మిమిక్రీ కళాకారుడు ఎర్ర రమేష్ కు ఆల్ ఇన్ వన్ టాలెంట్ అవార్డును చైర్మన్ రుద్ర శ్రీనివాసరావు చేతుల మీదుగా అందుకున్నారు.యాంకర్స్ అండ్ డైరెక్టర్ శిరీష రెడ్డి చేతుల మీదుగా వారు సమక్షంలో ఈ అవార్డును పొందారు.అనంతరం అవార్డు గ్రహీత అయిన రమేష్ ను ఖమ్మం జిల్లా టీఎన్జీవోస్ కార్యదర్శి కె శ్రీనివాస్ ప్రముఖ హైకోర్టు న్యాయవాది నేరెళ్ల శ్రీనివాసులు అదే వేదికపై వారికి అభినందనలు తెలియజేశారు.ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ తమకు అవార్డు ఇచ్చినటువంటి ఫౌండేషన్కు ఈ అవార్డు రావడానికి సహాయ సహకారాలు అందించినటువంటి ప్రతి ఒక్కరికి ప్రముఖులకు ముఖ్యులందరికీ తమ ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు చెప్పారు.

## నరేష్ ను పరామర్శించిన వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం జిల్లా ఏన్కూరు మండలం గాయత్రి హాస్పిటల్ , గాయత్రి హెల్పింగ్ హాండ్స్ ఫౌండేషన్ ఆధినేత డాక్టర్ కొలిశెట్టి నరేష్ ని వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ పరామర్శించారు. ఇటీవల కొలిశెట్టి నరేష్ మీద గుర్తుతెలియని వ్యక్తులు రాత్రి 10 గంటల సమయంలో అన్నారుగూడెం నుంచి ఏన్కూరు వస్తున్న మార్గమధ్యలో ఇద్దరు గుర్తుతెలియని వ్యక్తులు బైక్ తో గుద్ది పారిపోయారు. అటు నుంచి వచ్చే వాహనదారులు ఆయనను కాపాడారు. నరేష్ కి చేతికి కాలికి బలమైన గాయాలయ్యాయి. తన సొంత ఊరు కొత్తగూడెంలో ప్రస్తుతానికి ట్రీట్మెంట్ తీసుకుంటున్నారు. ఏదైనా ఉంటే కక్ష సాధింపు చర్యలు ఇలా ఉండకూడదని ఫేస్ టు ఫేస్ మాట్లాడుకోవాలని ఇలాంటి కక్షపూరిత రాజకీయాలు అస్సలు చేయకూడదని ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మీడియాకు వివరించారు. గాయత్రి హెల్పింగ్ హాండ్స్ ఫౌండేషన్ ద్వారా ఎంతో మందికి ఉపాధి కల్పిస్తూ ఆపదలో ఉన్న వారందరికీ తనకు తోచిన సహాయం చేస్తూ కొత్త మేడిపల్లి గుత్తి కోయిలకు 100 కుటుంబాలకు ఉచితంగా వైద్యం చేస్తున్న నరేష్ ని నేను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను. ఇలాంటి మంచి కార్యక్రమాలు చేస్తూ అంచెలంచెలుగా ఎదుగుతున్న నరేష్ మీద కొంతమంది కక్ష సాధింపు చర్యలు చేపడుతున్నారు. వారందరూ ఎవరు తెలుసుకొని చట్ట ప్రకారం గా చర్యలు తీసుకుంటామని మీడియా ముఖంగా చెప్తున్నాను. నరేష్ నీ ధైర్యంగా ఉండాలని ఎప్పుడు ఏ క్షణం ఎలాంటి సహాయం కావాలన్నా నాకు ఫోన్ చేయొచ్చని లేదన్న పర్సనల్ పీఏ కి ఫోన్ చేయొచ్చని నరేష్ కి ఎమ్మెల్యే ధైర్యం చెప్పారు. ఈ విషయం సోషల్ మీడియా ద్వారా తెలుసుకున్న వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ సొసైటీ అధ్యక్షులు శెట్టిపల్లి వెంకటేశ్వర్లు, జూలూరుపాడు లేళ్ల వెంకటరెడ్డి, జూలూరుపాడు నరసింహారావు పెద్ద ఎత్తున కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## అనంతగిరిలో రథసప్తమి వేడుకలు



నేటి శుభోదయ వికారాబాద్ 25 జనవరి : రథసప్తమి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆదివారం అనంతగిరి శ్రీ అనంత పద్మనాభ స్వామి ఆలయంలో సప్తవాహన సేవలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ పవిత్ర సందర్భంలో ఉదయం 7:30 గంటలకు సూర్యప్రభ వాహనంపై శ్రీ అనంత పద్మనాభ స్వామిని ఆలయ ప్రాంగణంలో భవ్యంగా ఊరేగింపుగా నిర్వహించి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. శాస్త్రోక్త విధానంలో సాగిన ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ సభ్యులు, ఆలయ కార్యనిర్వహణ అధికారి నరేందర్, అర్చకులు శేషగిరి పంతులు, అనంతగిరి పంతులు, నిఖిల్ బసవలింగం తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం అంతటా భక్తుల సందడి నెలకొనగా, పెద్ద సంఖ్యలో హాజరైన భక్తులు స్వామివారి దర్శనం చేసి ప్రత్యేక పూజల్లో పాల్గొని ఆశీస్సులు పొందారు. ఆలయ వాతావరణం భక్తి భావంతో పరవశించిపోయింది.

## బంగారు మైసమ్మ తల్లి అనుగ్రహం అందరి పై ఉండాలి

**- వంగపల్లి అంజయ్య స్వామి**

**బంగారు మైసమ్మ తల్లిని దర్శించుకున్న ఆర్యవైశ్య నాయకులు**



గజ్వేల్ నియోజకవర్గం 25 జనవరి 2026 : నేటి శుభోదయ: సిద్దిపేట జిల్లా గజ్వేల్ లోని బంగారు మైసమ్మ తల్లిని దర్శించుకున్న ఆధ్యాత్మిక వేత్త, వాసవి ఉపాసకులు డాక్టర్ వంగపల్లి ఆంజనేయ స్వామి, ఆర్యవైశ్య నాయకులు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ గౌరీ రేణుక వాసవి బసవ లింగేశ్వర స్వామి కైలాసపురం కాచారం దైవ సన్నిధి శ్రీశ్రీశ్రీ లక్ష్మీనారాయణ స్వామి ఆశీస్సులతో సస్త్రిశ్రీ విశ్వ వాసు నామ సంవత్సర మాగ పౌర్ణమి తేదీ ఒకటి రెండు 2026 ఆదివారం రోజున దేవాలయంలో అన్నపూర్ణ అన్నసత్రము 30వ వార్షికోత్సవం మరియు దేవాలయ 29వ వార్షికోత్సవం నిర్వహిస్తున్నామని తెలిపారు అనంతరం గజ్వేల్ పట్టణ ఆర్యవైశ్య నాయకులకు ఆహ్వాన పత్రిక అందజేసి ఒకటి ఫిబ్రవరి 2026 ఆదివారం రోజు జరిగే అన్నపూర్ణ అన్నసత్రము 30 వార్షికోత్సవం మరియు దేవాలయ 29వ వార్షికోత్సవము నిర్వహిస్తున్నామని, ఆర్యవైశ్య నాయకులు మరియు గజ్వేల్ పట్టణ నాయకులు అమ్మవారి కళ్యాణానికి విచ్చేసి అమ్మవారి కృపకు పాత్రులు కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ కౌన్సిలర్ భాగ్యలక్ష్మి దుర్గాప్రసాద్, గజ్వేల్ కిరాణా అసోసియేషన్ అధ్యక్షుడు సిద్ది బిక్షపతి, అయిత సత్యనారాయణకు,దుబకుంట మెట్టు రాములు, మర్యాల శ్రీనివాస్, సిరిపురం సత్యనారాయణ, సిద్ది నవీన్,సిద్దేశ్వర్, గంగ రమేష్, గంగిశెట్టి ఉమేష్, కాశీనాథ్, జిల్లా రాములు, కైలాస ప్రసాద్, ఉప్పల చంద్రశేఖర్, బుస్స నితీష్, రామవరం రమేష్, తదితరులు పాల్గొన్నారు.



## 2026 క్యాలెండర్?ను ఆవిష్కరించిన

**కాంగ్రెస్ నాయకులు సారిక శ్రీనివాస్ రెడ్డి**



గజ్వేల్ నియోజకవర్గం 25 జనవరి 2026 : నేటి శుభోదయ: గజ్వేల్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సారిక శ్రీనివాస్ రెడ్డి ఆదివారం ప్రజ్ఞాపూర్?లో సారధి న్యూస్ 2026 నూతన సంవత్సర క్యాలెండర్?ను ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో జరుగుతున్న వాస్తవాలను ఎప్పటికప్పుడు ప్రజలకు చేరవేయడంలో పత్రికల పాత్ర కీలకమని కొనియాడారు. నిష్పాక్షిక వార్తలతో ప్రజల మన్ననలు పొందుతూ, ప్రజా సమస్యల పరిష్కారానికి పత్రికలు కృషి చేయాలని ఆకాంక్షించారు. 2026 నూతన సంవత్సరం ప్రజలందరికీ సుఖసంతోషాలను చేకూర్చాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సారధి న్యూస్ ప్రతినిధులు, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు ప్రముఖులు పాల్గొన్నారు.

## టీడీపీపీ సమావేశం

**- లోకేష్ తో ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ప్రత్యేక భేటీ**









ఏలూరు, నేటి శుభోదయ ::: ఉండవల్లి సీఎం క్యాంపు కార్యాలయం లో ఆదివారం సాయంత్రం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన టీడీపీ పార్లమెంటరీ పార్టీ సమావేశం జరిగింది. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో ప్రస్తావించాల్సిన అంశాలపై ఎంపీలకు సీఎం దిశానిర్దేశం చేశారు. అనంతరం ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ఐటీ మంత్రివర్యులు నారా లోకేష్ ని మర్యాదపూర్వకంగా కలిసి వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి, దావోస్ పర్యటన విశేషాలు, ఏలూరు పార్లమెంట్ సమస్యల గురించి కొంతసేపు చర్చించినట్లు ఎంపీ కార్యాలయం ఒక ప్రకటనలో తెలియచేసింది.

## మున్సిపల్ పీఠంపై కాంగ్రెస్ జెండా ఎగరవేస్తాం

**మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి**

**17వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా గాజుల భారతమ్మ చంద్రమౌళి**

**వార్డులో కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరణ**

**వార్డు కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభం**



గజ్వేల్ 25 జనవరి 2026 : నేటి శుభోదయ: సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 17వ వార్డులో వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గాజుల భారతమ్మ చంద్రమౌళి లతో కలిసి మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరించిన అనంతరం వార్డు కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అంటే ప్రజా ప్రభుత్వమని, రెండు సంవత్సరాలు ప్రజా పాలనలో 6 గ్యారంటీలకు గాను 5 గ్యారంటీలు ఇవ్వడం జరిగిందని, వచ్చే మున్సిపల్ ఎలక్షన్లో గజ్వేల్ మున్సిపల్ పీఠం కాంగ్రెస్ కైవసం చేసుకుంటుందని, ఫామ్ హౌస్ కే పరిమితమైన ఎమ్మెల్యే కేసీఆర్ గజ్వేల్ సమస్యలు పట్టించుకోవడంలేదని, గజ్వేల్ ప్రజలు కేసీఆర్ కు తగిన బుద్ధి చెప్పాలని కోరారు. 17వ వార్డు నుండి గాజుల భారతమ్మ చంద్రమౌళి కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేస్తున్నారని, వారిని 17వ వార్డు ప్రజలు ఆశీర్వదించి భారీ మెజారిటీతో గెలిపించాలన్నారు. అనంతరం 17వ వార్డు అభ్యర్థి గాజుల భారతమ్మ చంద్రమౌళి మాట్లాడుతూ వార్డు ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటామని, వార్డులో ఏ చిన్న సమస్య అయినా ఇంటికి వచ్చి చెప్పుకునే అవకాశం మీకు ఉంటుంది కావున వార్డు ప్రజలు తమకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరుచున్నామన్నారు. 17వ వార్డుపై, వార్డు సమస్యలపై తమకు పూర్తి అవగాహన ఉందని, కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి ఆధ్వర్యంలో నిధులు తెచ్చి వార్డుని అభివృద్ధి రంగంలో ముందుకు తీసుకెళ్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో 17వ వార్డు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, వార్డు ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## స్వర్గీయ మల్లెపూల నరేంద్ర మెమోరియల్ క్రీడా పోటీలు

**మల్లెపూల నరేంద్రను ఈ సమాజం ఎప్పటికీ మరువదు**

**ఉర్దూ అకాడమి చైర్మన్ తాహెర్ బిన్ హందన్**




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జనవరి 25 నేటి శుభోదయ: విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన స్వర్గీయ జర్నలిస్ట్ మల్లెపూల నరేంద్రను ఈ సమాజం ఎప్పటికి మరువదని ఉర్దూ అకాడమి చైర్మన్ తాహెర్ బిన్ హందాన్ అన్నారు.జర్నలిస్ట్ మల్లెపూల నరేంద్ర మెమోరియల్ స్పోర్ట్స్ కమిటీ ఆధ్వర్యంలో మల్లెపూల నరేంద్ర 35వ వర్ధంతి సందర్భంగా ఆదివారం స్థానిక పాలిటెక్నిక్ మైదానంలో జర్నలిస్టకు ఏర్పాటు చేసిన క్రికెట్ పోటీలను మహిళ ఎడ్యుకేషన్ కళాశాల ప్రెసిడెంట్,రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యుడు ఎం.రాజేందర్ రెడ్డి తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా తాహెర్ మాట్లాడుతూ..ఈనాడు గ్రామీణ విలేకరిగా పనిచేస్తూ తన విధి నిర్వహణలో అమరుడైన నరేంద్ర జ్ఞాపకార్థం నిర్వహిస్తున్న



కార్యాక్రమాలు పది మందికి చిరకాలంగా గుర్తుండి పోయే విధంగా నరేంద్ర విషయాన్ని ఈ సమాజం,ఈ జిల్లా ఎప్పుడు గుర్తుంచుకుంటుందన్నారు.గత 35 సంవత్సరాలుగా నరేంద్ర స్మారకార్థం క్రీడా పోటీలు నిర్వహించటం ఎంతో గొప్ప విషయమని,ఇది ఒక రికార్డు అని పేర్కొన్నారు.ఇన్ని సంవత్సరాల పాటు స్మారక పోటీలు ఎవరూ నిర్వహించలేరని,ఇది నరేంద్ర మెమోరియల్ స్పోర్ట్స్ కమిటి నిర్వాహకులకు స్థానిక జర్నలిస్టులకు సాధ్యమయ్యిందని,ఈ సందర్భంగా నిర్వాహకులను, జర్నలిస్టులను తాహెర్ అభినందించారు.నిజామాబాద్ మహిళ ఎడ్యుకేషన్ కళాశాల ప్రెసిడెంట్,రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యుడు ఎం.రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ..జర్నలిస్టు మల్లెపూల నరేంద్ర స్మారకార్థం గత 35 సంవత్సరాలుగా నిర్వహిస్తున క్రీడా పోటీలలో జర్నలిస్టుల చొరవ ఎంతో అభినందీయమన్నారు.ఎవరైన చనిపోతే ఒకటి లేదా రెండు సంవత్సరాల పాటు వారిని గుర్తుంచుకుని ఎదైనా కార్యక్రమాలు చేస్తారు కానీ,జర్నలిస్టు నరేంద్ర మృతి చెంది 35 సంవత్సరాలు అవుతున్న ఇంకా ఆయనను గుర్తుంచుకుని ఇటువంటి కార్యక్రమాలు చేయటం హర్షించదగ విషయమన్నారు.ఈ సందర్భంగా నిర్వాహకులను,నరేంద్ర కుటుంబ సభ్యులను,జర్నలిస్టులను ఆయన అభినందించారు.నరేంద్ర మెమోరియల్ స్పోర్ట్స్ కమిటి చైర్మన్ డి.సాయిలు మాట్లాడుతూ..నరేంద్ర మృతి చెంది 35 సంవత్సరాలు అవుతోంది.అప్పటి నుంచి నిరాటకంగా,నిర్వీరంగా క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.గత 35 సంవత్సరాలుగా నరేంద్రను స్మరించుకుంటూ జర్నలిస్టకు క్రికెట్,షటిల్,క్యారం పోటీలు,ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఖోఖో పోటీలు రెండురోజుల పాటు నిర్వహించామన్నారు.నరేంద్ర 1989లో ఈనాడు గ్రామీణ విలేకరిగా చేరి1991 జనవరి 29న విధి నిర్వహణలో ఆకస్మిక మరణం పొందారు.అప్పటినుంచి ప్రజాప్రతినిధులు,జర్నలిస్టుల సహకారంతో పోటీలు నిర్వహిస్తూ వస్తున్నామని తెలిపారు.ఈ పోటీలకు అన్ని విధాల సహకారాలు అందిస్తున్న వారికి ధన్యవాదాలు తెలిపారు.వచ్చే సంవత్సరం నరేంద్ర స్మారకార్థంగా మొదట్లో ఎలా పోటీలు నిర్వహించామో పూర్తిస్థాయిలో కమిటీలు వేసి అదే విధంగా పోటీలు నిర్వహిస్తామన్నారు.నిజామాబాద్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు పంచరెడ్డి శ్రీకాంత్ మాట్లాడుతూ..స్వర్గీయ మల్లెపూల నరేంద్ర మెమోరియల్ ఆధ్వర్యంలో ఆయన వర్ధంతి సందర్భంగా నిర్వహిస్తున్న క్రీడా పోటీలు జర్నలిస్టులకు ఎంతో స్పూర్తినిస్తున్నాయని తెలిపారు.విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన నరేంద్ర యాదిలో 35సంవత్సరాలుగా క్రీడా పోటీలు నిర్వహించటం ఎంతో గొప్ప విషయమన్నారు.ఈ క్రీడాపోటీలు తమ జర్నలిస్టులలో ఐక్యతను నిరూపిస్తోందన్నారు. నరేంద్రను యాది చేస్తూ రానున్న పోటీలు స్కూల్ పిల్లలకు నిర్వహిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి,నరేంద్ర మెమోరియల్ స్పోర్ట్స్ కమిటీ కన్వీనర్ మల్లెపూల నర్సయ్య,ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి వాగ్మేరే సుభాష్,కోశాధికారి రాజ్ కుమార్,ఆర్గనైజింగ్ సెక్రటరీ బొచ్చ రాజు,ఐజేయూ జిల్లా అధ్యక్షుడు ఎడ్ల సంజీవ్,ప్రధాన కార్యదర్శి అరవింద్ బాలాజీ,ఎటాక్స్ కమిటి చైర్మన్ బొబ్బిలి నర్సయ్య,మీసాల సుధాకర్,ప్రింట్,ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు,ఫోటోగ్రాఫర్లు, కెమోరామెన్లు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యంలో ఎంతో విలువైన ఓటు హక్కును తప్పక వినియోగించుకోవాలి

**జాతీయ ఓటరు దినోత్సవంలో వక్తల పిలుపు**

**ఓటింగ్ లో పాల్గొని భవితను నిర్దేశించుకోవాలని హితవు**




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జనవరి 25 నేటి శుభోదయ: ప్రజాస్వామ్యంలో ఎంతో విలువైన ఓటు హక్కును ఓటర్లు తప్పక వినియోగించుకోవాలని వక్తలు సూచించారు.పద్దెనిమిది సంవత్సరాలు నిండిన వారందరూ ఓటరుగా నమోదు కావాలని సూచించారు.16వ జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకుని




సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం సమావేశ మందిరంలో ఆదివారం నిర్వహించిన కార్యక్రమానికి అదనపు కలెక్టర్ అంకిత్ ముఖ్య అతిథిగా విచ్చేయగా,అడిషనల్ కలెక్టర్ కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన అనంతరం భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ సందేశం వినిపించారు.ఎన్నికల్లో ఎలాంటి ప్రలోభాలకు గురి కాకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కు వినియోగించుకుంటామని అడిషనల్ కలెక్టర్ కిరణ్ కుమార్ ఓటర్లచే ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ..రాజ్యాంగం ద్వారా ప్రసాదించబడిన ఓటు హక్కు ప్రజాస్వామ్య పరిరక్షణకు పునాదిగా నిలుస్తోందని గుర్తు చేశారు.ఎలాంటి అనుమానాలకు తావు లేకుండా ఎన్నికల సంఘం పకడ్బందీగా ఎన్నికలు జరిపిస్తోందని, ప్రతీసారి వినూత్న పద్ధతులను ప్రవేశపెడుతూ ప్రజలలో చైతన్యాన్ని పెంపొందిస్తుందని అన్నారు.ఇందులో భాగంగానే ఈసారి మై ఇండియా - మై ఓటు నినాదంతో ఓటర్లను చైతన్య పరుస్తోందని అన్నారు.స్వేచ్ఛాయుత వాతావరణంలో మనకు నచ్చిన నాయకులను ఓటు ద్వారా ఎన్నుకునే అవకాశం కేవలం ఓటు హక్కు ద్వారానే సాధ్యమని సూచించారు.పలు దేశాలలో ఓటింగ్ లేకుండా నియంతృత్వ పాలన జరుగుతోందని,అందుకు భిన్నంగా అతి పెద్ద ప్రజాస్వామ్య దేశమైనప్పటికీ భారత దేశంలో స్థానిక సంస్థలు మొదలుకుని పార్లమెంటు వరకు క్రమం తప్పకుండా పకడ్బందీగా ఎన్నికలు జరుపుకుంటున్నామని గుర్తు చేశారు.ప్రజాస్వామ్య పరిరక్షణలో, మంచి పాలకులను ఎన్నుకోవడంలో ప్రతి ఓటూ ఎంతో కీలకమైనదని అదనపు కలెక్టర్ అంకిత్ సూచించారు. అప్పుడే ప్రజాస్వామ్యం మరింతగా పరిఢవిల్లుతుందని సూచించారు. స్వాతంత్ర్యం సిద్ధించిన అనంతరం 1951లో అక్షరాస్యత తక్కువ ఉన్న సమయంలోనూ అందరినీ ఓటింగ్ లో భాగస్వామ్యం చేసేందుకు అప్పటి భారత ఎన్నికల కమిషనర్ సుకుమార్ సేన్ నేతృత్వంలో ఎలక్షన్ సింబల్ ను ప్రవేశపెట్టారని గుర్తు చేశారు.ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో జిల్లాలో ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా ముగిసిందని,రానున్న మున్సిపల్ ఎన్నికలను కూడా అదే స్పూర్తితో నిర్వహించాలని,ఓటర్లు విధిగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు.18 ఏళ్ళు నిండిన వెంటనే ఓటరుగా నమోదు అయ్యేలా ఎలక్షన్ కమిషన్ యువతకు వెసులుబాటు కల్పించిందని సూచించారు.ఎన్నికలలో ఎలాంటి ప్రలోభాలకు ప్రభావితం కాకుండా ఓటు వేయాలని పిలుపునిచ్చారు. అడిషనల్ కలెక్టర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ.. జాతి,కుల, మత, లింగ,వర్ణ భేదాలు,బడుగు,బలహీన వర్గాలు అనే తేడా లేకుండా పద్దెనిమిదేళ్లు దాటిన పౌరులందరికీ రాజ్యాంగం ఓటు హక్కును ప్రసాదించిందని అన్నారు. ప్రజాస్వామ్యంలో ఓటు అనే ఆయుధంతో ఓటర్లు తమకు నచ్చిన వారిని పాలకులుగా ఎన్నుకునే అవకాశం రాజ్యాంగం కల్పించినందున,ఈ హక్కును ఓటర్లందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఓటు హక్కు ప్రాముఖ్యత, ఔన్నత్యం గురించి యువత ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఎన్నికల్లో క్రమం తప్పకుండా ఓటు హక్కును వినియోగించుకుంటున్న సీనియర్ సిటిజన్లను,కొత్తగా నమోదైన యువ ఓటర్లను జిల్లా యంత్రాంగం తరపున జ్ఞాపికలు బహూకరించి సత్కరించారు.కొత్త ఓటర్లకు ఎన్నికల గుర్తింపు కార్డు



అందజేశారు.ఈ కార్యక్రమంలో డీఆర్డీఓ సాయాగౌడ్,కలెక్టరేట్ ఏ.ఓ ప్రశాంత్,ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు బాలరాజు,నార్త్ తహసీల్దార్ విజయ్ కాంత్,వివిధ శాఖల అధికారులు,ఉద్యోగ సంఘాల ప్రతినిధులు,విద్యార్థిని,విద్యార్థులు,అధికసంఖ్యలో ఓటర్లు పాల్గొన్నారు.

## మహనీయుల త్యాగాల కిర్తిపతాకం, "గణతంత్ర" భారతదేశం

**నేడు 77రిపబ్లిక్ డే వేడుకలకు**

**యావత్ దేశం ముస్తాబు**

**వికసిత భారత్ అభివృద్ధికి**

**మొక్కవోని కార్యకృషి**

**వేళ్ళూనుతున్న లంచావినీతి**

**దేశ సంపదంతా సంపన్నుల పిడికిళ్లలో**

**స్వతంత్ర దేశంలో నేటికీ తాండవిస్తున్న**

**విస్తుగొలిపే ఆకలి కేకలు**

వైరా, నేటి శుభోదయ ::: దేశం పుట్టింది మొదలు స్వదేశంలో, రాజులు రాజ్యాల పాలనలో ప్రజలు సుబిక్షంగా విలసిల్లినా, అ తధనంతర పరిణామాల్లో ఏర్పడ్డ సంస్థానాలకు తోడు ఎన్నో విదేశీ దండయాత్రపోరాటాలతో అసువులు బాసిన నాటి రాజుల కాలం ముగింపుతో నవాబులు, దొరలు, గాడీల,విదేశీయుల కర్కశత్వ పాలనతో నాటి ప్రజలు నెత్తిన బానిస పొద్దు పొడవంతో,ఆకలి కేకలతో అలమటిస్తూ పీనుగలెత్తిన దుర్వస్థ సమాజంపై నాటి మహనీయులు నడుం బిగించి స్వతంత్ర పోరాటమెత్తి, ప్రాణ త్యాగాలు అర్పిస్తూనే మరణమా. స్వాతంత్రమా అనే పంథాతో ముందుకు సాగి స్వతంత్ర భారత దేశాన్ని సాధించి పెట్టిన నాటి మహనీయుల పోరాట కీర్తి ఘనత అజరామమే.. అట్టి నేడు స్వేచ్ఛా వాయువులతో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ లాంటి మేధావులు సారథ్యంలో, ప్రపంచంలోనే అతిపెద్దదైన భారత రాజ్యంగాన్ని సొంతంగా రూపొందించి,1950 జనవరి 26న అధికారికంగా భారత శాసనంగా ఆమోదించుకొని ప్రత్యేక పరిపాలనకు పునాదులద్దినారు.దీనితో మనదేశం పరిపూర్ణంగా స్వేచ్ఛ, సమానత్వం,సార్వభౌమ, సామ్యవాద,లౌకిక ప్రజాస్వామ్య గణతంత్ర దేశంగా విరాజిల్లుతూ పేదరికం లేని విరక్షత భారత్ లక్ష్య సాధనగా ప్రభుత్వాలు అభివృద్ధికి పురోభివృద్ధి బాటలు పడుతూ నేడు 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు యావత్ దేశ ప్రజలు జరుపుకోవడం సంగర్వసంతోషమే. అట్టి పండుగలో దేశ ప్రజలమైన మనమందరం కూడా పాలి భాగస్తులమై, మహనీయులకు ఘన నివాళులర్పించి,జాతీయ జండాకు వందనం సమర్పించడం మన భాద్యత. వికసిత భారత్ లక్ష్యంగా మొక్కవోని కార్యాకృషి. భారతదేశానికి స్వాతంత్రం సాధించుకున్న నాటినుండి నేటి వరకు ఆయా ప్రభుత్వాల పాలకులు అకుంఠిత దీక్షతో పేదరికం లేని సమాజాన్ని నిర్మించాలని లక్ష్యంగా ముందుకు సాగుతూ, అభివృద్ధి,సంక్షేమ,పథకాల ద్వారా ప్రజలకు మెరుగైన జీవన వసతులు కల్పించేలా బహుళ



ప్రాయోజిత కార్యక్రమాలు చేపడుతూ పేదరికం చాలావరకు తగ్గించడంలో మొక్కవోని కార్యకృషి వహించిన ఘనత ప్రపంచానికి ఆదర్శపాతం. వేళ్ళూనుకుంటున్న అవినీతి. మహనీయుల త్యాగాలతో ఏర్పడ్డ ఇంత పెద్ద ప్రజాస్వామ్య దేశంలో కలెక్టర్ మొదలుకొని అటెండర్ ఉద్యోగి వరకూ..? కొందరు ప్రబుద్ధులు అవినీతి లంచావతారులుగా ఏర్పడి దేశ సంపదను అందిన కాడికి దోచుకుంటూ, పోగేసిన నల్లధనాన్ని దేశవిదేశాల బ్యాంకులు, స్విస్ బ్యాంకుల్లో గుట్టు చప్పుడు కాకుండా దాచి ప్రజాభివృద్ధికి కంటకకుంటుగా మారిందనడంలో అతిశయోక్తి కాదనడానికి సాక్షాత్తు ప్రధాని మోడీనే ఎన్నికల మేనిఫెస్టోలో విదేశాల్లో ఉన్న వేల కోట్ల నల్లధనాన్ని భారత్కు రప్పించి ప్రజలకు పంచుతామనే హామీ ఇచ్చిన మాట తెలిసిందే కాగా, కాగా ఆ దిశగా ప్రభుత్వాలు ముందడుగు వేయకపోవడం వెనుక అంతర్యం ప్రజలకు తెలవాల్సి ఉంది. అందుకు మరో నిదర్శనమే గత 2024-2025వ సంవత్సరంలో, సెంట్రల్ విజిలెన్స్ కమిషన్ వారు ఇచ్చిన నివేదిక ప్రకారం ఆయా అవినీతి దర్యాప్తు సంస్థలైన సిబిఐ 807,ఏసీబీ 502,ఈడి775 మందిని పలు అవినీతి ఆరోపణల కేసుల్లో పట్టొకొని దర్యాప్తు చేపడుతుండగా, ఇటు ఒక్క తెలంగాణ రాష్ట్రంలో గత 2025లో 199మందిని పట్టుకొని దర్యాప్తు చేయడం గమనార్హం కాగా ఇది 2023తో పోల్చుకుంటే 60శాతం పెరిగిందని కణంకాల మాట. కాగా ఇట్టి అవినీతి అత్యధికముగా రెవిన్యూ, నీటిపారుదల శాఖల్లోనే అవినీతి కేసులు కావడం గమనార్హం. కాగా ఇట్టి అవినీతిపై ప్రభుత్వాలు ఎన్ని చట్టాలు తెచ్చినా కూడా అవినీతి మూకలకు జంకు బెంకు లేకపోవడం వెనుక ఆంతర్యం ప్రభుత్వాల ఉదాసీనత, భాద్యతను ప్రశ్నిస్తుందనేది వాస్తవం.. దేశంలో నేటికీ విస్తుగొలుపేలా ఆకలి కేకలు. నేడు 77 ఏళ్ల స్వాతంత్ర దేశంలో పూర్వంతో పోలిస్తే దేశంలో నేటికీ ఆకలి కేకలు తగ్గినా కూడా అదే నాటి విస్తు గొలుపే ఆకలి కేకలు నేటికీ దేశంలో అనేక చోట్ల తాండవిస్తూ ఉండడం కొసమెరుపు. దీనికి గల ప్రధాన కారణం ఆర్థిక వెనుకబాటు, సరైన విద్య, వైద్య,మౌలిక సదుపాయాలు లేకపోవడం దేశ సంపద అందరకు సమానంగా అందేలా చూడడంలో ప్రభుత్వాలు ముందుకు పోవడంలో వెనుకబడడమే ప్రధాన కారణం. కాగా నేటి గణతంత్ర భారతదేశంలో మహనీయులు కలలుగన్న భారతీయ బిడ్డలంగా బాధ్యతతో ముందడుగు వేసి పేదరికం లేని సమాజాన్ని నిర్మించడానికి ముందుకు వచ్చి అట్టికాలను సహకారం చేసి ప్రపంచ ఖ్యాతిగా భారత్ ను నేలకొపడంలో కృషి చేయాలని ప్రజల తరుపున మహనీయులకాంక్ష.

## గణంగాపోచమ్మ బోనాలు నిర్వహించిన

### - గ్రామ సర్పంచ్ మేడారం వీర్ పాల్



మంథని/పెద్దపల్లి, జనవరి- 25 నేటి శుభోదయ: పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం నంది మేడారం గ్రామంలో సమ్మక్క సారలమ్మ జాతర పురస్కరించుకొని ముందస్తుగా గ్రామంలో పోచమ్మ బోనాలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ మేడారం వీర్ పాల్ మాట్లాడుతూ ప్రతి ఏటా ప్రత్యేక సాంప్రదాయంగా కొలిచే అటువంటి శ్రీ సమ్మక్క- సారలమ్మ జాతరకు ముందుగా గ్రామం నుండి పోచమ్మ బోనాలు ఎత్తుకొని గ్రామ పోచమ్మకు బోనాలు సమర్పించుకొని గ్రామంలోని కుటుంబ సభ్యులు అందరిని కూడా ఆ పోచమ్మ తల్లి, సమ్మక్క- సారలమ్మ తల్లి చల్లగా చూడాలని ఆ పోచమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మేడారం వీర్ పాల్-అనూష దంపతులు, ఉప సర్పంచ్ అరిగే రవి దంపతులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన సర్పంచ్ అలూరి జగదీష్ కుమార్

### సొంత పొలంలోనే క్రీడాకారులకు క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన సర్పంచ్



(నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం జనవరి25:): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని హబీబుల్లగూడ గ్రామంలో గ్రామ సర్పంచ్ అలూరి జగదీష్ కుమార్ గ్రామంలో క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించడం జరిగింది . క్రీడాకారులకు ఆటస్థలం లేకపోవడంతో క్రీడాకారులను ప్రోత్సహిస్తూ తన సొంత పొలంలోనే క్రికెట్ గ్రౌండ్ ఏర్పాటు చేసి మానవత్వాన్ని చాటుకున్నారు సర్పంచ్ కి క్రీడాకారులు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేశారు ఈ యొక్క కార్యక్రమంలో ఉప సర్పంచ్ మంద రాజేందర్ వార్డు మెంబర్లు బండారి కరుణాకర్ మరియు బిఆర్ఎస్ పార్టీ నాయకులు యువకులు పెద్ద సంఖ్యలో ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది

## ఘనంగా శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి కళ్యాణం

### ముఖ్యఅతిథిగా కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



నేటిశుభోదయ: తలకొండపల్లి: తలకొండపల్లి మండలంలోని చుక్కాపూర్ గ్రామ శివారు ప్రాంతంలోని వెలసిన శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆదివారం శ్రీదేవి భూదేవి సమేత చెన్నకేశవ స్వామి కళ్యాణం కన్నుల విందువుగా కొనసాగింది. ఈ



కళ్యాణ మహోత్సవానికి ముఖ్య అతిథులుగా హాజరైన కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డికి ఆలయ పూజారులు పూర్ణ కుంభముతో స్వాగతం పలికి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. చెన్న కేశవుడి కళ్యాణాన్ని పచ్చని మామిడి తోరణాలు బాజా భజంత్రీలతో వేద బ్రాహ్మణులు రామ శంకర శర్మ, ఆంజనేయ శర్మ,వెంకటేశ్వర శర్మ,శ్యామ్ శర్మ,శ్రీనివాసామూర్తి శర్మ,పట్టాభి రామశర్మల మంత్రోచ్ఛనుల మధ్యన కళ్యాణం ఘనంగా నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవంలో దంపతులు ఏమిరెడ్డి ప్రియాంక పాండురంగారెడ్డి, గౌరీ శ్రీనివాసరెడ్డిలు స్వామివారి కళ్యాణాన్ని భక్తి శ్రద్దలతో ఘనంగా జరిపించారు. అనంతరం భక్తులకు అన్నదానాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి శీ9మాట్లాడుతూ దైవ సంకల్పం ఎంతో గొప్పదని,గ్రామాలలో ప్రజల మధ్య స్నేహం భక్తి భావంతో మెలుగుతూ అందరూ కలిసిమెలిసి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు శ్యాంసుందర్ గుప్తా, వార్డు సభ్యులు ఉప సర్పంచ్ లావణ్య శ్రీనివాస్,చంద్రకుమార్,రాకేష్, నాయకులు ఏమి రెడ్డి రంగారెడ్డి, మధుసూదన్ రెడ్డి, బుచ్చిరెడ్డి, ఏరువ రాజలింగం, కుమార్ యాదవ్, కుమ్మరి రఘు,మాకం నరసింహులు,యాదయ్య, చీపునుంతల మాజీ సర్పంచ్ రఘుపతి, మధు,నిరంజన్, మహేష్,రాఘవేందర్ రెడ్డి,శేఖర్ రెడ్డి, కడ్తాల్ గూడూరు శ్రీనివాస్ రెడ్డి,సురేందర్ రెడ్డి, పెద్దయ్య గౌడ్ గ్రామస్తులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మీ నరసింహ ఎలక్ట్రికల్ షాప్ ను ప్రారంభించిన సుదర్శన్ రెడ్డి



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జనవరి 25 నేటి శుభోదయ: ఆదివారం నిజామాబాద్ లోని దుబ్బాలో రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్



మానాల మోహన్ రెడ్డి కుమారుడి యొక్క శ్రీ లక్ష్మీ నరసింహ ఎలక్ట్రికల్ ఏజెన్సీ ను రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు,బోధన్ ఎమ్మెల్యే పి.సుదర్శన్ రెడ్డి ప్రారంభించారు. ఆయనతో పాటు రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి,మాజీ ఎమ్మెల్సీ అరికెల నర్సారెడ్డి,డిసిసి అధ్యక్షులు నగేష్ రెడ్డి,రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహేర్ బిన్ హందాన్,రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్ రెడ్డి,నూడా చైర్మన్ కేశ వేణు,గ్రంథాలయ చైర్మన్ అంతరెడ్డి రాజారెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జన విజ్ఞాన వేదిక నూతన జిల్లా కమిటీ ఎన్నిక



మంథని/పెద్దపల్లి, జనవరి-25 నేటి శుభోదయ:: పెద్దపల్లి జిల్లా జన విజ్ఞాన వేదిక నూతన జిల్లా కమిటీ ఎన్నికలు ఆదివారం పెద్దపల్లిలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి అలవాల నాగేశ్వర్ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గతంలో జన విజ్ఞాన వేదిక చేపట్టిన వివిధ కార్యక్రమాల ద్వారా సమాజంలో ఉన్న మూఢనమ్మకాలు, రుగ్మతలను తొలగించే ప్రయత్నం జరిగిందన్నారు. సమాజ శ్రేయస్సు కోసం సైన్స్?ను ప్రజల జీవితాల్లో ఎలా ఉపయోగించుకోవాలో చైతన్యం కలిగిస్తూ ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం నూతన జిల్లా కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా గౌరవ అధ్యక్షులుగా సురేందర్, మల్లేష్, శ్రీనివాస్?లను ఎంపిక చేశారు. అధ్యక్షుడిగా డానీయేల్, ప్రధానకార్యదర్శిగా లక్షణ్?ను ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా స్వామి, పోచయ్య, నరేష్, వెంకటలక్ష్మి, సునీతలను, కార్యదర్శులుగా రాజేశ్వర్‌రావు,స్వామి, కరుణశ్రీ,షకీల్, రహీమ్, శ్రీవిష్ణు,శ్రీనివాస్, సదానందంలను ఎంపిక చేశారు. కోశాధికారిగా కొమురయ్యను ఎన్నుకున్నారు.

# నిజామాబాద్‌లో కాంగ్రెస్ భారీ సమీక్ష సమావేశం




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జనవరి 25 నేటి శుభోదయ: నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ సహా జిల్లాలోని ఇతర మున్సిపాలిటీలపై కాంగ్రెస్ జెండా ఎగురవేయడమే లక్ష్యంగా నాయకులు సమరశంఖం పూరించారు."సర్వేలో ముందున్న వారికే టికెట్లు"అనే నినాదంతో అభ్యర్థుల ఎంపిక పారదర్శకంగా ఉంటుందని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ అలీ షబ్బీర్ మాట్లాడుతూ.. కష్టపడి పనిచేసే కార్యకర్తలకు గుర్తింపు.మైనారిటీల మద్దతుతో క్లీన్ స్వీప్.కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి ప్రజల్లో చెప్పుకొని సులువుగా గెలవచ్చు.అభ్యర్థుల ఎన్నిక సర్వే ప్రకారమే జరుగుతుంది.టికెట్లు ఆశించేవారు వార్డులోనే ఉండి ప్రచారం చేసుకోవాలి.నిజామాబాద్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి తిరుగులేదని,గత పార్లమెంట్ ఎన్నికల ఉత్సాహాన్ని మున్సిపల్ ఎన్నికల్లోనూ కొనసాగించాలని పిలుపునిచ్చారు.ప్రతి వార్డులో పార్టీ క్యాడర్ సమన్వయంతో పనిచేయాలి.గత పదేళ్లలో జరగని అభివృద్ధిని ఈ రెండు ఏళ్లల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వం పట్టాలెక్కించిందని ప్రజల్లోకి తీసుకెళ్లాలి.కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ మైనారిటీలు,బడుగు బలహీన వర్గాల పక్షాన ఉంటుందని,మున్సిపల్ ఎన్నికల్లో వీరందరి మద్దతుతో మెజారిటీ స్థానాలను గెలుచుకుంటామని ధీమా వ్యక్తం చేశారు.

### ఉత్తమ్ కుమార్ రెడ్డి భారీ నీటిపారుదల శాఖ మంత్రి,జిల్లా మున్సిపల్ ఎన్నికల ఇంచార్జ్ మాట్లాడుతూ..

సర్వే ఆధారంగానే టికెట్ల కేటాయింపు.గ్రూపు రాజకీయాలకు తావులేదు.మున్సిపల్ ఎన్నికల ఇంచార్జ్ హోదాలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి దిశానిర్దేశం చేస్తూ కీలక వ్యాఖ్యలు చేశారు.టికెట్లు ఆశించే వారు తమ వార్డుల్లో పట్టు సాధించాలి.ప్రతి వార్డులో శాస్త్రీయంగా సర్వే నిర్వహిస్తాం.ప్రజల్లో ఎవరికైతే ఆదరణ ఉంటుందో,ఎవరు గెలుపు గుర్రాలుగా కనిపిస్తారో వారికే టికెట్లు దక్కుతాయి.సిఫార్సులకు తావులేదు.?ప్రభుత్వ సంక్షేమం ఆరు గ్యారెంటీల అమలు,ప్రజా పాలనపై ప్రజల్లో ఉన్న సానుకూలతను ఓట్లుగా మలచుకోవాలి.మున్సిపాలిటీల్లో పెండింగ్?లో ఉన్న నిధుల విడుదల,అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి సారించాం.ఎన్నికల నాటికి నిజామాబాద్ ముఖచిత్రం మారబోతోంది.కార్యకర్తలు ఐక్యంగా ఉండి బీజేపీ,బీఆర్ఎస్ కుట్రలను తిప్పికొట్టాలి.

### టిపిసిసి అధ్యక్షులు,ఎమ్మెల్సీ? మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. "నిజామాబాద్ గడ్డపై కాంగ్రెస్ జెండా

ఎగరాలి - క్రమశిక్షణే ముఖ్యం".బిజెపి అభివృద్ధిని పక్కన పెట్టి కులాల మతాల మధ్య చిచ్చుపెట్టి ఎన్నికల్లో లబ్ది పొందాలని చూస్తుంది.మతం గుండెల్లో ఉండాలి భక్తి గుడిలో ఉండాలి.అభివృద్ధితో పోటీ పడాలి తప్ప కులాల పేరు మీద మతాల పేరు మీద కాదు.?కార్యకర్తలే పార్టీకి ప్రాణం పదవుల కోసం పాకులాడకుండా పార్టీని గెలిపించే బాధ్యత అందరూ తీసుకోవాలి.ఇందిరమ్మ రాజ్యం తెచ్చుకున్నాం,ఇప్పుడు ఇందిరమ్మ మున్సిపాలిటీలను నిర్మించుకోవాలి.?వార్డుల వారీగా ఇంచార్జిలను నియమిస్తాం.అభ్యర్థుల ఎంపికలో బీసీలకు,మహిళలకు సముచిత స్థానం కల్పిస్తాం.ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి చేరుతున్నాయి.నిజామాబాద్ కార్పొరేషన్ పై కాంగ్రెస్ జెండా ఎగరవేయడం ద్వారా జిల్లా అభివృద్ధిని మరింత వేగవంతం చేస్తామని ప్రకటించారు.

### ప్రభుత్వ సలహాదారు,బోధన్ ఎమ్మెల్యే ప్రొద్దుటూరు సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ..

"ఐక్యతతోనే విజయం సాధ్యం".జిల్లాలోని నాయకులందరూ విభేదాలు పక్కన పెట్టి ఒకే తాటిపైకి రావాలి.మున్సిపల్ ఎన్నికలు మన ప్రభుత్వ పనితీరుకు నిదర్శనం.ప్రతి కార్యకర్త సోషల్ మీడియా ద్వారా,ఇంటింటికీ తిరిగి ప్రభుత్వం చేస్తున్న పనులను వివరించాలి.నిజామాబాద్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ అత్యధిక మున్సిపాలిటీలను కైవసం చేసుకుంటుందనే నమ్మకం నాకుంది" అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ చైర్మన్లు,జిల్లా అధ్యక్షులు,పట్టణ అధ్యక్షులు,కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## కొండూరులో పాలమల్లయ్య జాతర



నిజామాబాద్ జిల్లా రూరల్ ప్రతినిధి సిరికొండ మండలం (నీటి శుభోదయ)జనవరి 25.: సిరికొండ మండలం కొండూరు గ్రామంలో శ్రీ పాలమల్లయ్య జాతర ఉత్సవాలు ఆదివారం ఘనంగా జరిగాయి. శనివారం రాత్రి స్వామివారి కథ కార్యక్రమం నిర్వహించగా ఆదివారం ఉదయం భక్తులు భక్తిశ్రద్ధలతో అగ్నిగుండం ప్రవేశం చేశారు. మహిళలు బోనాలు, మంగళహారతులతో ఊరేగింపు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ కమిటీ వారు భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ప్రజలు, చుట్టుపక్కల గ్రామాల వారు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### రూ.4.83 కోట్లతో సోనీ ఫంక్షన్ హాల్ సమీపంలో

## బ్రిడ్జి పనులకు భూమి పూజ

### - అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జనవరి 25 నేటి శుభోదయ: ఇందూరు నగరంలోని సోనీ ఫంక్షన్ హాల్ సమీపంలో సుమారు రూ.4 కోట్ల 83 లక్షల వ్యయంతో చేపట్టనున్న బ్రిడ్జి నిర్మాణ పనులకు అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ భూమి పూజ నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..గత 9--10 సంవత్సరాలుగా నిలిచిపోయిన ఈ బ్రిడ్జి నిర్మాణ పనులను అసెంబ్లీలో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, నిధులు మంజూరు చేయించగలిగామని తెలిపారు. ఈ నిధులతో బ్రిడ్జి పనులకు మోక్షం లభించిందని పేర్కొన్నారు.బ్రిడ్జి నిర్మాణం పూర్తయితే అమ్మ వెంచర్,రింగ్ రోడ్ ప్రాంతాలకు రాకపోకలు మరింత సులభమవుతాయని,అలాగే భవిష్యత్తులో అండర్?గ్రౌండ్ డ్రైనేజీ అభివృద్ధికి కూడా అనుకూలంగా ఉంటుందని ఎమ్మెల్యే వివరించారు.ఇందూరు అర్బన్ నియోజకవర్గంలో ప్రస్తుతం ప్రతి డివిజన్?కు కోటి రూపాయల



చొప్పున చేపడుతున్న అభివృద్ధి పనులు కేవలం ఆరంభమేనని,రానున్న రోజుల్లో మరింత పెద్ద స్థాయిలో అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని స్పష్టం చేశారు.అభివృద్ధి పనుల్లో ఎక్కడా ఆలస్యం లేకుండా ఫాస్ట్ ట్రాక్?లో పనులు పూర్తి చేయాలనే లక్ష్యంతో ముందుకు వెళ్తున్నామని తెలిపారు.అలాగే ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనులకు సంబంధించి కాంట్రాక్టర్లకు బిల్లులు వెంటనే మంజూరు చేసి పనులు నిరాటంకంగా సాగేలా సహకరించాలని డిమాండ్ చేశారు.ఇందూరు అర్బన్?ను అభివృద్ధిలో ముందంజలో నిలిపే దిశగా నిరంతరం కృషి చేస్తానని ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ న్యాలం రాజు,బీజేపీ నాయకులు,ఎల్లమ్మ గుట్ట మున్నూరు కాపు సంఘం కమిటీ సభ్యులు,అమ్మ వెంచర్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మై ఇండియా మై ఓటు అంశం పై వ్యాసరచన పోటీలో.

### జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి చేతుల మొదటి బహుమతి.
### మొదటి బహుమతి గెలుచుకున్న ఇమ్రాన బేగం.
### టీఎస్ యుటిఎఫ్ మంచాల మండలం అధ్యక్షుడు డాక్టర్ అజ్మత్ ఖాన్ సంతోషాన్ని వ్యక్తపరిచారు.




ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ)ప్రతినిధి జనవరి 25: ఆదివారం ఇబ్రహీంపట్నం నియోజకవర్గ కేంద్రంలోని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన జాతీయ ఓటర్స్



దినోత్సవము సందర్భంగా భారత ఎన్నికల సంఘం నిర్వహించిన మై ఇండియా, మై ఓట్, అనే అంశం పై కలెక్టర్ కార్యాలయం లో జరిగిన వ్యాస రచన పోటీలో పాల్గొని మొదటి స్థానంలో నిలిచిన తెలంగాణ ఆదర్శ పాఠశాల ఆరుట్ల విద్యార్థి ఇమ్రాన బేగం రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి చేతులమీదుగా ప్రశంసా పత్రము అందుకొని కలెక్టర్ ద్వారా అభినందనలు అందుకున్నారు.ఈ సందర్భంగా మంచాల మండల టీఎస్ యుటిఎఫ్ అధ్యక్షులు డాక్టర్ అజ్మత్ ఖాన్ ఇమ్రాన బేగం ను ప్రత్యేకంగా అభినందించారు. " మై ఇండియా, మై ఓట్ "అనే అంశం పైన వ్యాస రచన పోటీలో పాల్గొని మొదటి స్థానం లో నిలిచి, ఆమె తన తల్లిదండ్రులైన యాఖుబ్ కి, చదివిన పాఠశాలకు ఉపాధ్యాయులకు, మంచాల మండలానికే గర్వ కారణం గా నిలిచారన్నారు.ఇమ్రాన బేగం భవిష్యత్ లో ఇంకా మంచి, మంచి అవార్డులు అందుకో వాలన్నారు.

## రాజస్థాన్ శిక్షా సమితి అధ్యక్షులుగా వల్లబ్ సారడా నియామకం



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జనవరి 25 నేటి శుభోదయ: రాజస్థాన్ శిక్షా సమితి (హరిచరణ్ మార్వాడి స్కూలు)నూతన అధ్యక్షులుగా వల్లబ్ సారడా ఎన్నికయ్యారు.శనివారం రాత్రి బస్టాండ్ ప్రక్కన గల హరిచరన్ మర్వాడి స్కూలులో నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు,హరిచరణ్ శిక్షా ట్రస్ట్ చైర్మెన్ ప్రేమలతా అగర్వాల్ హాజరయ్యారు.నూతన కమిటీ సభ్యులచే ఆమె ప్రమాణ స్వీకారం చేయించారు.ఈ సందర్భంగా ప్రేమలతా అగర్వాల్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి విద్య అందించాలని,విద్యాభివృద్ధికి నూతన కమిటి పని చేయాలని ఇందుకు తన వంతు సహకారాన్ని అందిస్తానని అన్నారు.రాజస్థాన్ శిక్షా సమితి కి మంచి పేరు ఉందని మరింతగా విద్యా వ్యాప్తికి నూతన కమిటీ పని చేయాలని కోరారు.భవిష్యతులో ఆధునిక నూతన,శాస్త్రీయ విద్యా విధానాలను ప్రవేశపెట్టాలని సూచించారు.రాజస్థాన్ శిక్షా సమితి ఆధ్వర్యంలో విద్యార్థుల భవిష్యత్తే లక్ష్యంగా తన పూర్తి సమయాన్ని కేటాయించి కృషి చేస్తానని నూతన అధ్యక్షులు వల్లభ్ సారడా హామి ఇచ్చారు.




### నూతన కమిటీ

రాభస్థాన్ శిక్షా సమితి నూతన కమిటి అధక్షులుగా వల్లభ్ సారడా,ఉపాధ్యక్షులు గా నరేష్ తివారీ,సెక్రటరీగా జితేందర్ మాలినీ,జాయింట్ సెక్రటరీ గా రాజేదపాండే,కోశాధికారి గా శ్రీకాంత్ జవర్ లతో పాటు 15 మంది కార్యవర్గ సభ్యులు ఎన్నికయ్యారు.

## శివాలయంలో మాజీ ఎంపీపీ శ్రీనివాస్ యాదవ్ ప్రత్యేక పూజలు



నేటిశుభోదయ: తలకొండపల్లి: తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామంలోని శివాలయంలో రథసప్తమి సందర్భంగా మహా శివుడికి తలకొండపల్లి మాజీ ఎంపీపీ శ్రీనివాస్ యాదవ్ అభిషేకంతో ప్రత్యేక పూజలు చేశారు.అదే విధంగా శివ స్వాములకు మాజీ ఎంపీపీ శ్రీనివాస్ యాదవ్ బిక్ష ఏర్పాటు చేసి ఆశీర్వాదం తీసుకున్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచి వానరాసి రాములమ్మ, వెంకటేష్, ఉప సర్పంచి విజయలక్ష్మి విజయ్ కుమార్, నరేందర్ గౌడ్,విష్ణువర్ధన్, వి.శేఖర్,రాజు, రమేష్ యాదవ్,శివ స్వాములు పాల్గొన్నారు.

## ఘనంగా కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరణ

### 3వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా జంగం రమేష్ గౌడ్



గజ్వేల్ నియోజకవర్గం 25 జనవరి 2026 : నేటి శుభోదయ: సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 3వ వార్డులో వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జంగం రమేష్ గౌడ్ తో కలిసి మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అంటే ప్రజా ప్రభుత్వమని, రెండు సంవత్సరాలు ప్రజా పాలనలో 6 గ్యారంటీలకు గాను 5 గ్యారంటీలు ఇవ్వడం జరిగిందని, వచ్చే మున్సిపల్ ఎలక్షన్లో గజ్వేల్ మున్సిపల్ పీఠం కాంగ్రెస్ కైవసం చేసుకుంటుందని, ఫామ్ హౌస్ కే పరిమితమైన ఎమ్మెల్యే కేసీఆర్ గజ్వేల్ సమస్యలు పట్టించుకోవడంలేదని, గజ్వేల్ ప్రజలు కేసీఆర్ కు తగిన బుద్ధి చెప్పాలని కోరారు. 3వ వార్డు నుండి జంగం రమేష్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేస్తున్నారని, వారిని 3వ వార్డు ప్రజలు ఆశీర్వదించి భారీ మెజారిటీతో గెలిపించాలన్నారు. అనంతరం 3వ వార్డు ప్రజలు మాట్లాడుతూ జంగం రమేష్ గౌడ్ వార్డు ప్రజలకు ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవా కార్యక్రమాలు ఎన్నో చేశాడని, 3వ వార్డు ప్రజలందరం నిర్ణయించ

## పేకాట స్థావరంపై సిసిఎస్ మెరుపు దాడి



**(నేటి శుభోదయ): ఆదివారం నిజామాబాద్ పోలీస్ కమీషనర్ పి.సాయి చైతన్య ఆదేశాల మేరకు సిసిఎస్ ఏ.సి.పి ఇంచార్జ్ మస్తాన్ ఆలి సూచనల మేరకు ఇన్స్పెక్టర్ డి.సాయినాథ్,ఎస్.ఐ గోవింద్ సిబ్బందితో కలిసి 4వ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని తిరుమల టాకీస్ రోడ్డు దగ్గరలో ఉన్న ఒక గదిలో పేకాట స్థావరం పై రైడ్ చేసి 4గురు పేకాట రాయుళ్ళను,10,350/- రూపాయలు నగదు,4 సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకొని తదుపరి చర్య నిమిత్తం 4వ టౌన్ పోలీస్ స్టేషన్ ఎస్హెచ్ఓకి అప్పగించారు.**

నేటి శుభోదయ
ప్రతి క్షణం - ప్రజల కోసం
తెలుగు దినపత్రిక

సోమవారం - 26 - జనవరి - 2026

# మండల ఆర్ఎంపి,పిఎంపి వైద్యసంఘం నూతన కార్యవర్గం ఎన్నిక



నిజామాబాద్ జిల్లా రూరల్ ప్రతినిధి ఇంచార్జ్ భీంగల్ మండలం (నేటి శుభోదయ) జనవరి 25. : భీంగల్ మండలకేంద్రంలో ఆర్ఎంపి మరియు పిఎంపి వైద్యుల సంఘం అధ్యక్షుడిగా కూని జితేందర్ ఎన్నికయ్యారు. ఆదివారం జరిగిన కార్యవర్గ ఎన్నికల్లో ఉపాధ్యక్షులుగా గంగారపు గంగాధర్, మంజుల, కార్యదర్శిగా కూనే రమేష్ ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు జితేందర్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో బాధ్యతలను అప్పగించిన సభ్యులందరికీ ధన్యవాదాలు తెలిపారు. సంఘం అభివృద్ధికి సభ్యుల సమస్యల పరిష్కారనికి ఎల్లప్పుడూ కృషి చేస్తానని పేర్కొన్నారు.

# 2వ వార్డులో కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరించిన

## సిద్దిపేట జిల్లా అధ్యక్షురాలు ఆంక్ష రెడ్డి



గజ్వేల్, 25 జనవరి 2026 : నేటి శుభోదయ: సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ రెండో వార్డులో ఆదివారం రోజు కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఆంక్ష రెడ్డి, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2వ వార్డ్ కౌన్సిలర్ అభ్యర్థిగా షహనాజ్ సమీర్ ను కాంగ్రెస్ పార్టీ తరపున బలపరచడం జరిగిందన్నారు. షహనాజ్ సమీర్ ను వార్డు ప్రజలు ఆశీర్వదించి భారీ మెజారిటీతో గెలిపించాలన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం లో గజ్వేల్ కు తీరని అన్యాయం జరిగిందన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలుపరచి అద్భుతమైన ప్రజాపాలన అందిస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రం దేశంలోనే అగ్రస్థానంలో ఉందన్నారు. కావున రాబోయే గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీలో కాంగ్రెస్ జెండా ఎగరవేయడం ఖాయమన్నారు. అలాగే గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ లోని 20 వార్డులలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎంఏ వహీద్, పట్టణ అధ్యక్షుడు మొనగారి రాజు ప్రధాన కార్యదర్శి నక్క రాములు గౌడ్ గజ్వేల్ ప్రజ్ఞాపూర్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు వార్డు సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# బిసిలు రాజకీయ ఎదుగుదలకు ఐక్యతగా పోరాడాలి ఆర్ కృష్ణయ్య



నేటి శుభోదయ వికారాబాద్ 25 జనవరి : వికారాబాద్ జిల్లాలో నూతనంగా ఎన్నికైన బీసీ సామాజిక వర్గ సర్పంచులకు తమ పూర్తి అండ ఉంటుందని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్. కృష్ణయ్య స్పష్టం చేశారు. వికారాబాద్ పట్టణంలోని గౌలి కార్ ఫంక్షన్ హాల్?లో నిర్వహించిన సన్మాన సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై, జిల్లా వ్యాప్తంగా గెలుపొందిన బీసీ సర్పంచులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆర్. కృష్ణయ్య మాట్లాడుతూ, గ్రామాల అభివృద్ధి కోసం కృషి చేస్తున్న బీసీ సర్పంచులకు ఎవరైనా రాజకీయంగా ఇబ్బందులు కలిగిస్తే అది సహించేది లేదని హెచ్చరించారు. బీసీ సర్పంచులు ధైర్యంగా ముందుకు వెళ్లి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని, వారికి ఏ విధమైన అడ్డంకులు ఎదురైనా బీసీ సంక్షేమ సంఘం తరపున అండగా నిలుస్తామని భరోసా ఇచ్చారు. అలాగే బీసీల రాజకీయ ఎదుగుదల కోసం అన్ని వర్గాల బీసీలు ఐక్యంగా పోరాటం చేయాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. ఈ సన్మాన సభలో ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ జ్ఞానేశ్వర్, మాజీ స్పీకర్ మధుసూదనాచారి, మాజీ మండలి చైర్మన్ స్వామి గౌడ్, బీసీ కమిషన్ మాజీ సభ్యుడు శుభప్రద్ పటేల్?తో పాటు బీసీ జేఏసి కన్వీనర్ జి లక్ష్మణ్ బి ఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు గోపాల్ బిసి సామాజిక వర్గానికి చెందిన పలువురు కీలక నేతలు పాల్గొని సర్పంచులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగి, బీసీల ఐక్యతను ప్రతిబింబించేలా ముగిసింది.

# నిజామాబాద్ గడ్డమీద కాంగ్రెస్ జెండా

## మేయర్ సీటును కైవసం చేసుకుంటాం

## రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి






నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జనవరి 25 నేటి శుభోదయ: నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించి మేయర్ పదవిని కైవసం చేసుకుంటామని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.నిజామాబాద్ మున్సిపాల్ కార్పొరేషన్ ఎన్నికల సమీక్ష సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే భూపతి రెడ్డి మాట్లాడుతూ..గత ప్రభుత్వం దశాబ్దం కాలం నగరాభివృద్ధిని నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత నిజామాబాద్ నగరంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయని తెలిపారు.నిజామాబాద్ నగరంలోని అన్ని డివిజన్ లు,అలాగే నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలోని ఆరు డివిజన్లలో కాంగ్రెస్ జెండా ఎగరేందుకు పార్టీ నాయకులు,కార్యకర్తలు కృషి చేయాలని కోరారు.కార్పొరేటర్ అభ్యర్థులకు టికెట్లు ఎవరికి వచ్చినా సమన్వయంతో పనిచేసి విజయం సాధించాలని సూచించారు.కాంగ్రెస్ ప్రభుత్వ అభివృద్ధి పథకాలు,అమలు చేస్తున్న కార్యక్రమాలను ఓటర్లకు చేరవేయాల్సిన అవసరాన్ని ఎత్తిచూపారు.ఈ సమావేశంలో రాష్ట్ర నీరుపారుదల శాఖ మంత్రి,సివిల్ సప్లై శాఖ మంత్రి,మున్సిపల్ ఎన్నికల ఇంచార్జి ఉత్తమ్ కుమార్ రెడ్డి,పీసీసీ అధ్యక్షుడు,ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్,ప్రభుత్వ సలహాదారులు సుదర్శన్ రెడ్డి,షబ్బీర్ అలీ,ఎమ్మెల్సీ వెంకట్,డీసీసీ అధ్యక్షుడు నగేష్ రెడ్డి,ఉర్దూ అకాడమీ సభ్యులు తహేర్ బిన్ హుందాన్,వ్యవసాయ కమిషన్ సభ్యులు గడుగు గంగాధర్,రాష్ట్ర కోఆపరేటివ్ చైర్మన్ మోహన్ రెడ్డి, కార్పొరేషన్ చైర్మన్ ఈరవత్రి అనిల్,నగర అధ్యక్షులు బొబ్బిలి రామకృష్ణ,నూడా చైర్మన్ కేశవేణు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# 27 న ఎమ్మెల్యే వెలుగోడు కు రాక

నేటి శుభోదయ- వెలుగోడు, నంద్యాల ప్రతినిధి : వెలుగోడు పట్టణానికి శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి 27 వ తేది వస్తున్నట్లు నియోజకవర్గం సమన్వయ కర్త అన్నారపు శేషిరెడ్డి, మండల అధ్యక్షులు అబ్దుల్ కలాం తెలిపారు. స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రం లో కొత్తగా ఏర్పాటు చేసిన ఎక్సరే యూనిట్ ను ఎమ్మెల్యే ప్రారంభిస్తారు. అలాగే మోడల్ స్కూల్ లో జరిగే కార్యక్రమం లో కూడా పాల్గొంటారని తెలిపారు.

# ఇనుప కడీల్లో భారతదేశం లేమామిడి కళాకారుడి అపూర్వ సృష్టి

## గ్రామం నుంచి గర్వకారణంగా మారిన ఇనుప కళాఖండం

## ప్రతిభను గుర్తించిన నాయకుడు -- ప్రోత్సహించిన పవన్ కుమార్ రెడ్డి



కేశంపేట,నేటి శుభోదయ ప్రతినిధి: మండల పరిధిలోని లేమామిడి గ్రామానికి చెందిన సంపంగి ఆంజనేయులు తన సృజనాత్మక ప్రతిభతో గ్రామస్థాయిని దాటి అందరి ప్రశంసలు అందుకుంటున్నారు. ఇనుప కడీలతో భారతదేశ చిత్రపటాన్ని అత్యంత నైపుణ్యంతో, అపార శ్రమతో రూపొందించి తన కళాత్మకతను చాటారు. ఈ ప్రత్యేక కళాఖండం దేశభక్తిని, కళాప్రతిభను ఒకే చోట ప్రతిబింబింపజేస్తోంది.ఆంజనేయులి ప్రతిభను గుర్తించిన బీజేపీ నాయకుడు పవన్ కుమార్ రెడ్డి మండల కేంద్రంలో ఆయనను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..గ్రామీణ ప్రాంతాల్లోని దాగి ఉన్న ప్రతిభను ప్రోత్సహిస్తేనే సమాజం ముందుకు సాగుతుందని పేర్కొన్నారు. ఇనుప కడీలతో రూపొందించిన భారతదేశ చిత్రపటం ఆంజనేయులి అంకితభావానికి నిదర్శనమని ప్రశంసించారు.అనంతరం ఆంజనేయులు మాట్లాడుతూ..భారతదేశ చిత్రపటంతో పాటు భారత రాజ్యాంగ నిర్మాత డా. బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటంతో పాటు ఇతర చిత్రాలను కూడా రూపొందించినట్లు తెలిపారు. తన కళను ప్రజలందరూ వీక్షించేలా ప్రభుత్వ మ్యూజియంలో ప్రదర్శించాలన్నది తన కల అని చెప్పారు. ఈ కార్యక్రమంలో దశరథం, శివకుమార్, యాదయ్య, గౌస్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు చీరలను పంపిణీ చేసిన

## పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు అర్ద సుధాకర్ రెడ్డి



నేటి శుభోదయ వికారాబాద్ 25 జనవరి : వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని వార్డు నెంబర్ 33, బిటిఎస్ కాలనీలో ఇందిరా మహిళా శక్తి స్వయం సహాయక సంఘాల ఆధ్వర్యంలో అక్కా--చెల్లెళ్లకు ముఖ్యమంత్రి మన తెలంగాణ ముఖ్యమంత్రివర్యులు శ్రీ రేవంత్ రెడ్డి కనుకగా, అలాగే తెలంగాణ శాసనసభ



స్పీకర్?, వికారాబాద్ శాసనసభ్యులు శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్ ఆదేశాల మేరకు ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ శ్రీ అర్ధం సుధాకర్ రెడ్డి ముఖ్యంగా పాల్గొని మహిళలకు చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శ్రీ అర్ధం సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో మహిళలకు పెద్దపీట వేయడం జరుగుతుందని, తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో మహిళలు కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. మహిళా సంక్షేమాన్ని ప్రధాన లక్ష్యంగా చేసుకున్న ఈ కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల పక్షాన నిలబడుతుందని స్పష్టం చేశారు. అలాగే రానున్న మున్సిపల్ ఎన్నికల్లో మహిళలంతా ఈ మహిళా పక్షపాతి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మెప్మా సభ్యులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# బిజెపి,కాంగ్రెస్ పాలనలో మత విద్వేషాలు ప్రభుత్వ ఉద్యోగులపై దాడులు జరగడం దారుణం

## నిజామాబాద్ అర్బన్ మాజీ ఎమ్మెల్యే గణేష్ బిగాలా




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జనవరి 25 నేటి శుభోదయ: ఆదివారం బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిజామాబాద్ అర్బన్ మాజీ ఎమ్మెల్యే గణేష్ బిగాల మాట్లాడుతూ.. బిజెపి,కాంగ్రెస్ పాలనలో మత విద్వేషాలు,విధుల్లో ఉన్న ప్రభుత్వ ఉద్యోగులపై దాడులు జరగడం తమకు ఎంతో ఆవేదనకు గురిచేసిందని అన్నారు.మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ఆదేశాల మేరకు అధికార కాంగ్రెస్ పార్టీకి సమయం ఇచ్చామన్నారు.ఇపుడు ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీయాల్సిన సమయం వచ్చిందన్నారు.బిఆర్ఎస్ పార్టీ పదేళ్ల కాలంలో నిజామాబాద్ నగరంలో ఎంతో అభివృద్ధి చేసి చూపించామన్నారు.నగర అభివృద్ధికోసం100 కోట్ల నిధులు 2022 సంవత్సరంలో బిఆర్ఎస్ ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు.ఆ నిధులతో 60 డివిజన్లలో అభివృద్ధి పనులు చేపడితే బీజేపీ ఎమ్మెలే క్లెయిమ్ చేసుకోవటం సిగ్గుచేటు అని దుమ్మెత్తి పోశారు.రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో నగర అభివృద్ధికోసం కేవలం10 కోట్లు కేటాయించారన్నారు. రాజకీయ వ్యవస్థ సరిగాలేకపోవటం వల్ల లా అండ్ ఆర్డర్,శాంతి భద్రతలు గాడి తప్పుతున్నాయన్నారు.ప్రజా సమస్యలపై నిత్య పోరాటం చేస్తామన్నారు.నిజామాబాద్ నగరపాలక సంస్థపై గులాబీ జెండా ఎగరవేసే వ్యూహాలు సిద్ధం చేసుకున్నామన్నారు.ఇకప్రజా నిర్ణయాన్ని ఆపే శక్తి ఎవరికీ లేదన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ నీతు కిరణ్,మాజీ నూడా చైర్మన్ ప్రభాకర్,సిరప రాజు,సుజిత్ ఠాకూర్,ఎన్.రాజు,బిఆర్ఎస్ కార్యకర్తలు,నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# యువత క్రీడలలో నిరంతరం పాల్గొనాలి

## ముదిరాజ్ సంఘం రాష్ట్ర చైర్మన్ బి.జ్ఞానేశ్వర్ ముదిరాజ్



రాజేంద్రనగర్,జనవరి25 (నేటి శుభోదయ):యువత క్రీడలను నిరంతరం ప్రాక్టీసు చేయడం వల్ల ఆరోగ్యంగా ఉంటారని ముదిరాజ్ కార్పోరేషన్ తెలంగాణ రాష్ట్ర చైర్మన్ బి.జ్ఞానేశ్వర్ ముదిరాజ్ అన్నారు.గణతంత్ర్య దినోత్సవాలను పురస్కరించుకుని ఆది, సోమవారాలలో రాజేం ద్రనగర్ నవజ్యోతి యూత్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రీడా పోటీలను ఆదివారం ఆయన సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాజిరెడ్డి తో కలసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..రాజేంద్రనగర్ నవజ్యోతి యూత్ క్లబ్ చాలా సంవత్సరాలుగా క్రీడాకారులను ప్రోత్సహిస్తు క్రీడాపోటీలను నిర్వహిస్తు వస్తుందని,ఇది శుభ పరిణామమన్నారు.క్రీడలు మానసిక ప్రశాంతత తో పాటు దేహ ధారుఢ్యాన్ని పెంచి యువత ఆరోగ్యంగా ఉండటానికి దోహదపడుతుందన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ స్థాయి క్రీడా కారులను ప్రోత్సహిం చడానికి సీఎం కప్ పోటీలను నిర్వహిస్తుందని,వాటిలో పాల్గొనాలనుకునే క్రీడా కారులు ఆన్ లైన్ లో తమ పేర్లను నమోదు చేసుకుని మండల,నియోజకవర్గ,జిల్లా,రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలలో పాల్గొనాలన్నారు. క్రీడాకారులకు ఎలాంటి ప్రోత్సాహం కావాలన్నా తాను దగ్గరుండి అందజేస్తానన్నారు. రాజేంద్రనగర్ నవజ్యోతి యూత్ క్లబ్ అధ్యక్షులు మంగలారం శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శి శ్యామల గంగాధర్,క్రీడల కార్యదర్శి ఎం ప్రవీణ్ కుమార్ లు మాట్లాడుతూ..వాలీబాల్ పోటీలను ఓపెన్ టు ఆల్ పేరుతో నిర్వహిస్తుండగా 16 జట్లు పోటీలో పాల్గొంటున్నాయన్నారు.మొదటి స్థానంలో



నిలిచిన జట్టుకు రూ.10వేలు,ట్రోఫిని,ద్వితీయ స్థానంలో నిలిచిన జట్టుకు రూ.5వేలు,ట్రోఫిని అందజేయడం జరుగుతుందన్నారు.పాఠశాల స్థాయి విద్యార్థులకు నిర్వహిస్తున్న కబడ్డీ పోటీలలో 14 జట్లు హాజరయ్యాయని, ఇందులో ప్రథమ స్థానంలో నిలిచిన జట్టుకు రూ.5వేలు,ద్వితీయ స్థానంలో నిలిచిన జట్టుకు రూ.3వేలు అందజేయడం జరుగుం దన్నారు.ఈ కార్యక్రమంలో క్లబ్ సీనియర్ సభ్యులు వి.లక్ష్మీనారాయణ,ఎస్. శ్యామ్ దాస్,ఎస్ జగదీశ్వర్,మాజీ అధ్యక్షులు ఎం ఎ నయీమ్,బి.పద్మారావు,పి.ఈశ్వర్,డాక్టర్ ఎస్ అమరేందర్,ఎం కె శ్యాంసన్,వేముల వెంకటేశం,ఎస్ వెంకటేశ్,ఎ.భీమయ్య,క్లబ్ పాలకమండలి సభ్యులు పి రవీందర్, మురళీమోహన్,ఈ శ్రీకాంత్,జస్వంత్,ఎం వినయ్ కుమార్,సాయి సందీప్,డి.నర్సింహ్మారాజు, హరినాథ్ లతో పాటు పీర్లగూడెం జంగయ్య.టి సుశీల్ కుమార్,ఎం పుష్పాకర్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరించినలో పాల్గొన్న నర్సారెడ్డి

## 6వ వార్డ్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా గాడిపల్లి నవ్యశ్రీ



గజ్వేల్ నియోజకవర్గం 25 జనవరి 2026 : నేటి శుభోదయ: సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 6వ వార్డులో కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరించిన గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గాడిపల్లి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి గాడిపల్లి నవ్య శ్రీ. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి మాట్లాడుతూ 6వ వార్డ్ అభ్యర్థిగా గాడిపల్లి నవ్యశ్రీ ని బలపరచడం జరిగిందన్నారు. కావున వార్డు ప్రజలందరూ వారికి మద్దతుగా ఉండి భారీ మెజారిటీతో గెలిపించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో గజ్వేల్ పట్టణానికి నిధులు అభివృద్ధికి తోడ్పడుతామన్నారు. అనంతరం ఆరో వార్డ్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గాడిపల్లి నవ్య శ్రీ మాట్లాడుతూ నిస్వార్ధంగా వాడు అభివృద్ధికి తోడ్పడుతానని, ఎల్లప్పుడూ అందరికీ అందుబాటులో ఉండి ప్రజా సమస్యల పరిష్కారానికి ముందుంటానని, వార్డు ప్రజలు నన్ను ఆదరించి మీ అమూల్యమైన ఓటు వేసి ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, వార్డు నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ వైద్యుల సమస్యలు పరిష్కరించాలి

## మండల గ్రామీణ వైద్యుల సంఘం అధ్యక్షుడు పొట్లంపల్లి శ్రీనివాసరావు .



ఏన్కూర్ , నేటి శుభోదయ::: తెలంగాణ గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం ఖమ్మం ఉభయ జిల్లాల ఆధ్వర్యంలో ఆదివారం ఖమ్మంలో నిర్వహించిన జిల్లా 24వ గ్రామీణ వైద్యుల మహాసభ ఘనంగా ముగిసింది. ఈ మహాసభకు సంఘ రాష్ట్ర అధ్యక్షులు చొప్పరి శంకర్ ముదిరాజ్ ముఖ్య అతిథిగా హాజరుకాగా, జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర ఉపాధ్యక్షులు పిట్టల నాగేశ్వరరావు అధ్యక్షత వహించారు.గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు నిరంతర సేవలందిస్తున్న గ్రామీణ వైద్యులు ఎదుర్కొంటున్న సమస్యలు, వారి సంక్షేమం, భవిష్యత్ కార్యాచరణపై ఈ మహాసభలో విస్తృతంగా చర్చించినట్లు తెలిపారు. గ్రామీణ వైద్యుల హక్కుల పరిరక్షణకు సంఘం చేపట్టాల్సిన కార్యాచరణపై నాయకులు తమ అభిప్రాయాలు వెల్లడించారు.ఈ



కార్యక్రమంలో ఏన్కూరు మండల గ్రామీణ వైద్యుల అధ్యక్షుడు పొట్లంపల్లి శ్రీనివాసరావు పాల్గొని, మండల స్థాయిలో గ్రామీణ వైద్యులు ఎదుర్కొంటున్న సమస్యలను సంఘ నాయకుల దృష్టికి తీసుకువచ్చారు. వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.మహాసభలో సంఘ ప్రధాన కార్యదర్శి జి. మధు, లేళ్ల నరసింహారావు, ఎస్. రామారావు,రాష్ట్ర, జిల్లా స్థాయి నాయకులు, పెద్ద సంఖ్యలో గ్రామీణ వైద్యులు పాల్గొని ఈ మహాసభ విజయవంతం అవడంతో కృతజ్ఞతలు తెలిపారు.

# పులిగడ్డ గ్రామ పంచాయతీలో ఘనంగా ఓటర్ల దినోత్సవం

## సర్పంచ్ దాసరి విజయ్ కుమార్




**(నేటి శుభోదయ):** పులిగడ్డ గ్రామపంచాయతీ పరిధిలో ఓటర్ దినోత్సవం ఘనంగా ఏర్పాటు చేయడం జరిగింది. ఈ ఓటర్ దినోత్సవం సందర్భంగా గ్రామ పంచాయతీలో ఉన్నటువంటి ఇద్దరు మహిళలకు చెన్ను నాగమల్లేశ్వరి, మండలి లక్ష్మి కుమారి వారి ఇరువురికి సర్పంచ్ దాసరి విజయ్ కుమార్ మరియు వైస్ ఎంపీపీ పులిగడ్డ పిచ్చేశ్వరరావు కలసి ఘనంగా సత్కరించారు. సర్పంచ్ దాసరి విజయ్ కుమార్ మాట్లాడుతూ అవనిగడ్డ, జనవరి 25 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) ఓటు హక్కు అనేది రాజ్యాంగం మనకు కల్పించిన గొప్ప వరం అని పులిగడ్డ సర్పంచ్ దాసరి విజయకుమార్ అన్నారు. పులిగడ్డ గ్రామపంచాయతీ కార్యాలయంలో ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని




జరిగిన కార్యక్రమంలో మాట్లాడారు. ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకునేలా అవగాహన కలిగే విధంగా ర్యాలీ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పంచాయతీలోని చెన్ను నాగమల్లేశ్వరి, మండలి లక్ష్మీకుమారి లను వైస్ ఎం. పి. పి.పులిగడ్డ పిచ్చేశ్వరరావు తో కలసి ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో డిజిటల్ అసిస్టెంట్ సుబ్రహ్మణ్యం, మహిళ పోలీస్ నవ్య ,జూనియర్ అసిస్టెంట్ రాంప్రసాద్ ,పంచాయతీ సిబ్బంది చెన్ను కిరణ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే

## 16వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నాయిని సత్యలక్ష్మి యాదగిరి




గజ్వేల్ నియోజకవర్గం 25 జనవరి 2026 : నేటి శుభోదయ: సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 16వ వార్డులో కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరించిన గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే



తూముకుంట నర్సారెడ్డి, టిపిసిసి కార్యదర్శి నాయిని యాదగిరి. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అంటే ప్రజా ప్రభుత్వమని, రెండు సంవత్సరాలు ప్రజా పాలనలో 6 గ్యారంటీలకు గాను 5 గ్యారంటీలు ఇవ్వడం జరిగిందని, వచ్చే మున్సిపల్ ఎలక్షన్లో గజ్వేల్ మున్సిపల్ పీఠం కాంగ్రెస్ కైవసం చేసుకుంటుందని, ఫామ్ హౌస్ కే పరిమితమైన ఎమ్మెల్యే కేసీఆర్ గజ్వేల్ సమస్యలు పట్టించుకోవడంలేదని, గజ్వేల్ ప్రజలు కేసీఆర్ కు తగిన బుద్ధి చెప్పాలని కోరారు. ఆరో వార్డు నుండి నాయిని సత్యలక్ష్మి యాదగిరి కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేస్తున్నారు వారిని ఆశీర్వదించి భారీ మెజారిటీతో గెలిపించాలన్నారు. అనంతరం టీపీసీసీ కార్యదర్శి నాయిని యాదగిరి మాట్లాడుతూ ముఖ్యంగా ఈరోజు ఇతర పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిన సోదరులకు ధన్యవాదాలు అని, వార్డు ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటామని, వార్డులో ఏ చిన్న సమస్య అయినా ఇంటికి వచ్చి చెప్పుకునే అవకాశం మీకు ఉంటుంది కనుక నాయిని సత్యలక్ష్మి యాదగిరిని గెలిపించగలరని కోరుచున్నామన్నారు. గతంలో గజ్వేల్ మండల ఎంపీపీగా పోటీ చేసిన అనుభవం ఉందన్నారు. కావున వార్డు ప్రజలు తమకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరుచున్నామన్నారు. ఈ కార్యక్రమంలో 16వ వార్డు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర గవర్నర్ చేతుల మీదుగా అవార్డు అందుకున్న

## నిజామాబాద్ జిల్లా కలెక్టర్




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జనవరి 25 నేటి శుభోదయ: 16వ జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ లోని రవీంద్రభారతిలో ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ చేతులు మీదుగా అవార్డు అందుకున్న నిజామాబాద్ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

## నిరుపేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించాలి





ఖమ్మం, నేటి శుభోదయ ::: రఘునాథ పాలెం మండలం వి వెంకటాయపాలెం గ్రామంలో ఉన్న నిరుపేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించాలి అని గ్రామ సర్పంచ్ కాపా ఆదినారాయణ తెలంగాణ రెవెన్యూ గృహ నిర్మాణం, సమాచార శాఖల, మంత్రి శ్రీనివాస్ రెడ్డి కి వినతి పత్రం సమర్పించారు. వి వెంకటాయపాలెం, గ్రామాల్లో ఉన్న నిరుపేద ప్రజలకి, ప్లాట్లు, కొరకు , వి వెంకటాయపాలెం పేద ప్రజల ఇళ్ల స్థలాల ,కొరకు, వినతి పత్రం అందజేశారు. రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి వినతి పత్రం సమర్పించిన వారిలో గ్రామ సర్పంచ్ కాపా ఆదినారాయణ , జంగాల శీను, తలుపునూరి.శీను , వరదబోయిన కోదండ రాములు, బిఆర్ ఎస్ నాయకులు ,కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఓటు హక్కు ఎంతో విలువైనది

### ఏపీ ఓ రామ తులసి



చింతూరు డివిజన్ (నేటి శుభోదయ): ప్రజాస్వామ్యం లో ఓటు ఎంతో విలువైనదని, 18 సం నిండిన ప్రతీవారు ఓటుహక్కు ను వినియోగించు కోవాలని ఏపీవో రామ తులసి పేర్కొన్నారు. చింతూరులో జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ఎర్రం పేటలోని ఐటిడిఏ కార్యాలయం నుంచి చింతూరు సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం మానవహారం నిర్వహించారు. సందర్భంగా ఏపీవో రామతులసి మాట్లాడుతూ ఓటు వేయటం కేవలం హక్కు మాత్రమే కాదని, అది ఒక బాధ్యత అని స్పష్టం చేశారు. ప్రజాస్వామ్యం లో పాలకులను ఎన్నుకొనే అధికారం ప్రజలకు వుంటుందని, ఈ అధికారాన్ని ప్రసాదించే ఆయుధమే ఓటు అని, దేశ భవిష్యత్తు ను నిర్ణయించే ఓటు హక్కుపై ఓటర్లకు అవగాహన కల్పించటానికి జాతీయ ఓటర్ల దినోత్సవం దోహద పడుతుందని అన్నారు. భారత ఎన్నికల సంఘం 1950 జనవరి 25 న ఏర్పాటయిందని, ఈ సందర్భాన్ని పురస్కరించుకొని 2011 నుండి ప్రతీ సంవత్సరం జనవరి 25 ను జాతీయ ఓటర్ల దినోత్సవం జరుపుకోవాలని అప్పటి కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిందని అన్నారు. ఈ సమావేశాన్ని తాసిల్దార్ సయ్యద్ హుస్సేన్ మాట్లాడుతూ 18 ఏండ్లు నిండిన ప్రతీ ఒక్కరూ తప్పనిసరిగా ఓటరు గా నమోదు చేసుకొని విధిగా ఆ హక్కును విచక్షణతో వినియోగించుకోవాలని కోరారు. సరైన నాయకుడ్ని ఎన్నుకొంటేనే అభివృద్ధి సాధ్యమని, ఎటువంటి ప్రలోభాలకు లొంగకుండా ఓటుహక్కు ను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా డిగ్రీ కాలేజ్ ఆవరణంలో విద్యార్థులకు క్విజ్ పోటీలు, ముగ్గుల పోటీలు, వ్యాసరచన నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ ఓటర్లను సత్కరించారు. ఓటు హక్కు పై ఉన్న లోగో సర్టిఫికెట్లను బహుక రించారు. అనంతరం ఉపాధ్యాయులు, చింతూరు పౌరులు, విద్యార్థులు, తదితర రెవెన్యూ సిబ్బంది, 'ప్రజాస్వామ్యం పై నిశ్చలమైన విశ్వాసం తో ఎటువంటి ప్రలోభాలకు లోనుకాకుండా తమ ఓటును సరైన నాయకుడ్ని ఎన్నుకొనేందుకు విధిగా ఉపయోగించుకుంటామని' ఓటర్ల ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో చింతూరు, డిగ్రీ కాలేజీ ప్రిన్సిపల్ రత్నమాణిక్యం, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్, సిబ్బంది, ఎమ్మార్వో సయ్యద్ హుస్సేన్, ఎండిఓ సుండం శ్రీనివాస దొర, సిఐ గోపాలకృష్ణ, ఎస్ఐ రమేష్, తదితర ఉద్యోగులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు



## గ్లోబల్ హెల్ప్ ఫౌండేషన్ అవార్డు ప్రధానోత్సవం



నేటి శుభోదయం మార్కాపురం : గ్లోబల్ హెల్ప్ ఫౌండేషన్ వారు మార్కాపురం ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన అవార్డు ఫంక్షన్ కార్యక్రమంలో పిట్టలవానిపాలెం గ్రంథాలయ అధికారి డాక్టర్ మోర్ల శ్రీనివాసరావుకు మేరా భారత్ మహాన్ ఎక్స్ క్లూజింగ్ సర్వీస్ అవార్డ్ 2026 అందుచేయటమైంది. అవార్డును చీఫ్ సూపర్ నెట్ సిటీ సివిల్ కోర్టు హైదరాబాద్ డాక్టర్ పి.పి. అంజని కుమారి, కృష్ణాజిల్లా గుడివాడ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఇంజారపు రమణమ్మ, ఫౌండర్ అండ్ చైర్మన్ గొట్టిముక్కల చెన్నకేశవులు, చేతుల మీదుగా ప్రశంసా పత్రం మెమొంటు శాలువాతో సత్కరించడమైంది. ఈ అవార్డు అందుకున్నందుకు గ్రంథాలయాధికారికి పలువురు అభినందనలు తెలియజేశారు.

## డా నేలపూడి రామకృష్ణ కు మేరా

### భారత్ మహాన్అవార్డుప్రధానం



నేటి శుభోదయ మార్కాపురం : అంబేద్కర్ కోన సీమ జిల్లా పి గన్నవరం మండలమునకు చెందిన దళిత సాహితి వేత్త జర్నలిస్ట్ గ్లోబల్ హెల్ప్ ప్రోగ్రాం కన్వీనర్ డా నేలపూడి రామకృష్ణ కవికి మార్కాపురం జిల్లా మార్కాపురం నకు చెందిన గ్లోబల్ హెల్ప్ ఫౌండేషన్ చైర్మన్ శ్రీ జి చెన్న కేశవవులు ప్రెస్ క్లబ్ హాలు నందు ఆదివారం ప్రముఖులు గుడి వాడ సర్కిల్ సి ఐ రమణ మ్మ హై కోర్ట్ సూపరిడెంట్ శ్రీ పి వి పి అంజనీ దేవీ పి నాగబాబు చేతులు మీద గా మేరా భారత్ మహాన్ సర్వీస్ అవార్డు 2026 డా నేలపూడి రామకృష్ణ కు ప్రధానము చేసిన్నారు రిపబ్లిక్ డే అవార్డు పొందిన డా రామకృష్ణ ను పలువురు అభినందనలు తెల్పి న్నారు

## తిరుపతి శ్రీవారి నీ దర్శించుకున్న

### గోదా శ్రీరామ్ యాదవ్, స్నేహితులు



నేటి శుభోదయం:తలకొండపల్లి: తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామ 8వ వార్డు సభ్యుడు గోదా శ్రీరామ్ యాదవ్ స్థానిక సంస్థలు ఎన్నికల్లో విజయం సాధించిన సందర్భంగా తన మిత్రులను తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకోవడనికి తీసుకెళ్లడం జరిగింది. శ్రీవారి దర్శనం చాలా బాగా జరిగిందని, ఆ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండి, సుఖసంతోషాలతో, ఉండాలని, ఆ స్వామి వారిని కోరడం జరిగిందని శ్రీరామ్ యాదవ్ స్నేహితులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అయిల్ సాయి కుమార్ గౌడ్,అయిల్ శ్రీశైలం గౌడ్, మహేష్, ప్రసాద్ గౌడ్,రాఘవేందర్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

## మిత్రుని కుటుంబానికి
## ఆర్థిక సహాయం అందజేసిన పూర్వ విద్యార్థులు



గజ్వేల్, 25 జనవరి 2026 : నేటి శుభోదయ: సిద్దిపేట జిల్లా రాయపోల్ మండలం ఆరేపల్లి గ్రామానికి చెందిన రెడ్డమైన రాజు ఇటీవల గుండెపోటుతో మరణించారు, ఆదివారం 2009 - 2010 వ సంవత్సరం 10 వ తరగతి పూర్వ విద్యార్థులు పెట్టమైనా రాజు కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం 40,000 (నలభై వేల రూపాయలను) అందజేశారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ చిన్ననాడు చదువుకున్న మిత్రులం అందరం కష్ట సుఖాలు పాలుపంచుకుంటామని, మా మిత్రుడు మా నుండి దూరమైనందుకు బాధగా ఉందని వారి కుటుంబానికి మనోధైర్యం కల్పించి ఆర్థిక సహాయం అందజేయడం జరిగిందని రాబోయే రోజుల్లో కుటుంబానికి కష్టసుఖాల్లో అందరం అండగా ఉంటామని తెలిపారు.

# సకల వసతులతో ఏదులాపురాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతాం

**రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి**

**పేదలకు అండగా ఇందిరమ్మ ప్రభుత్వ పాలన**

**ఏప్రిల్ నుంచి మరో విడత ఇందిరమ్మ ఇండ్లు మంజూరు**

**ఏదులాపురం మున్సిపాలిటీలో పర్యటించి పలు సీసీ రోడ్డు, డ్రైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి,**

**మహిళలకు కుట్టుమిషన్లు అందజేసిన మంత్రి పొంగులేటి**



ఖమ్మం, ఏదులాపురం, నేటి శుభోదయ ::: సకల వసతులతో ఏదులాపురం పట్టణాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామని రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌరసంబంధాల, గృహ నిర్మాణ శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. మంత్రివర్యులు, ఆదివారం ఏదులాపురం మున్సిపాలిటీలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టితో కలిసి పర్యటించారు. 28వ వార్డు చైతన్య నగర్ లో 11 లక్షల 30 వేలతో, పెద్దతండా 27వ వార్డు ఆర్.ఎస్. నగర్ లో 26 లక్షలతో, పెద్దతండా 5వ వార్డు కెబిఆర్ నగర్ లో 11 లక్షల 30 వేలతో, తెల్దారుపల్లి 14, 15 వార్డులలో 50 లక్షల 30 వేలతో, 16వ వార్డులో 33 లక్షల 70 వేలతో నిర్మించనున్న సీసీ రోడ్లు, డ్రైన్ నిర్మాణ పనులకు, తెల్దారుపల్లి జంక్షన్ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా పెద్దతండా ఆర్ఎస్ నగర్ లో (37) మంది ముస్లిం మైనారిటీ మహిళలకు కుట్టు మిషన్లు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ఏదులాపురం పరిధిలో గత రెండు సంవత్సరాల కాలంగా ప్రజా ప్రభుత్వం 57 కోట్ల రూపాయలు ఖర్చు చేసి పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిందని అన్నారు. ప్రజల దీవెనలతో వచ్చిన ప్రభుత్వం అర్హులైన పేదలకు నూతన రేషన్ కార్డులను జారీ చేయడంతో పాటు పాత రేషన్ కార్డులలో కూడా కొత్త సభ్యులను యాడ్ చేశామని అన్నారు. పేద ప్రజలకు మౌళిక వసతులు కల్పన లక్ష్యంగా నూతన సీసీ రోడ్లు, డ్రైయిన్ల నిర్మాణపనులు చేపట్టామని అన్నారు. పేదల ఇండ్లపై ఉన్న విద్యుత్తు లైన్ల తొలగింపుకు కూడా చర్యలు తీసుకున్నామని మంత్రి అన్నారు. పిల్లలకు మంచి విద్య అందించాలనే లక్ష్యంతో గురుకులాల్లో 40 శాతం డైట్ చార్జీలు, 200 శాతం కాస్మోటిక్ చార్జీలు పెంచడం జరిగిందని అన్నారు. మహిళలకు ఉచితంగా బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, పేదలకు సన్న బియ్యం సరఫరా, నూతన రేషన్ కార్డులు పంపిణీ చేశామని అన్నారు. గత పాలకులకు పేదలకు ఇండ్లు అందించాలనే ఆలోచన రాలేదని, ఇందిరమ్మ ప్రభుత్వం మొదటి విడతలో 4.5 లక్షలు ఇండ్లు మంజూరు చేసిందని, ఏదులాపురం లో సుమారు 570 ఇండ్లు ఇచ్చామని, రాబోయే 3 విడతలలో అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు రాజకీయాలకతీతంగా అందిస్తామని, ఇందిరమ్మ ఇండ్లు లబ్ధిదారులకు ప్రతి సోమవారం ఇంటి నిర్మాణ పురోగతి ఆధారంగా నిధులు విడుదల చేస్తున్నామని అన్నారు. రాబోయే ఏప్రిల్ నెల నుంచి మరో విడత ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. పేదల సంక్షేమం, అభివృద్ధి కోసం కృషి చేసే ప్రభుత్వాన్ని ప్రజలు పూర్తి స్థాయిలో ఆశీర్వదించాలని మంత్రి కోరారు. ఏదులాపురం పట్టణాన్ని రోడ్లు డ్రైన్లు పార్కులు సకల వసతులతో కూడిన రోల్ మోడల్ గా తీర్చిదిద్దే బాధ్యత తాను తీసుకుంటున్నట్లు మంత్రి తెలిపారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో రోడ్లు, డ్రైన్లు లేని కాలనీలలో ప్రజలకు అవసరమైన మౌళిక వసతుల కల్పన కోసం ప్రభుత్వం 15 కోట్ల రూపాయలను మంజూరు చేసిందని ఈ పనులకు సంబంధించి టెండర్ల ప్రక్రియ పూర్తి చేశామని, వీటి పనులు త్వరలో ప్రారంభమవుతాయని కలెక్టర్ తెలిపారు. ఏదులాపురంను మోడల్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దే దిశగా అధికారులు, ప్రజా ప్రతినిధులు సంయుక్తంగా కలిసి పని చేస్తున్నారని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఎస్ఇ యాకుబ్, పబ్లిక్ హెల్త్ ఎస్ఇ రంజిత్, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, జిల్లా మైనారిటీ అభివృద్ధి అధికారి ముజాహిద్, ఖమ్మం రూరల్ మండల తహసిల్దార్ రాంప్రసాద్, మునిసిపల్ కమీషనర్ మునవర్ అలీ, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



## క్రమశిక్షణే బంగారు భవిష్యత్తుకు పునాది

### సర్వజ్ఞ ది న్యూ జెన్ స్కూల్?లో ఘనంగా 10,వ తరగతి వీడ్కోలు సభ



ఖమ్మం, నేటి శుభోదయ ::: సర్వజ్ఞ -- ది న్యూ జెన్ స్కూల్?లో విద్యార్థుల వీడ్కోలు సభను అత్యంత ఘనంగా, హృద్యంగా నిర్వహించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల సమక్షంలో ఈ కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ ఎ. రామ సత్యవతి హాజరై మాట్లాడుతూ నేటి విద్యార్థులు పోటీ ప్రపంచం, చదువుపై ఒత్తిడి, తల్లిదండ్రుల అంచనాలు, సమయ నిర్వహణ లోపం వంటి అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ పరిస్థితుల్లో విద్యార్థులు మానసికంగా బలంగా నిలవాలంటే ముందుగా క్రమశిక్షణను జీవిత భాగంగా మార్చుకోవాలి అని ఆమె సూచించారు. విద్యార్థులు తమ రోజువారీ లక్ష్యాలను స్పష్టంగా నిర్దేశించుకుని, సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ చదువు--వినోదం మధ్య సమతుల్యత పాటించాలని ఆమె తెలిపారు. గురువుల మార్గదర్శకత్వాన్ని స్వీకరించి, తల్లిదండ్రులతో తమ సమస్యలను పంచుకోవడం ద్వారా ఒత్తిడిని తగ్గించుకోవచ్చని అన్నారు. అలాగే మొబైల్ ఫోన్లు మరియు సోషల్ మీడియా ప్రభావం విద్యార్థుల విద్యా జీవితం మీద తీవ్ర ప్రభావం చూపుతోందని ఆమె హెచ్చరించారు. అవసరానికి మించి మొబైల్ వినియోగం చదువుపై ఏకాగ్రతను తగ్గించి, సమయ వృథాకు దారితీస్తోందన్నారు. సోషల్ మీడియాలో కనిపించే తాత్కాలిక ఆకర్షణలు, తప్పుడు పోలికల వల్ల విద్యార్థులు తమ లక్ష్యాల నుండి దూరమవుతున్నారని పేర్కొన్నారు. మొబైల్?ను విద్యా అవసరాలకు మాత్రమే పరిమితం చేసి, నిర్ణీత సమయానికే వినియోగించాలని, ఖాళీ సమయాన్ని పుస్తక పఠనం, క్రీడలు, యోగా, ధ్యానం వంటి సానుకూల అలవాట్లకు కేటాయించాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమానికి సర్వజ్ఞ పాఠశాల చైర్మన్ ఆర్. వి. నాగేంద్ర కుమార్ అధ్యక్షత వహించి మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ, కృషి, విలువలను పాటిస్తూ ముందుకు సాగితేనే ఉన్నత స్థాయికి చేరుకుంటారని అన్నారు. గురువులు, తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చే విధంగా విద్యార్థులు తమ భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని ఆకాంక్షించారు. డైరెక్టర్ నీలిమ మాట్లాడుతూ సర్వజ్ఞ పాఠశాలలో విద్యతో పాటు నైతిక విలువలు, సర్వతోముఖాభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. ఇక్కడ నేర్చుకున్న విలువలే విద్యార్థుల జీవితానికి బలమైన పునాదిగా నిలుస్తాయని ఆమె అన్నారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు, భావోద్వేగ ప్రసంగాలు సభకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ వీడ్కోలు సభ విద్యార్థుల జీవితాల్లో చిరస్మరణీయమైన మధుర జ్ఞాపకంగా నిలిచింది.



## మల్లన్న జాతరలో కార్తీక్ రెడ్డి ప్రత్యేక పూజలు



**రాజేంద్రనగర్,జనవరి25(నేటి శుభోదయ): పుప్పాలగూడలో జరిగిన మల్లన్న స్వామి జాతరలో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్న రాజేంద్ర నగర్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి కార్తీక్ రెడ్డి,వారితో మణికొండ బిఆర్ఎస్ పార్టీ ప్రసిడెంట్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.**

## వీరశైవ లింగ బలిజ అధ్యక్షులుగా మల్లప్ప

### అక్కారం లో వీరశైవ లింగ బలిజ సభ్యుల ఆత్మీయ సమావేశం



గజ్వేల్ నియోజకవర్గం 25 జనవరి 2026 : నేటి శుభోదయ: సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం అక్కారం గ్రామంలో వీరశైవ లింగ బలిజ సభ్యుల ఆత్మీయ సమావేశం ఆదివారం నిర్వహించారు, ఈ సందర్భంగా నూతన కమిటీని ఎన్నుకున్నారు వీరశైవ లింగ బలిజ గౌరవ అధ్యక్షులుగా కాసాని పరమేశ్వరప్ప, అధ్యక్షులుగా శివన్నగారి మల్లప్ప, ఉపాధ్యక్షులుగా విజయ్ కుమార్, ప్రధాన కార్యదర్శి బాల్ కుమార్, కోశాధికారి శ్యాం కుమార్, సహాయ కార్యదర్శి జగదీశ్వర్, కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు ఈ సందర్భంగా వీరశైవ లింగ బలిజ సంఘం అధ్యక్షులు మల్లప్ప మాట్లాడుతూ, అందరికీ మహాత్మా బసవేశ్వర స్వామి అనుగ్రహం ఉండాలని కోరుకుంటూ నాకు అధ్యక్ష పదవి రావడానికి సహకరించిన అందరికీ ధన్యవాదాలు తెలుపుతూ వీరశైవ లింగ బలిజ సమాజానికి నా వంతు సహాయ సహకారాలు అందజేస్తూ రాబోయే కాలంలో మన సమాజం బాగుకోసం అందరితో కలుపుకొని ముందుకు వెళ్లడం జరుగుతుందని అన్నారు, ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు శరణప్ప, కుమార్, శ్రీకాంత్, సందీప్, ప్రమోద్ కుమార్, ప్రవీణ్, ప్రదీప్, పృథ్వి కుమార్, నితిన్ తదితరులు పాల్గొన్నారు

# రాష్ట్రం పచ్చగా ఉంటే జగన్ రెడ్డికి కడుపు మంట.... యాగంటి




మాచర్ల ఆర్ సి ఇంచార్జ్ జనవరి 25(నేటి శుభోదయ): రాష్ట్ర అభివృద్ధి మీద విషం చిమ్ముతున్న జగన్ రెడ్డి..యాగంటి.. మాచర్ల పట్టణంలో పత్రికా విలేకరుల సమావేశం నిర్వహించిన యాగంటి మల్లికార్జున రావు.. ఈ సందర్భంగా యాగంటి గారు మాట్లాడుతూ బెంగుళూరు ఎలహంక ప్యాలెస్ లో విశ్రాంతి తీసుకుంటూ అప్పుడప్పుడు చుట్టం చూపుగా ఆంధ్ర రాష్ట్రానికి వచ్చి కూటమి ప్రభుత్వం విజయవంతంగా అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చూసి కడుపు మంటతో ప్రజలు తనను ఎక్కడ మర్చిపోతారని భయంతో రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాల మీద తప్పుడు ప్రచారంతో ప్రజలను తప్పు తప్పుదారి పట్టించాలని జగన్ రెడ్డి చేస్తున్న కుటీల నీతిని ప్రజలను నమ్మే పరిస్థితి లేదు అని వెల్లడించారు.. దేవతలు నడయాడిన ప్రజా రాజధాని లో నిర్మిస్తున్న నిర్మాణాల మీద కూడా కూటమి ప్రభుత్వం అధిక ఖర్చు చేస్తుందని తప్పుడు ప్రచారం చేస్తున్నాడని చదరపు అడుగు కి రాజధానిలో కేవలం 5000 నుంచి 6000 రూపాయలు మాత్రమే ఖర్చు పెడుతుందని వెల్లడించారు.. వైసీపీ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు జగన్ రెడ్డి జల్సాల కోసం పబ్జి ఆటలు ఆడుకోవడం కోసం రుషికొండ మీద నిర్మించిన ప్యాలెస్ చదరపు అడుగుకి 15,600 ఖర్చు పెట్టింది నిజం కాదా ఇది రాష్ట్ర ప్రజలు మొత్తం తెలిసిందే కదా అని అంటే దాదాపుగా 580 కోట్లు ప్రజాధనాన్ని తన విలాసలా కోసం జగన్మోహన్ రెడ్డి ఖర్చు పెట్టింది వాస్తవం కాదా అని ప్రశ్నించారు..?? అమరావతిని ప్రపంచం మెచ్చేలా భారతదేశం గర్వపడేలా నారా చంద్రబాబునాయుడు గారు నిర్మిస్తున్నారని తెలిపారు.. కూటమి పార్టీలు అధికారం లోకి వచ్చిన తర్వాత నారా చంద్రబాబు నాయుడు గారికి వున్నా పరిపాలన, రాజకీయ అనుభవంతో వెంటిలేటర్ మీద ఉన్న ఆంధ్ర రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని కేంద్ర ప్రభుత్వం సహాయ సహకారాలతో మెరుగుపరుస్తూ చక్క దిద్దుతున్నారని తెలిపారు.... చంద్రబాబు 2019 నాటికి పోలవరం ప్రాజెక్టు 71 % పూర్తి చేస్తే జగన్మోహన్ రెడ్డి గత ఐదు సంవత్సరాల అధికారంలో కేవలం 3% పర్సంటేజ్ చేశాడు అని వెల్లడించారు.. 2024 లో చంద్రబాబు అధికారంలోకి వచ్చిన వెంటనే పోలవరం ప్రాజెక్టుని పరుగులు పెట్టిస్తున్నారు అని 2027 మార్చి నాటికి పూర్తి చేసి పోలవరం ప్రాజెక్టుని జాతికి అంకితం చేయాలని నిబద్ధతో పని చేస్తున్నాడు చంద్రబాబు గారు అని వెల్లడించారు.. జగన్మోహన్ రెడ్డి గారు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు గారు తన క్రెడిట్ చోరీ చేశారు అని గగ్గోలు పెడుతున్నావ్ జగన్ రెడ్డి! ఏమిటి చంద్రబాబు గారు నీ క్రెడిట్ చోరీ చేసింది?? 1వైసీపీ ప్రభుత్వంలో ఆంధ్ర రాష్ట్రాన్ని గంజాయి వనంగా తయారు చేశావు.. నారా చంద్రబాబునాయుడు గారు ఈగల్ టీంను ఏర్పాటు చేసి గంజాయి రహిత రాష్ట్రంగా తయారు చేసినందుకు క్రెడిట్ చోరీ చేశారు అనాలా జగన్ రెడ్డి.. 2. జగన్ రెడ్డి అధికారంలో ఉన్నప్పుడు రాష్ట్రంలో విద్యుత్ ఛార్జీలు భారీగా పెంచి రాష్ట్ర ప్రజలను పిప్పి పిండి చేశాడు. జగన్ రెడ్డి అని కానీ చంద్రబాబు విద్యుత్ ఛార్జీలు భారీగా తగ్గించి రాష్ట్ర ప్రజలకు ఉపశమనం లభించేలా చేశారు అందుకు క్రెడిట్ చోరీ అనరా జగన్ రెడ్డి.. 3. గత ఐదు సంవత్సరాలలో రాష్ట్రంలో కల్తీ మందు, మైన్స్, శాండ్ ,ఇలా అన్నిట్లల్లో దోపిడీ చేసింది జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం కదా అని ప్రశ్నించారు..చంద్రబాబు నాయుడు తన క్రెడిట్ ను చోరీ చేస్తున్నాడని గగ్గోలు పెడుతున్న జగన్ రెడ్డి నీకు ఉన్న క్రెడిట్ ఏమిటి ల్యాండ్ మాఫియా, గంజాయి మాఫియా, డ్రగ్స్ మాఫియా నీ దగ్గర ఉంచుకో అలాంటి క్రెడిట్ మా చంద్రబాబు నాయుడు కు అవసరం లేదు అని జగన్ మోహన్ రెడ్డికి చురకలు అంటించారు... 4. రాష్ట్రంలో ఉన్న రైతు సోదరుల పట్టాదారు పాస్ పుస్తకాలు మీద నీ బొమ్మ వేసుకొని పంపిణీ చేస్తే నారా చంద్రబాబు నాయుడు గారు రాజముద్ర తో రాష్ట్ర ప్రజలకు పంపిణీ చేయడమే క్రెడిట్ చోరీ అనలా జగన్ రెడ్డి..

**అఖిలాండకోటి బ్రహ్మాండనాయకుడు**

శ్రీ వెంకటేశ్వర స్వామి వారి భక్తులు పరమ పవిత్రంగా భావించే తిరుమల లడ్డూని పాలే లేని కల్తీ నెయ్యితో, రసాయనాలతో కల్తీ చేసిన జగన్ రెడ్డి ఒ కో ఆ పాపకార్యం ద్వారా రూ.250 కోట్ల స్కామ్ చేసింది నిజమే అని ఇది వాళ్ళో వీళ్లో చెప్పిన మాట కాదు అని దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఏర్పాటు చేసిన సిట్ దర్యాప్తు చేసి నిగ్గు తెలిచిన పచ్చి వాస్తవం కదా అని వెల్లడించారు...

పారిశ్రామికవేత్తలకు రియల్? టైంలో( స్పీడ్ అఫ్ బిజినెస్ ) అనుమతులు ఇస్తూ

ఏపీకి బ్రాండ్ ఇమేజ్ తీసుకొచ్చారు చంద్రబాబు గారు అని భారతదేశానికి వచ్చే పెట్టుబడులలో 25% ఒక ఆంధ్ర రాష్ట్రానికి వచ్చాయని ఎంతో శుభసూచకమని అది కేవలం నారా చంద్రబాబు నాయుడు గారి మీద ఉన్న నమ్మకంతో వచ్చాయని వచ్చే 20 సంవత్సరాలు కూటమి పార్టీలు అధికారంలో ఉంటాయి అనే దృఢ సంకల్పంతో రాష్ట్రంలోకి 20 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయి అని రాష్ట్ర ప్రజలందరూ కూడా కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమం, ఆంధ్ర రాష్ట్రానికి వస్తున్న భారీ పరిశ్రమలు, ఆంధ్ర రాష్ట్రంలో భారీగా నిర్మిస్తున్న నీటి పారుదల ప్రాజెక్టుల్ని దృష్టిలో ఉంచుకొని కూటమి ప్రభుత్వానికి అండగా ఉండాలని రాష్ట్ర ప్రజలను కోరారు.. జగన్మోహన్ రెడ్డికి ఒక్కసారి అవకాశం ఇచ్చినందుకు ఆంధ్ర రాష్ట్రాన్ని దివాలా తీయించిన వ్యక్తి జగన్ రెడ్డి అని జగన్మోహన్ రెడ్డి చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని రాష్ట్ర ప్రజలు ఎవరు కూడా నమ్మవద్దని నమ్మి మోసపోవద్దని ప్రజలను కోరారు..

